
నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 23, సెప్టెంబర్ 2025 | 16 పేజీలు




## భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయాలి

**సీఎం రేవంత్‌రెడ్డి**

నల్గొండ. ప్రతినిధి. ప్రభాతవార్త సెప్టెంబర్ 22

జాతీయ రహదారుల నిర్మాణంలో భాగంగా మిగిలిపోయిన భూ సేకరణ ప్రక్రియను ఈ నెలాఖరు లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి ఆదేశించారు. సోమవారం ఆయన సచివాలయం నుండి జాతీయ రహదారుల నిర్మాణం, విస్తరణ పనులకు అవసరమైన భూ సేకరణపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. దసరా పండుగకు ముందే అన్ని జాతీయ రహదారుల భూ సేకరణ పనులు పూర్తి కావాలని చెప్పారు.కోర్టు కేసులు ఉన్న భూములకు సంబంధించి పూర్తి వివరాలను వెంటనే ప్రభుత్వానికి పంపాలని

2 లో..

## దేవీ నవరాత్రులు ప్రారంభం



**కష్టాలను తొలగించే దేవత దుర్గాదేవి**

**రోజుకో అవతారంలో భక్తులకు దర్శనం**

**కుంకుమ పూజలకు ప్రాధాన్యత**

**సర్వ శుభాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం**

**రాక్షసులను సంవరించేందుకే తొమ్మిది అవతారాలు**

వివరాలు 2 లో..

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

దేవీ నవరాత్రులు ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి. దుర్గాదేవి అమ్మవారిని భక్తులు తొమ్మిది రోజులపాటు ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ భక్తి పారవశ్యాన్ని చాటుకుంటారు. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా సోమవారం దేవీ నవరాత్రుల వేడుకలు అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో ప్రారంభించారు. అన్ని గ్రామాలలో పలు వీధులలో కనకదుర్గ విగ్రహాలను ఏర్పాటుచేసి పూజలు చేయడం ప్రారంభించారు. ఎంతో నిష్టతో ఈ కార్యక్రమాలను ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయి. విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు తీసుకొని ప్రభుత్వ నిబంధనల ప్రకారం వేడుకలను జరుపుకుంటున్నారు. ప్రతి ఒక్కరూ ప్రతిభావంతో ఆరాధించేవి దేవీ నవరాత్రులు. ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి మొదలు నవమి వరకు ప్రతి ఒక్కరు అమ్మవారి ఆరాధనలో పునీతమవుతారు.

## ఎన్నికల నిర్వాహణకు సర్వం సిద్ధం

**ఏర్పాట్లల్లో నిమగ్నమైన అధికారులు**

**రిజర్వేషన్ల ప్రక్రియ కొలిక్కి వచ్చినట్లు!**

**రొటేషన్ పద్ధతిలోనే రిజర్వేషన్ల వైపు అడుగులు**

**ఎప్పుడైనా నోటిఫికేషన్ వచ్చే అవకాశం**

**గ్రామాల్లో వేడెక్కిన ఎన్నికల వాతావరణం**

**ఆశావాహుల్లో టెన్షన్ టెన్షన్..**

2 లో..

ప్రభాతవారనత – భువనగిరి

ఆకస్మాత్తుగా ప్రభుత్వం ఎన్నికల నిర్వాహణకు పచ్చ జెండా ఊపడంతో జిల్లాలో ఎన్నికల వాతావరణం వేడెక్కింది. సెప్టెంబర్ 30 లోపు ఎన్నికలను నిర్వహించాల్సిందేనని రాష్ట్ర హైకోర్టు స్పష్టం చేయడంతో ఎన్నికల నిర్వాహణ వైపు ప్రభుత్వం పచ్చ జెండా ఊపింది. ప్రభుత్వ నిర్ణయంతో ఎన్నికల కమీషన్ జిల్లా స్థాయి అధికారులకు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించింది. ఎన్నికల నిర్వాహణకు సర్వం సిద్ధం చేయాల్సిందిగా ఇప్పటికే ప్రభుత్వం నుంచి జిల్లాల యంత్రాగానికి స్పష్టమైన ఆదేశాలు అందడం, ఈ మేరకు వార్డు, గ్రామ, మండల స్థాయి ఓటర్ల జాబితా, పోలింగ్ స్టేషన్లు, బ్యాలెన్ పత్రాలు, బాక్స్‌లను రడీ చేసి ఎన్నికల నోటిఫికేషన్‌ను ఎప్పుడు వెలువడినా






2 లో..

## దక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీలో కూలీల అరాచకం

**పోలీసులపై కర్రలు, రాళ్లతో దాడి దాడిలో పోలీసు వాహనాలు ధ్వంసం..**

**ఎస్సై, ఇద్దరు కానిస్టేబుల్ కి స్వల్ప గాయాలు**

**ఆందోళనకారులపై కఠిన చర్యలు తీసుకుంటాం : జిల్లా ఎస్పీ నర్సింహ**

హుజూర్నగర్ (గరిడేపల్లి), సెప్టెంబర్ 22, ప్రభాతవార్త :

సూర్యాపేట జిల్లా లోని పాలకవీడు మండలం భవానిపురం సమీపంలో ఉన్న డెక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీ వద్ద సోమవారం ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఫ్యాక్టరీలో ఒక వ్యక్తి చనిపోయిన సంఘటనలో ఫ్యాక్టరీలో పనిచేసే కార్మికులు ఆందోళన చేపట్టడంతో వివాదం

# దేవీ నవరాత్రులు ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి..)

శరదృతువులో ఈ వేడుకలు వస్తున్నందున శరన్నవరాత్రులుగా పిలుస్తారు. భూలోకంలో అసుర శక్తులు విజృంభించినప్పుడు దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ, లోక కళ్యాణం నిమిత్తం దుర్గాదేవి పరాశక్తిగా అవతరించి తను అనుకున్న లక్ష్యాలను సాధిస్తుంది. దుర్గాదేవి కష్టాలను తొలగించే దేవతగా మహా నారాయణోపనిషత్తు పేర్కొంది. రాక్షసులను సంహరించేందుకు అమ్మవారు తొమ్మిది అవతారాలు ధరించిందని చెప్తుంటారు. ఈ నేపథ్యంలోనే తొమ్మిది రూపాలుగా ఆరాధిస్తారు. దుర్గా శబ్దాన్ని స్మరిస్తే పాపాలన్నీ నశిస్తాయని సాక్షాత్తు పరమశివుడు చెప్పాడని బ్రహ్మ మార్కండేయ మహామునికి వివరించాడు. దుర్గాదేవి తొలి నామం షైలపుత్రి. కమలం, శూలం ధరించి కోరిన కోరికలు తీర్చే తల్లి కావున తొలి రోజున దుర్గాదేవిని కొలుస్తారు. తొమ్మిది రూపాలలో భక్తులకు దర్శనమిస్తూ కోరిన కోరికలు తీరుస్తుంది. ప్రతిరోజు నైవేద్యం అమ్మవారికి సమర్పిస్తారు. నవరాత్రులన్నీ ముఖ్యమైనవే. మహాష్టమి, మహర్నవమి విజయదశమి అత్యంత పవిత్ర రోజులుగా భావిస్తారు. భక్తులు సకల ప్రాణులను అన్నివేళలా ఆదుకునే దుర్గాదేవిని శరన్నవ రాత్రులలో ఆరాధిస్తే సర్వ శుభాలు కలుగుతాయని భక్తులు నమ్ముతారు. ఇది ఇలా ఉండగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 12 నియోజకవర్గాలలో ఈ వేడుకలు అంబరాన్ని అంటాయి. సూర్యాపేట జిల్లాలోని 23 మండలాల్లో ఐదు మున్సిపాలిటీల పరిధిలో నల్లగొండ జిల్లాలోని 33 మండలాల్లో 8 మున్సిపాలిటీల పరిధిలో యాదాద్రి భువనగిరి జిల్లాలోని 17 మండలాల్లో ఆరు మున్సిపాలిటీల పరిధిలో దేవీ నవరాత్రుల వేడుకలు నిర్వహిస్తున్నారు. ప్రశాంత వాతావరణంలో ఈ వేడుకలు జరుపుకునేలా ఉత్సవ కమిటీ సభ్యులకు పోలీసు శాఖ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. అనుమతులతోనే వేడుకలను జరుపుకుంటున్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కనకదుర్గాదేవి, సంతోషిమాత ఆలయాలు ముస్తాబు చేసి వేడుకలను జరుపుకున్నారు. రోజుకో అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇస్తారు. విగ్రహాల వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు కుంకుమ పూజలు విశేష పూజలను చేయించుకుంటున్నారు. రోజుకో చీరను అమ్మవారికి అలంకరించి శాస్త్ర ప్రకారంగా పూజలు చేస్తారు. చివరి రోజున మహిళా భక్తులకు ఈ చీరలను అందజేస్తారు. మొదటి రోజైన సోమవారం అమ్మవారు బాల త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. లేక గులాబీ వస్త్రాన్ని అమ్మవారికి ధరింపజేసి బూంది, శనగలు, పెసరపప్పు నైవేద్యంగా సమర్పించారు. మందార పూలు, గులాబీ పూలు ధరింపజేశారు. రెండవ రోజైన మంగళవారం గాయత్రీ దేవిగా అమ్మవారు భక్తులకు దర్శనమిస్తారు. నీలం, ఎరుపు రంగు వస్త్రాలతో అలంకరించి రవ్వ కేసరి గారెలు పులిహోర నైవేద్యంగా సమర్పిస్తారు. గులాబీలతో అమ్మవారిని ధరింప చేస్తారు. మూడవరోజు అన్నపూర్ణా దేవిగా భక్తులకు దర్శనమిస్తారు. పసుపు గంధం వస్త్రాలను ధరింపజేసి దద్దోజనం కట్టె పొంగలి నైవేద్యంగా సమర్పిస్తారు. తులసి పత్రి, చామంతి పూలు అమ్మవారికి ధరింప చేస్తారు. నాలుగవ రోజు శ్రీ కాత్యాయని దేవిగా భక్తులకు దర్శనమిస్తారు. ఎరుపు వస్త్రం, గులాబీలు, తామర పువ్వులతో అలంకరిస్తారు. అన్నం, బెల్లం అన్నం, ముద్దపప్పు నైవేద్యంగా సమర్పిస్తారు. ఐదవ రోజు శ్రీ మహాలక్ష్మి ్మ దేవిగా దర్శనమిస్తారు. ఆకుపచ్చ, గులాబీ వస్త్రాలతో, మందారం, గులాబీ పూలతో అలంకరిస్తారు. పూర్ణాలు, క్షీరన్నం, పంచదార నైవేద్యంగా సమర్పిస్తారు. ఆరవ రోజు శ్రీ లలిత త్రిపుర సుందరీ దేవిగా భక్తులకు దర్శనమిస్తారు. పసిడి, ఆకుపచ్చ వస్త్రాలను, సంపంగి, నందివర్ణం పూలతో అలంకరిస్తారు. పులిహోర, పెసర బూరెలు నైవేద్యంగా సమర్పిస్తారు. ఏడవ రోజు మహా చండీ దేవిగా భక్తులకు దర్శనం ఇస్తారు. ఎరుపు, మెరూన్ వస్త్రాన్ని ధరింప చేస్తారు. మల్లె, సన్నజాజి పూలతో అలంకరిస్తారు. లడ్డూ నైవేద్యంగా సమర్పిస్తారు. ఎనిమిదవ రోజు శ్రీ సరస్వతి దేవిగా భక్తులకు దర్శనమిస్తారు. తెలుపు వస్త్రాలను మారేడు పత్రి లిల్లీ పూలతో అలంకరింప చేస్తారు. పరమాన్నం, అటుకులు, బెల్లం అమ్మవారికి నైవేద్యంగా సమర్పిస్తారు. 9వ రోజు శ్రీ దుర్గా దేవిగా భక్తులకు దర్శనమిస్తారు. ఎరుపు వస్త్రాన్ని ధరింపజేసి మందార పూలతో అలంకరిస్తారు. గారెలు పులిహోర నిమ్మరసం నైవేద్యంగా సమర్పిస్తారు. పదవరోజు శ్రీ మహిషాసుర మర్దిని గా భక్తులకు దర్శనమిస్తారు. నీలం, ఎరుపు వస్త్రాలను ధరింపజేసి గులాబీ చామంతి పూలతో అలంకరిస్తారు. చక్కెర పొంగలి పులిహోర గారెలు నైవేద్యంగా సమర్పిస్తారు. 11వ రోజు శ్రీ రాజరాజేశ్వరి దేవిగా భక్తులకు దర్శనం ఇస్తారు. ఆకుపచ్చ వస్త్రాన్ని ధరింపజేసి చామంతి మల్లెపూలతో అలంకరిస్తారు. పులిహోర గారెలు నైవేద్యంగా సమర్పిస్తారు. పూజల సందర్భంగా పలువురు దంపతులు పీటలపై కూర్చుంటారు. నైవేద్యాలను కూడా తయారుచేసి తీసుకువచ్చి అమ్మవారికి సమర్పిస్తారు. వివిధ రూపాలలో దర్శనమిచ్చినప్పుడు అమ్మవారిని కొలిస్తే ఎన్నో ప్రయోజనాలు, పుణ్య ఫలితాలు కలుగుతాయని చెబుతారు. ఏకాగ్రత కలుగుతుందని, శత్రువులను జయించే శక్తిని ఇస్తుందని పేర్కొంటారు. ఆరోగ్యం వృద్ధి చెందుతుందని, శాంతి సౌభాగ్యాలు సిద్ధిస్తాయని భక్తుల విశ్వాసం. అంతేకాకుండా రోగాలు కష్టాల నుండి కూడా బయటపడవచ్చు. నవరాత్రుల్లో భాగంగా అమ్మవారిని పూజిస్తే కోరిన కోరికలు సిద్ధిస్తాయని భక్తుల నమ్మకం. ఉత్తర భారత దేశంలో, దక్షి ణ భారతదేశంలో కూడా ఈ వేడుకలు అత్యంత ఘనంగా జరుపుకుం టారు. విజయవాడ శ్రీ కనకదుర్గ దేవాలయంలో ఈ వేడుకలు కన్నుల విందుగా చేస్తారు. భక్తులు పెద్ద సంఖ్యలో వేడుకల్లో పాల్గొని అమ్మవా

రి కృపకు పాత్రులు అవుతారు. ఉత్సవాలను నిర్వహించేవారు నవరాత్రుల సందర్భంగా ఎంతో నిష్టతో నియమాలను పాటిస్తారు. విజయదశమి రోజు అమ్మవారి విగ్రహాలను వాహనాలపై ఏర్పాటు చేసి ఊరేగింపు నిర్వహించి అనంతరం నిమజ్జనం చేస్తారు.


# ఎన్నికల నిర్వాహణకు సర్వం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి..)

సిద్ధమన్నట్లు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పనకు సంబంధించిన జీఓ వెలువడిన వెంటనే డెలిగేషన్ కమిటీ ఇచ్చిన రిపోర్టు ఆదారంగా వార్డులు, సర్పంచులు, ఎంపిటిసిలు, జెడ్పీటీసీల స్థానాలకు రిజర్వేషన్లను ఖరారు చేసే పనుల్లో అధికార యంత్రాంగం నిమగ్నమయ్యారు. సోమవారం రిజర్వేషన్ల కసరత్తు నివేధికలను ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోని యాదాద్రి భువనగిరి, నల్లగొండ, సూర్యాపేట జిల్లాల ఎన్నికల నిర్వాహణ అధికారులు కసరత్తును పూర్తి చేసే పనుల్లో ఉన్నారు. మంగళవారం లేదా బుధవారం బిసి రిజర్వేషన్ల అంశం ఒక కొలిక్కి వచ్చే అవకాశం కన్పిస్తుంది. నెలాఖరులోగా ఎప్పుడైనా నోటిఫికేషన్ వెలువడే అవకాశాలు ఉండటంతో ఇప్పటి వరకు స్తంబ్దంగా ఉన్న ఆశావాహుల్లో ఎన్నికల చర్చ తిరిగిఇ ప్రారభమైంది. తొలుత ఎంపిటిసి, జెడ్పీటిసిలు, తర్వాత వార్డు, సర్పంచు స్థానాలకు ఎన్నికలను నిర్వహించే వాతావరణం కన్పిస్తుంది. దీంతో దసరాకు ముందే పల్లెల్లో స్థానిక సంస్థల ఎన్నికల సందడి మొదలైనట్లు కన్పిస్తుంది.

### రిజర్వేషన్ల ఖరారుపై ఖరారైన మార్గదర్శకాలు..

గత కొంత కాలంగా వాయిదా పడుతూ వచ్చిన ఎన్నికల పర్వం ప్రభుత్వ ప్రకటనతో గ్రామాల్లో ఒక్కసారిగా ఊపందుకుంది. ఎన్నికల నిర్వాహణకు సంబంధించిన మార్గదర్శకాలను రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ విడుదల చేసింది. ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో 1782 గ్రామ పంచాయతీలకు, 15586 వార్డులకు, 766 ఎంపిటిసి స్థానాలకు, 73 ఎంపిపి, జెడ్పీటిసి స్థానాలకు ఎన్నికలను నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేపట్టారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 23 లక్షల 561 మందఇ ఓటు హక్కును




వినియోగించుకోనున్నారు. ఇటీవల తుది ఓటర్ల జాబితాను విడుదల చేశారు. యాదాద్రి జిల్లాలో 427 గ్రామ పంచాయతీలకు, 3704 వార్డులకు, 178 ఎంపిటిసి స్థానాలకు, 17 ఎంపిపి, జెడ్పీటిసి స్థానాలకు, సూర్యాపేట జిల్లాలో 486 గ్రామ పంచాయతీలకు, 4388 వార్డులకు, 235 ఎంపిటిసి స్థానాలకు, 23 ఎంపిపి, జెడ్పీటిసి స్థానాలకు, నల్లగొండ జిల్లాలో 869 గ్రామ పంచాయతీలకు, 7494 వార్డులకు, 353 ఎంపిటిసి స్థానాలకు, 33 ఎంపిపి, జెడ్పీటిసి స్థానాలకు ఎన్నికలను నిర్వహించేందుకు జిల్లా స్థాయి అధికారులు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు రిజర్వేషన్లను ఖరారు చేసేందుకు ఉమ్మడి జిల్లాలో కలెక్టరేట్‌లో అధికారులు కసరత్తు పూర్తి చేసే పనుల్లో నిమగ్నమయ్యారు.

### రొటేషన్ పద్దతిలోనే ఎన్నికలు..

రొటేషన్ పద్దతిలో ఎన్నికలను నిర్వహించేందుకు ప్రభుత్వం మౌఖిక ఆదేశాలు జారీ చేసినట్లు విశ్వసనీయంగా తెలిసింది. డెడిగేషన్ కమిటీ ఆదేశాల మేరకు బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీ, ఎస్టీలకు రొటేషన్ పద్దతిలో రిజర్వేషన్లు ఖరారు చేయనున్నారు. 2019లో రూపొందించిన పంచాయతీరాజ్ చట్టం ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బిసి మహిళలకు, జెడ్పీ చైర్ పర్సన్, ఎంపిపి, ఎంపిటిసి, జెడ్పీటిసి, సర్పంచు, వార్డు సభ్యుల స్థానాల్లో రిజర్వేషన్లను అమలు చేయనున్నారు. షెడ్యూల్డ్ ఏరియాల్లో ఎంపిటిసి, వార్డు సభ్యుల రిజర్వేషన్లు ఎస్టీల జనాభా దామాషాలో 50 శాతం తగ్గకుండా ఖరారు చేస్తారు. వంద శాతం ఎస్టీ గ్రామ పంచాయతీల్లో వార్డు సభ్యులు, సర్పంచుల పదవులను వారికే రిజర్వు చేయనున్నారు.

### ప్రస్తుతం రిజర్వేషన్ల కేటాయింపులపై అడుగులు ఇలా..

రొటేషన్ పద్దతి ఎన్నికల నిర్వాహణకు ప్రభుత్వం అడుగులు వేయడంతో 10 ఏళ్ల రిజర్వేషన్ల అమలుకు చెక్ పడినట్లేనని కన్పిస్తుంది. 2019లో జరిగిన ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ, బిసి వర్గాలకు కేటాయించిన సీట్లను ఈ సారి మినహాయించనుంది. మిగిలిన వాటిలో ఆయా వార్గాలకు రిజర్వేషన్లను అమలు చేయనున్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, జనరల్ కేటగిరిలో విధిగా మహిళలకు 50 సీట్లు రిజర్వు చేయాల్సి ఉంది. గత ఎన్నికల్లో మహిళలకు కేటాయించిన సీట్లను మినహాయించి మిగిలిన వాటిలో లాటరీ పద్దతి ద్వారా రాజర్వేషన్లు ఖరారు చేయనున్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి వర్గాలకు రిజర్వేషన్లు కేటాయించిన తర్వాత మిగిలిన సీట్లను జనరల్ కేటగిరీగా అధికారులు గుర్తించనున్నారు.

### రిజర్వేషన్లను ఖరారు చేసేంది వీరే..

ఎన్నికల నిర్వాహణలో భాగంగా సర్పంచు, ఎంపిటిసి, వార్డు సభ్యులు, ఎంపిపి, జెడ్పీటీసీల స్థానాలకు రిజర్వేషన్లను కేటాయించే అధికారులను జిల్లా స్థాయిలోని వివిధ స్థాయి అధికారులకు ఖరారు చేశారు. జెడ్పీటిసి, మండల పరిషత్ అధ్యక్ష స్థానాలకు కలెక్టర్, ఎంపిటిసిలు, సర్పంచుల స్థానాలకు ఆర్డిఓ, వార్డు స్థానాలకు రిజర్వేషన్లను ఎంపిడిఓ ఖరారు చేయనున్నారు. 2019లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో యాదాద్రి భువనగిరి జిల్లాలో ఎంపిపి పదవుల కోసం ఎస్టి జనరల్ కేటగిరి కింద 1, ఎస్సీ జనరల్ 2, ఎస్సీ మహిళకు ఒకటి చొప్పున రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి. జెడ్పీటిసిల రిజర్వేషన్లల్లో ఎస్టీ జనరల్‌కు 1, ఎస్సీ మహిళ 2, ఎస్సీ జనరల్ 1 చొప్పున ఖరారు చేస్తూ మార్చి 5, 2019న జారీ చేసిన గెజిట్ నోటిఫికేషన్‌ను జారీ చేస్తూ ఎన్నికల గెజిట్ నోటిఫికేషన్‌లో ప్రకటన జారీ చేశారు.

# భూ సేకరణ ప్రక్రియను పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

ఆదేశించారు.టైటిల్ సమస్యలు ఉన్న భూముల విషయంలో పరిహారం మొత్తాన్ని డిపాజిట్ చేసి, భూములను సేకరించేలా చర్యలు తీసుకోవా లి.రహదారి నిర్మాణ పనులలో జాప్యం జరుగకుండా ప్రతి కేసును అత్యంత ప్రాధాన్యంగా పరిగణించాలని అన్నారుభూసేకరణలో ఎలాంటి ఆలస్యం జరుగకూడ దు. జిల్లా నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఇన్చార్జి డిఆర్ఓ అశోక్ రెడ్డి, ఆర్ అండ్ బి ఈ ఈ శ్రీధర్ రెడ్డి, జాతీయ రహదారుల సంస్థ ఈ ఈ మురళి, తదితరులు హాజరయ్యారు.

# దక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీలో కూలీల అరాచకం

(మొదటి పేజీ తరువాయి..)

తలెత్తింది. విషయం తెలుసుకున్న పాలకీడు పోలీసులు ఫ్యాక్టరీ వద్దకు చేరుకొని ఆందోళనకారులను చెదరగొట్టడంతో గొడవ జరిగింది. కార్మికులు పోలీసులపై తిరగబడి దాడికి దిగారు. ఈ దాడులలో పాలకీడు ఎస్సై కోటేష్, ఇద్దరు సిబ్బందికి స్వల్ప గాయాలు అయ్యాయి. వివరాల్లోకి వెళితే.. ఆదివారం సాయంత్రం డెక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న సమయంలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వినోద్ అనే కార్మికుడు తన క్వార్టర్స్ లో తన బట్టలు ఉతికే క్రమంలో కిందపడి ఉండటాన్ని గమనించిన తోటి సిబ్బంది యాజమాన్యానికి సమాచారం అందించడంతో అతన్ని మిర్యాలగూడ లోని ఆస్పత్రికి తరలించగా అప్పటికే చనిపోయినట్లు వైద్యులు ధ్రువీకరించారు. చనిపోయిన వినోద్ మృతదేహాన్ని ఉత్తరప్రదేశ్ కు తరలించారు. ఈ క్రమంలో కార్మికుని మృతికి యాజమన్య నిరక్ష ్యమ్లే కారణమని ఆరోపిస్తూ తగిన న్యాయం చేయాలని సోమవారం ఫ్యాక్టరీ ఎదుట కార్మికులు ఆందోళనకు దిగారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు చెదరగొట్టే ప్రయత్నం చేయగా ఆగ్రహించిన కార్మికులకు పోలీసులకు మధ్య తోపులాట చోటుచేసుకుంది. దీంతో పోలీసులపై కర్రలు, రాళ్లతో కార్మికులు దాడికి దిగారు. ఈ దాడిలో ఇద్దరు పోలీసులకు స్వల్పంగా గాయాలయ్యాయి. కార్మికుల దాడిలో పోలీసు వాహనం కూడా ధ్వంసం అయింది. దీంతో కోదాడు రూరల్, మునగాల సిఐలు ప్రతాప్ లింగం, రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో గరిడేపల్లి, నేరేడుచర్ల, మఠంపల్లి ఎస్సైలు చలికింటి నరేష్ రవీందర్ నాయక్, బాబు పాటు పోలీసు సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని ఆందోళనకారులను చెదరగొట్టారు. ఫ్యాక్టరీలు ఎలాంటి సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలీసులపై దాడికి పాల్పడిన ఆందోళనకారులను, అనుమానితులను పట్టుకునేందుకు పోలీసులు గాలిస్తున్నారు. ప్రస్తుతం ఫ్యాక్టరీ పరిసర ప్రాంతాల్లో ప్రశాంతమైన వాతావరణం నెలకొని ఉంది. సంఘటన స్థలాన్ని సోమవారం రాత్రి సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ పరిశీలించారు.

ఆందోళనకారులపై కఠిన చర్యలు తీసుకుంటాం : జిల్లా ఎస్పీ నర్సింహ

డెక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీలు పోలీసులపై దాడి చేసిన ఆందోళనకారులను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని సూర్యాపేట జిల్లా ఎస్పీ కే నరసింహ తెలిపారు. సోమవారం రాత్రి ఆయన పాలకీడు మండలం భవానిపురం లో ఉన్న డెక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీ ని పరిశీలించారు. పోలీసులపై దాడికి దిగిన ఆందోళనకారులను గుర్తించేందుకు ప్రత్యేక పోలీస్ టీమ్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దాడిలో ధ్వంసమైన వాహనాలు ఫ్యాక్టరీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ను ఆయన పరిశీలించారు. ఆందోళనకారులు చేసిన దాడిలో గాయపడిన సిబ్బందిని ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డెక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీలో కొంతమంది కార్మికులు ధర్నా చేస్తున్నారని ఫ్యాక్టరీ యాజమాన్యం ద్వారా పోలీసులకు సమాచారం అందిందని తెలిపారు. ఈ విషయంపై స్పందించి పాలకీడు ఎస్ఐ కోటేష్ తన సిబ్బందితో ఫ్యాక్టరీ వద్దకు చేరుకోగా అక్కడ 100 నుంచి 150 మంది కూలీలు ఆందోళన చేస్తున్నట్లు తెలిపారు. ఫ్యాక్టరీలో పనిచేస్తున్న ఉత్తర ప్రదేశ్ కు చెందిన వినోద్ (48) అనే కార్మికుడు ఆదివారం సాయంత్రం సెలవు ఉండటంతో తన క్వార్టర్స్ లో బట్టలు ఉతికే సమయంలో గుండె నొప్పి వచ్చి పడిపోయినట్లు తెలిపారు. దీనిని గమనించి అందుబాటులో ఉన్న సిబ్బంది అతన్ని చికిత్స కోసం ప్రైవేట్ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. అక్కడ నుంచి మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తీసుకువెళ్లగా అతను చనిపోయినట్లు వైద్య అధికారులు నిర్ధారించినట్లు తెలిపారు. వినోద్ మృతి పై ఎలాంటి అనుమానం లేదని సహచర కార్మికులు అతని స్నేహితులు యాజమాన్యానికి తెలపగా అంబులెన్స్ ఏర్పాటు చేసి మృతదేహాన్ని ఉత్తర ప్రదేశ్ కి పంపించినట్లు వివరించారు. ఈ క్రమంలో కొంతమంది వ్యక్తులు వినోద్ మృతిని అడ్డం పెట్టుకొని యాజమాన్యాన్ని డబ్బులు అడగాలన్న ఉద్దేశంతో ఆందోళనకు దిగినట్లు తెలిపారు. ఈ దాడిలో పలకీడు ఎస్సై కోటేష్, హోంగార్డు తో పాటు ఒక కానిస్టేబుల్ కి తయారైనట్లు తెలిపారు. దీంతో పాటు ఆందోళనకారులు చేసిన దాడుల్లో ఒక పోలీసు వాహనం ధ్వంసమైనట్లు తెలిపారు. ఈ దాడుల్లో పాల్గొన్న ఆందోళనకాలను గుర్తించి పోలీసు విధులకు ఆటంకం కలిగించడమే కాక దాడి చేయడంపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుం టామని తెలిపారు. కార్మికులకు ఏమైనా సమస్యలు ఉంటే లేబర్ చట్టాల ప్రకారం, కార్మికుల చట్టాల ప్రకారం, పరిశ్రమల చట్టాల ప్రకారం సమస్యలను పరిష్కరించుకోవాలి తప్ప ఎలాంటి దాడులకు పాల్పడకూడదని ఆయన సూచించారు. జిల్లాలో పరిశ్రమలు స్వేచ్ఛగా నిర్వహించుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం, పోలీస్ శాఖ భద్రత కల్పిస్తుందని ఎస్పీ నరసింహ తెలిపారు. అనుమానితులపై జిల్లా పోలీస్ శాఖ ఎప్పటికప్పుడు నిఘా పెడుతున్నట్లు తెలిపారు. సింగర్ ప్రింట్ స్కానర్స్ తో తనిఖీలు కూడా నిర్వహిస్తుందని, ఇతర రాష్ట్రాల నుంచి జిల్లాకు వచ్చి లేబర్, కార్మికుల వివరాలను పూర్తిస్థాయిలో నమోదు చేసుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు కోదాడ రూరల్ సీఐ ప్రతాప్ లింగం, మునగాల సిఐ రామకృష్ణారెడ్డి, పాలకీడు, గరిడేపల్లి, నేరేడుచర్ల ఎస్సైలు కోటేష్, చలి కంటి నరేష్, రవీందర్ నాయక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కార్మికుల దాడిలో దెబ్బతిన్న పోలీసు వాహనం

**పాలకవీడు సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:**

డెక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీలో ఘర్షసూర్యాపేట జిల్లా పాలకవీడు మండలంలోని డెక్కన్ సిమెంట్ పరిశ్రమ వద్ద సోమవారం ఉదయం ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది. దీనికి సంబంధించి పాలకవీడు ఎస్సై కోటేష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి . ఆదివారం సాయంత్రం డెక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీలో పని చేస్తున్న ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోనీ బలియా జిల్లా కస్ కరూర్ తాలూకా కాకర్ ఘాట్ చెందిన వినోద్( 45 )అవాక్ ఔట్సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా వచ్చి డెక్కన్ ఫ్యాక్టరీ వెనుక భాగంలో గల లేబర్ కాలనీలో ఉంటూ డెక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీలో కూలి గా పనిచేస్తున్నాడు. ఆదివారం సాయంత్రం 5 గంటల సమయంలో తను ఉంటున్న కాలనీలో బట్టలు ఉతుకుతుండగా హార్ట్ ఎటాక్ రావడం జరిగిందని తెలిపారు. అక్కడ ఉన్నవారు వెంటనే ఆయనను గుర్తించి మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వెళ్లారని తెలిపారు. డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించి ఇతను హార్ట్ ఎటాక్ తో చనిపోయాడని నిర్ధారించారని పేర్కొన్నారు. అతని వైద్య పరీక్షలు పూర్తయిన తర్వాత ఆయన మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించడంతో మృతదేహాన్ని యూపీ వెళ్లాలని తెలిపారు. సోమవారం ఉదయం 10 గంటల సమయంలో డెక్కన్ గేట్ ముందల గొడవ చేస్తున్నట్లు ఫ్యాక్టరీ నుండి మాకు సమాచారం రావడంతో అక్కడికి వెళ్లామని చెప్పారు. అక్కడ ధర్నా అవసరం లేదని మీరు వెళ్లి పని చేసుకోవాలని ..మీలో నలుగురు వస్తే ఫ్యాక్టరీ వాళ్ళతో జరిగిన విషయాన్ని చర్చించి మాట్లాడదాం అని ఎస్సై




నచ్చితే ప్రయత్నం చేసిన వినకుండా పోలీసులపై మూకుమ్మడిగా రాళ్లతో దాడి చేశారని తెలిపారు. ఈ దాడిలో ఫ్యాక్టరీ సెక్యూరిటీ రూమ్ కి సంబంధించిన అద్దాలను పగలగొట్టారు. అలాగే పోలీసులపై రాళ్లతో సిమెంటు ఇటుకలతో దాడికి పాల్పడ్డారు. ఫ్యాక్టరీ ముందు పూల కుండీలతో ఉన్న చెట్లను పగలగొట్టారు. పాలకవీడు పోలీస్ స్టేషన్ చెందిన పెట్రోల్ వెహికల్ పై వాళ్లతో దాడి చేయడంతో ముందు వెనక అద్దాలు ధ్వంసం అయ్యాయి. ఈ దాడుల్లో ఎస్సై కోటేష్ తోపాటు కానిస్టేబుల్ కు స్వల్ప గాయాలయ్యాయ. ప్రస్తుతం ఫ్యాక్టరీ అంతా పోలీస్ అదుపులో ఉంది. పోలీసులపై దాడి చేసిన వ్యక్తులను పట్టుకునే పనిలో పోలీసులు ఉన్నారు. కొద్దిసేపట్లో సూర్యాపేట ఎస్పీ దక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీ కి చేరుకోని పరిస్థతిని సమీక్షనున్నట్లు సబ్ ఇన్స్పెక్టర్ కోటేష్ తెలిపారు.

# గ్రామీణ ప్రాంతాల పేద ప్రజలకు సేవ చేయడమే లక్ష్యం

### లౌక్యశ్రీ ఆసుపత్రిపై తప్పుడు ప్రచారం బాధాకరం
### డాక్టర్ లౌక్య శ్రీ రాజేష్,



**చింతపల్లి సెప్టెంబర్ 22 ప్రభాత వార్త:** గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పేద ప్రజలకు వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా తాము పనిచేస్తున్నట్లు డాక్టర్ రాజేష్ తెలిపారు. మండల పరిధిలోని వీటి నగర్ (మాల్ )లౌక్య శ్రీ హాస్పిటల్ మదర్ అండ్ చైల్డ్ కేర్ హాస్పిటల్ లో సోమవారం ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ.. లౌక్య శ్రీ హాస్పిటల్ పై వస్తున్న తప్పుడు వార్తలు బాధాకరమన్నారు.. ఈ నెల 18న ఓ పేషెంట్ కు చెందిన డెంగ్యూ నిర్ధారణ టెస్టులలో తప్పుడు రిపోర్టులు వచ్చాయంటూ మాపై వస్తున్న వార్తలు పూర్తిగా నిరాధారణమైనమని అన్నారు. కొంతమంది కావాలని మా ఆస్పత్రి పై దుష్ప్రచారం చేస్తూ సోషల్ మీడియాలలో ప్రచారం చేయడం బాధాకరమన్నారు. ఎవరైనా ఒక పేషెంట్ కు క్లినికల్గా డెంగ్యూ వచ్చిందనే అనుమానం ఉంటే రాపిడ్ కార్డు టెస్ట్ ద్వారా బ్లడ్ శాంపిల్స్ తో యాభై శాతం మాత్రమే రోగికి డెంగ్యూ పాజిటివా, నెగిటివా అనే విషయాన్ని నిర్ధారించగలుగుతామని వివరించారు. డెంగ్యూ వచ్చిందనే విషయాన్ని పూర్తిగా నిర్ధారించడానికి ఎలేజా టెస్ట్ ద్వారా మాత్రమే పూర్తిస్థాయిలో నిర్ధారించవచ్చు అన్నారు. డెంగ్యూను నిర్ధారించే ఎలేజా టెస్టులు పెద్ద ల్యాబ్ లలో కానీ, ప్రభుత్వ ఆసుపత్రులైన పి హెచ్ సి, సెంటర్లో శాంపిల్స్ ను కలెక్ట్ చేసుకుని టీ హబ్ పంపిస్తే డెంగ్యూ ఉందా లేదా అనేది నిర్ధారిస్తారని వారు తెలిపారు. అంతేకానీ స్క్రీనింగ్ పరీక్షల ద్వారా పూర్తిస్థాయిలో డెంగ్యూ వచ్చిందనే విషయాన్ని నిర్ధారించలేమని తెలిపారు. గతంలో వచ్చిన పేషెంట్ కు స్క్రీన్ టెస్ట్ లో పాజిటివ్ రావడంతో డెంగ్యూను పూర్తిస్థాయిలో నిర్ధారించాలంటే ఎలేజా టెస్ట్



చేయించుకోవాలని పేషెంట్ కు డాక్టర్ సూచించారన్నారు. కానీ అదే పేషెంట్ ఎలేజా టెస్ట్ కి నిరాకరించి వేరే దగ్గరికి వెళ్లి వచ్చి అదే స్క్రీనింగ్ టెస్ట్ లెవెల్ లోనే తప్పుడు రిపోర్టులు ఇస్తున్నారని మాపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. అయితే పేషంట్ ను మేము అడ్మిట్ చేసుకోలేదని, ఎలాంటి ట్రీట్మెంట్ కూడా చేయలేదని వారు తెలిపారు. డాక్టర్స్ గా మా వివరణ లేకుండానే ఒకేవైపు వార్తలు, సోషల్ మీడియాలో ప్రచారం చేయడం సమంజసం కాదన్నారు. చింతపల్లి మండలంలోని గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు గైనిక్, పీడియాట్రిక్ సెటప్ పెట్టి గ్రామీణ ప్రజలకు వైద్యాన్ని అందుబాటులోకి ఉంచాలనే ఉద్దేశంతోనే ఇక్కడ ఆసుపత్రిని నెలకొల్పామన్నారు. ఇక్కడ వైద్యం పొందిన ఎంతోమంది పేషెంట్లు సంతృప్తిని వ్యక్తం చేసి వారు మాతో కలిసిపోయిన సందర్భాలు చాలా ఉన్నాయన్నారు. అలాంటి పేషెంట్లు మళ్లీ ఆరోగ్యవంతులుగా మమ్మల్ని కలిసినప్పుడు మా శ్రమకు ప్రతిఫలం దక్కిందనే సంతోషం కలుగుతుందన్నారు. గ్రామీణ ప్రజలందరికీ అందుబాటులో విధంగా నామమాత్రం ఫీజులతో వైద్యం అందిస్తున్నా. కొంత మంది కావాలని సోషల్ మీడియా లలో పత్రికలలో తప్పుడు వార్తలను రాయిస్తూ మా ఆసుపత్రి పై అసత్యమైన ఆరోపణలు ప్రచారం చేయడం బాధాకరమని, గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు చేయడానికి మేము ఎప్పుడు సిద్ధంగా ఉంటామని వారు తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో ఉన్న పేద ప్రజలకు అతి తక్కువ ఖర్చుతో అత్యాధునిక వైద్య సేవలు అందించాలనే సంకల్పం, సేవ దృక్పథంతో ఆసుపత్రిని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. తమ ఆసుపత్రిలో మహిళలు తమ ఆరోగ్య సమస్యలను దూరం చేసుకోవడంతో పాటు, చిన్నపిల్లల ఆరోగ్య సమస్యలను పరిష్కరించడంలో ముందంజలో ఉన్న తమ ఆసుపత్రి పై కొందరు ఈర్ష, అసూయలతో బురద చల్లడానికి ప్రయత్నం చేయడం సరికాదన్నారు.ఎన్ని ప్రయత్నాలు చేసిన ప్రజలు అన్ని గమనిస్తునట్టు తెలిపారు. ఏది ఏమైనా తమ ఆసుపత్రిలో తప్పుడు రిపోర్టులు ఇవ్వడం నేటి వరకు జరగలేదని, భవిష్యత్తులో జరగబోదని ఆయన హామీ ఇచ్చారు. తాను తన భార్య ఇరువురము కలిసి మండలంలో ఉన్న ఇతర ఆసుపత్రుల్లో సైతం శస్త్ర చికిత్సలు కూడా చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్యసేవలను అందించడమే లక్ష్యంగా తమ ఆసుపత్రి పని చేస్తుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమం లో లౌక్య శ్రీ హాస్పిటల్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## నేటి నుండి దుర్గా నవ రాత్రి ప్రారంభం

**నార్కట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 22**

సోమవారం నాడు స్ఫూర్తి కాలేజి దగ్గర అశోక్ స్వామి నిర్మాణంచేసిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కాళీ మాత కాశీవిశ్వేర స్వామి ఆలయంలో దుర్గ నవరాత్రి ఉత్స వాలు ప్రారంభం అయినది 150 మందిభవాని మాత మాలాధరణ స్వాములు మాలా వేయడం జరిగింది ఈ రోజు అమ్మా వారి బాలా త్రిపుర సుందరిగా దర్శనం ఇచ్చింది ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు గురిజ అశోక్ స్వామి అర్చకులు బ్రహ్మ శ్రీ ఉత్తరపల్లి నరసింహాచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గణపతి పూజ పుణ్యాహవాచనము నవగ్రహ పూజ ప్రధాన కలశం పూజ అమ్మవారి బాలా త్రిపుర సుందరి అవతారంలో స్త్రీ సూక్తం పారాయణం అష్టోత్తర శతనామావళి పూజ మహా నైవేద్యం నివేదించారు ఈ కార్య క్రమాలు లో గురిజ రామ చంద్రులు గురిజ రాములు గురిజ క్రాంతి నడింపల్లి శ్రవణ్ మల్లె బోయిన రామలింగం కుమార్ అలుదాసు శివ గుర్రం రవి గుండె శివాజీ మేడి మహేష్ బన్ని నార్కట్ పల్లి యాడవల్లి మాంద్ర తిరుమల గిరిజాల్లిగూడెం ఎల్లారెడ్డి గూడెం గ్రామాల నుండి భక్తులు మాలాధారణ దరించారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

### అనారోగ్యంతో మనస్థాపానికి గురై ఉరివేసుకొని వ్యక్తి మృతి

**నేరేడుచర్ల సెప్టెంబర్ 22 ప్రభాతవార్త**

అనారోగ్య కారణాలతో మనస్థాపానికి గురై నేరేడుచర్ల పట్టణానికి చెందిన రామ్ గురుస్వామి (32) ఉరి వేసుకొని మృతి చెందినట్లు నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం ఆటో డ్రైవర్ గా పని చేస్తున్న రామ్ గురుస్వామి మున్సిపాలిటీ పరిధిలోని చింతబండలో నివాసం కుటుంబంతో ఉంటున్నాడు. గత 5 సంవత్సరాల నుండి క్యాన్సర్ వ్యాధి బారిన పడగా ప్రస్తుతం హైదరాబాదు నందు చికిత్స తీసుకుంటున్నాడు. దీంతో తీవ్ర మనస్థాపానికి గురై జీవితం మీద విరక్తి చెంది ఈనెల 21 రాత్రి స్థానిక వ్యవసాయ మార్కెట్ ఆవరణలో గల ఒక చెట్టుకు చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకొని చనిపోయినట్లు తెలిపారు. మృతుని భార్య రామ్ లావణ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు

### గుండెపోటుతో హెడ్ కానిస్టేబుల్ మృతి

**మిర్యాలగూడ. సెప్టెంబర్ 22 ప్రభాతవార్త**

మిర్యాలగూడ పట్టణం లోని శాంతి నగర్ కాలనీలో నివాసం ఉంటున్న పోలీసు హెడ్ కానిస్టేబుల్ సయ్యద్ నజీరుద్దీన్(56) సోమవారం తెల్లవారు జామున గుండె పోటుకు గురై మృతి చెందాడు. సూర్యా పేట జిల్లా భీమవరం గ్రామానికి చెందిన నజీరుద్దీన్ 1995లో కానిస్టేబుల్ ఉద్యోగంలో చేరి మిర్యాలగూడలో నివాసం ఉంటున్నాడు. నజీరోద్దీన్ కి కుమారుడు, కుమార్తె సంతానం కాగా అమెరికా లో ఉన్న కొడుకు వచ్చిన అనంతరం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రస్తుతం నజీరుద్దీన్ మిర్యాలగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్నాడు. నజీరోద్దీన్ మృతదేహానికి మిర్యాలగూడ వన్ టౌన్, టూ టౌన్ సి ఐ లు నాగభూషణం సోమ నరసయ్య.ఎస్సై చల్ల శ్రీనివాస్ యాదవ్ ల తో పాటు పోలీస్ ఉద్యోగుల సంగం జిల్లా అధ్యక్షులు జయరాజ్. ట్రాఫిక్ ఏఎస్ఐ బిక్షం. సిబ్బంది రాజు యాదవ్. మనో రెడ్డి. కోడి రెక్క కిరణ్ లు పూల మాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.

### సాగర్ కాలువలో యువకుడు గల్లంతు

**వేములపల్లి, సెప్టెంబర్ 22ప్రభాతవార్త**

కాలువలో ప్రమాదవశాత్తు యువకుడు గల్లంతైన సంఘటన సోమవారం సాయంత్రం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండలంలోని శెట్టిపాలెం గ్రామానికి చెందిన బోల్లెద్దు సతీష్(31) శెట్టి పాలెం బ్రిడ్జి వద్ద ఈతకు వెళ్లిన ఇద్దరు కొట్టుకొని పోతుండడంతో కాపాడబోయి గల్లంతయినట్లు స్థానికులు తెలిపారు. నీటి ప్రవాహం అధికంగా ఉండడంతో ఈత వచ్చినప్పటికీ నీటిలో కొట్టకపోయడు. కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న అన్న గల్లంతు కావడంతో తమ్ముడు, చెల్లె శోక సంద్రంలో మునిగిపోయారు. కేసు నమోదు చేసుకొని గల్లంతైన యువకుని ఆచూకీ కోసం గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ప్రతి ఒక్కరూ దానగుణాన్ని అలవర్చుకోవాలి

**నార్కెట్ పల్లి, ప్రభాతవార్త సెప్టెంబర్ 22**



బ్రాహ్మణ వెల్లంల గ్రామానికి చెందిన రామోజు నాగచారి తండ్రి బ్రమ్మాచారి, (మైత్రి మేడికల్ హాల్) తన పుట్టినరోజు సధర్భంగా 100 మంది నిరుపేదలకు, నిస్స యులకు,బాటసారులకు,అన్నదానం చేయడం జరిగింది. ప్రతిసారి పుట్టినరోజు పేదల ఆకలి తీర్చటం అలవాటు, మనం ఉన్నన్ని రోజులే ఏమి చేసిన, మన పుట్టుక కీ కారణం ఉండాలి అని అందరం ప్రతి కార్యానికి నిరుపేదలకు, ఇతరుల కడుపు నిండేలా కార్యక్రమం చేపట్టాలి అని కోరుకుటున్నారు. ప్రతి ఒక్కరు కూడా నలుగురికి దానం చేసే గుణం ఉండాలని. అన్నారు.ఈ కార్యక్రమంలో రామోజు సుజాత, రామోజు శ్రీకాంత్, బంధం వెంకన్న, సత్యనారాయణ చారీ, వెళ్ళేంల ఇందిరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బాలా త్రిపుర సుందరిగా అలరించిన అమ్మవారు

**కోదాడ, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:**

సోమవారం పట్టణంలోని కోదండ రామాలయం ప్రాంగణంలో గల శ్రీ వాసవి కన్యకావరమేశ్వరి అమ్మవారు బాలాత్రిపుర సుందరిగా భక్తులను అలరించారు.దేవి శరన్నవరాత్రి ఉత్సవాల లో భాగంగా మొదటిరోజు ఈ అలంకరణను నిర్వహించినట్లు అర్చక స్వాములు తెలిపారు. తెల్లవారుజాము నసే భక్తులు భారీ సంఖ్యలో రామాలయ ఆవరణకు చేరుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు.అనంతరం మహిళా భక్తురాలు భారీ సంఖ్యలో పాల్గొని కుంకుమ పూజ నిర్వహించారు. అనంతరం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక స్వర్ణ భారతి ట్రస్ట్ సహకారంతో భక్తులకు



అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమాలలో నిర్వాహక కమిటీ పైడిమర్రి నారాయణరావు, పైడిమర్రి వెంకట్ నారాయణ, గరిడేపల్లి లక్ష్మణరావు,పత్తి నరేందర్, వెంపటి ప్రసాద్, మహంకాళి సత్యనారాయణ, స్వర్ణ భారతి ట్రస్ట్ సభ్యులు భక్తులు పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణంలోని నయా నగర్ లో జ్యోతి అపార్ట్మెంట్ సమీపంలో ఏర్పాటు చేసిన దేవీ మండపంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలను నిర్వహించుకున్నారు.




## బిల్లుల చెల్లింపుకు డిమాండ్

**నడిగూడెం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:**



మన ఊరు మనబడి పథకం కింద పాఠశాలల్లో చేపట్టి పూర్తి చేసిన పనులకు బిల్లులు చెల్లించకపోవడంతో తీవ్రఆర్థిక ఇబ్బందులు గురవు తున్నామని కాంట్రాక్టర్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వము ఈ పథకాన్ని ప్రవేశపెట్టగా పాఠశాలల్లో పనులు చేపట్టారు. నెలల తరబడి బిల్లుని ఇవ్వకపోవడంతో తెచ్చిన అప్పులకు వడ్డీలు చెల్లించలేక ఇబ్బంది పడుతు న్నామని కాంట్రాక్టర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రమైన నడిగూడెం బాలికల ఉన్నత పాఠశాలలో మన ఊరు మనబడి పథకం కింద పనులు చేపట్టి పూర్తి చేశారు.మరుగుదొడ్ల నిర్మాణం, టైల్స్ నిర్మాణం, పెయింటింగ్, ప్లంబింగ్ తదితర పనులు చేపట్టగా బిల్లులు లక్షల్లో పెండింగ్లో ఉన్నాయని కాంట్రాక్టర్ మహమ్మద్ అఫ్జల్ ఆవేదన వ్యక్తం చేశారు. బిల్లుల చెల్లింపులో నిర్లక్ష్యం చేస్తుండడంతో కాంట్రాక్టర్ల పరిస్థితి అధ్వానంగా తయారయ్యిందన్నారు.అధికారులు కాంట్రాక్టర్ల వెంటపడి యుద్ధ ప్రాతిప దికపై పనులు పూర్తి చేయించుకుని బిల్లుల విషయంలో నిర్లక్ష్యం చేయడం సరైంది కాదన్నారు.గతంలో బిల్లుల చెల్లింపుకు జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాలు అందజేసినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.తమ ఇబ్బందులను గుర్తించి ప్రభుత్వము వెంటనే బిల్లులు చెల్లించాలని అఫ్జల్ డిమాండ్ చేశారు.

## ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం స్మారక పాటల పోటీలు

**కోదాడ,సెప్టెంబర్ 22,ప్రభాతవార్త:**

స్వర్గీయ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ఐదవ వర్ధంతి సందర్భంగా సెప్టెంబర్ 25న జిల్లాస్థాయి పాటల పోటీలు నిర్వహిస్తున్నట్లు మనం వికాసవేదిక అధ్యక్షులు,సుధా కోఆపరేటివ్ బ్యాంకు ఎండి పెద్దిరెడ్డి గణేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.బాల బాలికలకు,పెద్దలకు రెండు కేటగిరీలుగా ఈ పోటీలు నిర్వహించి,ప్రోత్సాహక నగదు బహుమతులు ఇవ్వనున్నట్లు తెలిపా రు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని స్పృజన కాన్సెప్ట్ స్కూల్ నందు ఉదయం నుండి సాయంకాలం వరకు పాటల పోటీలు జరుగుతాయన్నారు. అదే రోజు సాయంకాలం పురప్రముఖులచే ప్రశంసా పత్రం, జ్ఞాపిక, నగదు పురస్కారం ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో సంగీత, సాంస్కృతిక పురోభివృద్ధి ధ్యేయంగా మనం వికాసవేదిక పనిచేస్తున్నట్లు తెలిపారు.ఆ మహా గాయకు నికి సూర్యాపేట పట్టణంతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుని వారికి ఆరోజు ఘనమైన నివాళి అర్పించాలని కోరారు.కళాకారులలో దాగి ఉన్న ప్రతిభని ప్రోత్సహించాలని ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనడానికి ఆసక్తి కలిగిన వారు 25వ తేదీ ఉదయం 10 గంటల లోపు 99129 82446 నెంబర్ లో నమోదు చేసుకొని రూ.100 చెల్లించవలసి ఉంటుందన్నారు.

## పొంచి ఉన్న ప్రమాదం పట్టించుకోని అధికారులు

### కనీస సూచనలు ఇవ్వకుండా నిర్లక్ష్యం

**ఆలేరు సెప్టెంబర్ 22 ప్రభాతవార్త**

ఆలేరు మున్సిపల్ పట్టణంలో గత రాత్రి కురిసిన భారీ వర్షంకు, సాయంత్రం కురిసిన భారీ వర్షాలకు ఆలేరు నుండి వెళ్లే అమ్మనబోలు, రోడ్డు మార్గంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ కార్యాలయం ముందున్న రత్నాల వాగు, బహదూర్ పేట ఈదుల వాగు ఉదృతంగా ప్రవహిస్తుండడంతో మున్సిపల్ శాఖ అధికారులు, పోలీస్ అధికారులు ఎలాంటి సూచిక బోర్డు ఏర్పాటు చేయకపోవడంతో పాడి రైతులు, వాహనదారులు వరద ఉధృతి ని లెక్కచేయకుండా ప్రాణాలకు తెగించి దాటడం విడ్డూరంగా ఉంది అని ప్రజలు కోరుతున్నారు. వర్షం వస్తుందంటే రెవిన్యూ, మున్సిపల్ అధికారులు సూచిక ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపిస్తున్నారు.

## ఉచిత భీమాను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**కోదాడ, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:**



ఇఫ్కో ఎరువుల కంపెనీ నానో యూరియా కొనుగోలుపై అందజేసే ఉచిత బీమా పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిఏసిఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు ఇఫ్కో ఉమ్మడి నల్లగొండ జిల్లా మేనేజర్ వెంకటేష్ లు పేర్కొన్నారు.సోమవారం మండల పరిధిలోని ఎర్రవరం సహకార సంఘంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ నానో యూరియా కొనుగోలు చేసిన రైతులకు కంపెనీ సంకటహరణ పథకం పేరుతో రూ.2 లక్షలు అందజేస్తున్నట్లు తెలిపారు.ఏప్రిల్ నెలలో నల్లబాల కోదండరావు మృతిచెందగా వారి కుటుంబానికి సంకట హరణ పథకం కింద రెండులక్షల రూపాయల చెక్కును వారు అందజేశారు.అనంతరం రైతులకు నానో యూరియా గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు అన్యం రవీంద్రరెడ్డి,మడది శ్రీను, గుగులోతు రవి, రైతులు పాల్గొన్నారు.

## ప్రజల్లో చైతన్యానికే పోలీసు భరోసా

### ఎస్సై నవీన్ కుమార్

**అనంతగిరి సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:**



ప్రజలను చైతన్యం చేయడానికే పోలీసు భరోసా కార్యక్రమాన్ని నిర్వహి స్తున్నట్లు ఎస్సై నవీన్కుమార్ అన్నారు.సోమవారం మండల పరిధిలోని పాలవరం ఆవాస గ్రామం రంగయ్య గూడెంలో పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సైబర్ నేరాలపైన,ఆన్ లైన్ బెట్టింగ్,గంజాయి,డ్రగ్స్ మత్తుమందు, మూఢనమ్మకాలు,రోడ్డు ప్రమాదాలపై పోలీసు కళాబృందంతో ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఎస్సై నవీన్ కుమార్ మాట్లాడుతూ యువత పోలీస్ రికార్డులలో ఒక్కసారి పేరు నమోదైతే భవిష్యత్తులో ఉద్యోగాలు,విదేశాలకు వెళ్లే విషయంలో పాస్పోర్ట్, వీసా పొందే అనుమతులు ఉండవని ఎప్పటికీ అలాగే నిలిచిపోతుందన్నారు. మహిళలను వేధిస్తే కేసులు నమోదు చేసి జీవితకాలం శిక్ష పడేలా పోలీస్ దర్యాప్తు ఉంటుందని తెలిపారు.మద్యం తాగి వాహనాలు నడపద్దని చిన్నపిల్లలకు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు బాధ్యతలు తీసుకోవాల ని, గంజాయి,మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ లాంటి అలవాట్లు పడితే జీవితాలను పాడు చేసుకోవద్దని తెలిపారు.సైబర్ మోసాలకు గురి కాకుండా బెట్టింగ్ ప్రకటనలు నమ్మి డబ్బులు బెట్టింగ్ పెట్టి అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకోవద్దని తెలిపారు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగడం లాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమం నందు పోలీస్ సిబ్బంది గ్రామ పోలీసు అధికారి ఏడుకొండలు, బ్లూకోర్టు సిబ్బంది సుధాకర్,శ్రీనివాస్,కళాబృందం ఇన్చార్జి యల్లయ్య,గోపయ్య,చారి,కృష్ణ, నాగార్జున,గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.



## మహిళలకు ఆరోగ్య పరీక్షలు

**నడిగూడెం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:**



స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కేంద్రప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా నడిగూడెం మండల కేంద్రంలోని పల్లె దవాఖానాలో మహిళలకు సోమవారం ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమం అక్టోబర్ 2 వరకు కొనసాగుతుందని మహిళలందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని నడిగూడెం పల్లె దావఖాన డాక్టర్ హరినాథ్ తెలిపారు. ఏసీఎఫ్ క్యాంపు నిర్వహించి 35 సాంపిల్స్ సేకరించినట్లు తెలిపారు.23 న చిన్న పిల్లల వైద్య నిపుణులు,27 న స్త్రీల వైద్య నిపుణులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం త్రిపురవరం నందు అందుబాటులో ఉంటారని తెలిపారు. మహిళలం దరూ ఈ సదవకాశన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం లో ఆరోగ్య విస్తరణ అధికారి చంద్రశేఖర్ రాజు,నడిగూడెం ల్యాబ్ టెక్నీషియన్ మహేష్, హెల్త్ అసిస్టెంట్ కృష్ణమూర్తి, ఏఎన్ఎంలు సుజాత, రాధ, ఆశాలు శ్రీలక్ష్మి, సునీత, సైద మ్మ పాల్గొన్నారు.

## ప్రారంభమైన దేవీ నవరాత్రి ఉత్సవాలు

**మునగాల, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:**



మునగాల మండల వ్యాప్తంగా సోమవారం దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.మండల పరిధిలోని పలు గ్రామాల్లో పుర వీధుల గుండా అమ్మవారి విగ్రహాలను ఊరేగింపు చేసి విగ్రహప్రతిష్ట చేశారు. తొమ్మిది రోజులపాటు వివిధ అలంకరణలతో ఏర్పాటు చేస్తూ విశిష్ట పూజల అందిస్తున్నట్లు కమిటీసభ్యులు మండపాలవద్ద విద్యుత్ అలంకరణలు ప్రత్యేక మండప ఏర్పాట్లు చేస్తూ దేవి అమ్మవారిని కొలువు తీర్చారు.ఈ పూజ కార్య క్రమంలో భక్తుల అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి కృపకు పాత్రులు కావా లని పలువురు కోరారు.చిన్న పెద్ద తారతమ్యం లేకుండా కమిటీగా ఏర్పడి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.తొలుత మండల కేంద్రంలోని శివాజీ యూత్ నిర్వహించడం దేవి నవరాత్రి ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా పద్మావతిరెడ్డి యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు తోగాటి. వేల్పాది పాల్గొ న్నారు.పతాక ఆవిష్కరణ చేసి పూజా కార్యక్రమాలను ప్రారంభించారు.

## మండలంలో దేవీ నవరాత్రుల వేడుకలు ప్రారంభం

**నడిగూడెం,సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:**

మండలంలో సోమవారం దేవీ నవరాత్రుల వేడుకలు ప్రారంభమయ్యా యి.గ్రామాల్లో దుర్గాదేవి విగ్రహాలను ప్రధాన వీధుల్లో ఏర్పాటుచేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.నిర్వాణ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి.అమ్మవారు బాలాత్రిపుర సుందరిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. పలువురు దంపతులు పీటలపై కూర్చున్నారు. పూజారులు ఎంతో నిష్ఠతో పూజా కార్యక్రమాలను చేపట్టారు.భక్తులు కనుల విందుగా వేడుకను తిలకించారు.అమ్మవారి కృపకు పాత్రులయ్యారు.నడిగూడెం,రామాపురం, చాకిరాల,శ్రీరంగాపురం,రామచంద్రపురం,రత్నవరం, సిరిపురం,వల్లాపురం, బృందావనపురం, వేణుగోపాలపురం తదితర గ్రామాలలో దేవీ నవరాత్రులు అత్యంతఘనంగా భక్త శ్రద్ధలతో నిర్వహించారు.తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి.

## రామలింగేశ్వరునికి లక్ష పుష్పార్చన

ఘనంగా అమావాస్య పూజలు వేలాదిగా తరలివచ్చిన భక్తులు



నార్కట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 22

తెలంగాణ శ్రీశైలం గా విరాజిల్లుతున్న ప్రసిద్ధ శైవక్షేత్రం చెరువుగట్టు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి క్షేత్రంలో అత్యంత మహిమాన్వితమైనది అమావాస్య పూజ. ఆదివారం మహాలయ అమావాస్య కలిసి రావడంతో ఇది మరింత మహిమాన్వితంగా మారింది. ప్రతి అమావాస్యకి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం కొనసాగుతూ వస్తుంది. అమావాస్య రోజు జరిగే పూజా కార్యక్రమాలను వీక్షి ంచడానికి స్వామి వారి క్షేత్రంలో నిద్ర చేసి మొక్కులు తీర్చుకోవడానికి జిల్లా నలుమూలల నుండే గాక ఇతర రాష్ట్రాల నుండి కూడా వేలాదిగా భక్తులు తరలివచ్చి స్వామి అమ్మవార్ల పూజలను వీక్షి ంచి మొక్కులు తీర్చుకుంటుంటారు. ఆదివారం అమావాస్య అయినప్పటికీ అనేక ప్రాంతాలలో కుంభవృష్టిగా వర్షం పడుతున్న వర్షాన్ని లెక్క చేయక వేలాదిగా భక్తులు ఈ క్షేత్రానికి తరలివచ్చి పూజలలో పాల్గొని తమ మొక్కులను తీర్చుకున్నారు. ప్రకృతి వైపరీత్యాలు ఎన్ని ఎదురైనా స్వామి సన్నిధిలో అమావాస్య రోజు స్వామిని దర్శించుకొని పూజ చూడడానికి,ఇక్కడ నిద్రించడానికి భక్తులు తరలి రావడం విశేషం. ఉదయం నుండి స్వామివారికి నిత్యకైంకర్యాలు, అభిషేకములు నిర్వహించారు.సాయంకాలం స్వామివారి మహా మండపంలో ప్రధాన అర్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ మరియు అర్చక బృందం ఆధ్వర్యంలో వేదమంత్రోచ్చరణల మధ్య శాస్త్రోక్తంగా లక్ష పుష్పార్చన నిర్వహించారు.కార్యక్రమంలో ఆలయ అధికారులు, వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

నార్కట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 22



దుష్ట సంహారం చేసి మానవాళికి విజయాన్ని కల్పించడానికి తొమ్మిది రోజులపాటు దుష్టులతో పోరాడి వారిని అంతం చేసినందుకు ప్రతీకగా జరుపుకునే దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం మండలమంతటా ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాలలో భాగంగా మండలంలోని అన్ని గ్రామాలలో అమ్మవారి ఆలయాలలో, అదే విధంగా ప్రత్యేక మండలు ఏర్పాటు చేసి అమ్మవారి విగ్రహాల ముందు సోమవారం మొదటి రోజు పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో ప్రారంభించారు. పట్టణ కేంద్రంలోని 13వ వార్డు లో కనకదుర్గ కాలనీలో ఏర్పాటుచేసిన అమ్మవారి మండపంలో శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా ప్రారంభించారు. పూజా కార్యక్రమాలలో భాగంగా సోమవారం అమ్మవారు బాలా త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు నిడిగొండ భగవాన్ శర్మ ఆధ్వర్యం లో పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. కాలనీవాసులు గ్రామస్తులు పూజాది కార్యక్రమాలలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను తీసుకున్నారు. మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జాల సైదులు మంజుల ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాలలో భాగంగా విగ్రహ దాత పట్టణ కేంద్రానికి చెందిన నల్గొండ శిల్పా రాంబాబు దంపతులకు కమిటీ సభ్యులు శాలువాలతో సన్మానించారు,అర్చకులు వేదాశీస్సులు అందించారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు,కాలనీవాసులు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బహుమతులు ప్రధానం

మేళ్లచెరువు ప్రభాతవార్త



మేళ్లచెరువు ప్రభుత్వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన హుజూర్నగర్ నియోజకవర్గం ప్రథమ స్థానం దక్కించుకున్న రామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కాకుమాను వెంకటరెడ్డి ,బుక్యా రాములు నాయక్ ,కందం రంగారావు, ఉపాధ్యాయులు విద్యార్థులు కమిటీ సభ్యులు ప్రజాప్రతినిధులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## బీఎస్పీ పార్టీ సభకు తరలి వెళ్లిన నాయకులు

హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 22:



నార్కెట్పల్లి పట్టణ కేంద్రంలో నిర్వహించిన బహుజన సమాజ్ పార్టీ సభకు జిల్లా ఉపాధ్యక్షులు రావులపాటి రవిశంకర్ ఆధ్వర్యంలో నాయకులు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో మహనీయుల ఆశయాలను కొనసాగింపుగా ఉన్న ఏకైక పార్టీ తీశీశీ కావున బహుజనులు అందరు తీశీశీ పార్టీలోకి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంకు నియోజక వర్గ నాయకులు జిల్లా శేఖర్, షేక్ సోయల్, శివ, ప్రభాకర్,అనిల్, కిరణ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

నిడమనూరు ప్రభాతవార్త సెప్టెంబర్ 22

మండలంలోని 12 మంది లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను 4,10,000/ రూపాయలు విలువ చేసే చెక్కులను స్థానిక శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి అందజేసిన చెక్కులను వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చరక శ్రీను, కొండారు చంద్రశేఖర్, జానీ పాషా, రూపని కృష్ణయ్య, మెరుగు శ్రీనివాస్, రవి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దేవీ నవరాత్రులు ప్రారంభం



హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 22:

హాలియా మున్సిపాలిటీలో దేవీ నవరాత్రులు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి, షిరిడి సాయి మందిరం, సీతారామచంద్రస్వామి, బొడ్రాయి బజార్, అహల్య యూత్ అంగడి బజార్, సాగర్ రోడ్డు కె ఎస్ యూత్, బస్టాండ్ వద్ద ఫ్రెండ్స్ యూత్, వానర సేన యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆయా మండపాలలో అమ్మవారు శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆయా మండపాలు నిర్వాహకులు భారీ లైటింగ్ లు, సెట్టింగ్లతో మండపాలను సుందరీకరించారు. హాయా మండపాల వద్ద లైటింగ్ లు, భారీ సెట్టింగ్ లు పలువురిని ఆకర్షించాయి. దేవీ నవరాత్రి సందర్భంగా యువకులు మహిళలు అమ్మవారి మాలలను ధరించారు.

## బాల త్రిపుర సుందరి దేవి అవతారంలో ఉన్న కనకదుర్గ

డమనూరు ప్రభాతవా సెప్టెంబర్22



నిడమనూరు మండల కేంద్రంలో ఆదివారం రాత్రి కనక దుర్గాదేవి దసరానవరాత్రుల్లో ఉత్సవాల్లో భాగంగా ఊరేగింపుతో యువకులు, మహిళలు, పిల్లలు కనకదుర్గ మాత విగ్రహాన్ని మేళ తాళాలతో డప్పు వాయిద్యాలతో మండల కేంద్రంలో సోమవారం ప్రతిష్ట చేశారు. దేదీప్యమానంగా కాంతులతో కనకదుర్గ మాత మొదటిరోజు బాలా త్రిపుర సుందరి అవతారంతో అలంకరించారు. కుంకుమార్చన పూజ ఘనంగా జరిపించారు. లైట్లతో, సెట్టింగ్, ల తో అలంకరించారు. ఈ కార్యక్రమంనవదుర్గ యూత్ ఆధ్వర్యంలో జరిగింది




## బుద్ధవనములో బతుకమ్మ సంబరాలను జయప్రదం చేయండి.





నా గార్జునసాగర్ : ప్రభాతవార్త సెప్టెంబర్ 22

బతుకమ్మ పండుగ సందర్భంగా తెలంగాణ టూరిజం బుద్ధవనం లో ఈనెల 23వ తేదీన అనగా మంగళవారం నాడు సాయంత్రం 5 గంటలకు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహిస్తున్నామని బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 21 నుండి 30వ తేదీ వరకు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహిస్తుంది . దీనిలో భాగంగా సంస్కృతి సాంప్రదాయం అయిన బతుక మ్మ పండుగను పురస్కరించుకొని బుద్ధవనంలో నిర్వహించే బతుకమ్మ సంబ రాలకు నందికొండ మున్సిపాలిటీలోని ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయ వంతం చేయాలని ఆయన కోరారు. ప్రపంచ పర్యాటక కేంద్రమైన బుద్ధవనంలో బతుకమ్మ సంబరాలలో పాల్గొని తెలంగాణ సంస్కృతి అయిన బతుకమ్మ పండుగను ప్రపంచస్థాయిలో ప్రచారం కలిగించే విధంగా ప్రజలు భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు. బుద్ధ వనములో మంగళవారం నిర్వహించే బతుకమ్మ సంబరాలలో పాల్గొనే వారికి నందికొండ మున్సిపాలిటీ పరిధిలో రవాణా సౌకర్యం కూడా ఏర్పాటు చేసినట్లుగా తెలిపారు. బుద్ధ వనములో నిర్వహించే బతుకమ్మ సంబరాలలో పాల్గొని బతుకమ్మలకు న్యాయ నిర్ణేతల నిర్ణయం మేరకు ప్రథమ, ద్వితీయ,తృతీయ బహుమతులను అందజేయనున్నట్లుగా తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ.

త్రిపురారం. ప్రభాతవార్త:



మండలంలోని కంపాలపల్లి గ్రామానికి చెందిన దేవరకొండ విజితకు రూ 50,000/ ల విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ళ బుచ్చిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనుము ల శ్రీనివాస్ రెడ్డితో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూ రు జయవీర్ రెడ్డి సహకారంతో మండలంలోని పేదలందరికీ కార్పొరేట్ వైద్యం అందించేలా ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా అర్హులైన వారందరికీ చెక్కులు అందజేస్తామన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో రూపొందించిన కార్యాచరణ అమల్లో భాగంగా పేదలకు అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను లబ్ధిదారులు ప్రచార కార్యకర్తలుగా వ్యవహరించి ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దానా వత్ ప ద్మ, మండల యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సలికంటి బాలకృష్ణ, ప నసా సుందరయ్య, రవీంద్రా చారి, రాంబాబు తదితరులున్నారు.

## ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 22:

హాలియా మున్సిపాలిటీ సాగర్ రోడ్డులోని ఐదో వార్డు కె ఎస్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో కొత్తపల్లి గ్రామంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి ఈ సందర్భంగా అమ్మవారు శ్రీ బాలా త్రిపుర సుందరి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చింది. కేఎస్ యూత్ ఆధ్వర్యంలో మొట్టమొదటిసారిగా నిర్వహిస్తున్న అమ్మవారి ఉత్సవాలలో సోమవారం ఉదయం నాలుగు గంటలకు పూజారి రాయబ్రోలు మురళీ శర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అమ్మవారు సాధ్లు భాగంగా 20 మంది భవాని మాలలు ధరించారు.

## విప్లవపార్టీల విలీన సభను జయప్రదం చేయండి...



గట్టుప్పల్,22సెప్టెంబర్,(ప్రభాతవార్త):

సిపిఐ(ఎంఎల్), న్యూ డెమోక్రసి, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రటిక్ రెవెల్యూషనరీ(ఎన్డీఆర్) పార్టీల విలీనసభ ఈ నెల 24వ మహబూబ్ నగర్ జిల్లా బయ్యారంలో జరుగనుందని, ఈ సభను విజయవంతం చయాలని మండల పార్టీ నాయకులు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో సభ పోస్టర్లను ఆవిష్కరించారు. అంతకుముందు ఈ నెల 7,8 తేదీలలో రెండు విడతలుగా రాష్ట్రస్థాయి సమావేశాలు జరిగాయని, చర్చలలో కార్యక్రమ పంథ విషయంలో ఏకాభిప్రాయానికి వచ్చి రెండు పార్టీల విలీనం జరుగుతున్నట్లు ఇప్పటికే ప్రకటనలు వెలువడ్డాయని, దానిలో భాగంగానే బయ్యారంలో జరిగే సభ జయప్రదం చేయాలని విస్తృత ప్రచారం జరుగుతున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని అన్నారు. బిజెపి ప్రభుత్వం ఆదివాసి ప్రాంతాల్లోని ఖనిజ సంపదను ఆదాని అంబానీలకు, విదేశీ కార్పోరేట్లకు అప్పగిస్తోందని మండల నాయకులు విమర్శించారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న ఆదివాసులపై మిలిటరీని దింపి దమనకాండ కొనసాగిస్తున్నారని, బూటకపు ఎన్కౌంటర్ల పేరిట ఇప్పటివరకు 600మందికి పైగా హత్యాక్రమణలు జరిగాయని తెలిపారు. మావోయిస్టులు కోరినట్లుగా కేంద్ర ప్రభుత్వం శాంతిచర్చలు జరపాలని, దేశంలో శాంతి నెలకొల్పే చర్యలు తీసుకోవాలని మండల పార్టీ నాయకత్వం డిమాండ్ చేసింది. ప్రతిఘటన పోరాటమార్గంలో ముందుకు సాగాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి వల్లూరి మల్లేష్, వరికుప్పల వెంకటేశం, మాదిగ పుల్లయ్య, బాలన్ యాదయ్య, పెద్దగాని భిక్షం, మాడుగుల సత్తయ్య, మాడుగుల రామచంద్రం, మాడుగుల దాసు, వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక సంక్షేమానికి కాంగ్రెస్ పెద్దపీట

హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 22, (ప్రభాత వార్త) :



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని ఐ ఎన్ టి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్ అన్నారు. హుజూర్ నగర్ పట్టణంలోని ఇందిరా భవన్ లో కార్మిక సంక్షేమంలో భాగంగా కార్మికుల ఎక్స్ గ్రేషియా పెంచినందుకు హర్షిస్తూ ఏర్పా టు చేసిన సంబరాల కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని 25 లక్షల మంది బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ బోర్డులో నమోదైన కార్మికులకు అందించే ఎక్స్ గ్రేషియా పెంచ టం ఎంతో గొప్ప విషయం అన్నా రు. దేశం లో ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం భట్టి విక్ర మార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, వివేక్ వెంకట స్వా మి లు కార్మికుల పట్ల తీసుకున్న నిర్ణయం హర్షిస్తూ వారికి కార్మిక వర్గం తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నా మన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఉన్న కార్మికు లకు ఇస్తున్న 6 లక్షలను 10 లక్షలకు పెంచడం, లక్ష 30 వేల సహాయం 2 లక్షలకు పెంచ డం కార్మికుల కుటుంబాలకు ఎంతో మేలు చేస్తుందని అన్నా రు. అంతేకాకుండా గత ప్రభు త్వం లో పెండింగ్ లో ఉన్న మూడు లక్షల మంది కార్మికుల సంబంధించిన పెండింగ్ కేసుల ను పరిష్కరించి, కార్మికులకు బెనిఫిట్స్ జాప్యం లేకుండా చేశా రని తెలిపారు. ఈ సందర్భం గా ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన అనేక ప్రభుత్వ ప్రైవేటు కంపెనీలలో ఐఎన్టీ యూసీ గుర్తింపు ఎన్నికల్లో విజయం పొందినందుకు హర్షం వ్యక్తం చేసి యరగాని నాగన్న గౌడ్ ను పూలమాల శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీ రు మల్లికార్జునరావు, నియోజక వర్గ ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు బెల్లంకొండ గురవయ్య, నాయ కులు చిట్యాల అమర్ నాథ్ రెడ్డి, మేళ్లచెరువు ముక్కంటి, సలిగం టి జానయ్య, చింతకాయల రాము, కందుల వెంకన్న, శీలం వీరయ్య, నూకపంగు నాగయ్య, సోమ వెంకన్న, పోలగాని శ్రీనివా స్, కందుల శీను, కృష్ణారెడ్డి, శేఖర్ రెడ్డి, విక్రమ్, అఫ్జల్, సంజీ వరెడ్డి, భాస్కర్, తదిత రులు పాల్గొ న్నారు,

## వైభవంగా దేవి శరన్నవరాత్రులు ప్రారంభం



కొండమల్లేపల్లి,22సెప్టెంబర్,(ప్రభాతవార్త):

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం దుర్గామాత అమ్మవారు బాలత్రిపుర సుందరిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. కొండమల్లేపల్లి మండలం దుర్గానగర్ కాలనీ శ్రీ ఆంజనేయస్వామి, దుర్గామాత దేవాలయంలో అంగరంగవైభవంగా దుర్గామాతను మండపంలో కొలువుదీర్చగా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసునూరి యుగేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు ఘంటసాల శివప్రసాద్ శర్మ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా, కొండమల్లేపల్లి మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్ కుటుంబసమేతంగా పూజాకార్యక్రమాల్లో పాల్గొని దుర్గామాత ఆశిస్సులు అందరిపై ఉండాలని, చల్లగా చూడాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని కోరారు. తొమ్మిదిరోజులపాటు మండపంలో ప్రత్యేక పూజలు ప్రతిరోజూ ఒక్కో అవతారంలో మాత దర్శనం ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్ భక్తులకు మహాన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు కోడిదల వెంకటయ్య, కుమ్మరి శాలివాహన సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు తోటపల్లి కిరణ్, నారాయణరెడ్డి, వస్కుల శ్రీను, తోటపల్లి కృష్ణ, భూతరాజు సత్తయ్య స్వామి, తోలపల్లి శ్రీనివాస్, భూతరాజు ఆంజనేయులు, వస్కుల వెంకటేష్, భూతరాజు సైదులు, ముపిని సంధ్య, గండూరి జయమ్మ, చంద్రకళ, లక్ష్మమ్మ, విజయ, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ట్రిబుల్ ఆర్ రైతులకు న్యాయం చేయాలి...

మర్రిగూడ,22సెప్టెంబర్,(ప్రభాతవార్త):

మర్రిగూడ మండల పరిధిలో ట్రిబుల్ ఆర్ లో భూములు కోల్పోతున్న వట్టిపల్లి, బట్లపల్లి రైతులను సోమవారం సిపిఎంపార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నాలి ఐలయ్య, బండ శ్రీశైలంను సోమవారం కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ట్రిబుల్ ఆర్ రోడ్డు విషయంలో అనేకమంది రైతులు నష్టపోతున్నారని, వారికి నష్టపరిహారం 2013 భూసేకరణ చట్టంప్రకారం మార్కెట్ రేటుకంటే మూడురెట్లు అధికంగా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భూమికి భూమి, ఇంటికో ఉద్యోగం ఇవ్వాలన్నారు. ట్రిబుల్ ఆర్ వద్దు మా భూములు మాకే కావాలని, ప్రాణాలైనా అర్పిస్తాంకాని భూములను కాపాడుకుంటామని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. భూములు కోల్పోతున్న రైతులకు పార్టీలకు అతీతంగా మద్దతు ఇచ్చి, నష్టపరిహారం ఇచ్చేవరకు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాధిత రైతులు ముంత అంజయ్య, ముంత యాదయ్య, తువ్వరి చెన్నయ్య, తువ్వరి లక్ష్మయ్య, పందుల అంజయ్య, సిపిఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, మండల కమిటీ సభ్యులు నీలకంఠం రాములు, సల్పోజు రామలింగాచారి, కొట్టం యాదయ్య, చెల్లం ముత్యాలు, ఏరుకొండ రాఘవేంద్ర, ఆయిల్ కృష్ణయ్య, సిరసవాడ ఎల్లయ్య, ఊరుపంక వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## క్యాటరింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి.

మునుగోడు సెప్టెంబర్ 22 (ప్రభాత వార్త)

గురుకుల పాఠశాలల్లో క్యాటరింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని క్యాటరింగ్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు బొడ్డు నాగరాజు గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురుకుల పాఠశాలలో విద్యార్థులకు సరైన సమయంలో క్యాటరింగ్ సేవలు అందిస్తున్నామని, క్యాటరింగ్ బిల్లులు మాత్రం ఆరు నెలలుగా చెల్లించకుండా ప్రభుత్వం ఇబ్బందుల గురి చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 20242025 విద్యా సంవత్సరం సంబంధించిన అప్పటి రేట్లకు అనుగుణంగా టెండర్లు దక్కించుకున్నారు. గత ఆగస్టు నెలలో కామన్ డైట్ టేబుల్ తీసుకొచ్చి విద్యార్థులకు ఉదయం ఏడు గంటలకే టిఫిన్ అందించే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం ఆదేశాల మేరకు అనుగుణంగా క్యాటరింగ్ వాళ్లందరం తెల్లవారుజామున మూడు గంటలకే ఎంతో కష్టపడి విద్యార్థులకు ఉదయం 7 గంటలకే టిఫిన్ అందిస్తున్నాం. అదేవిధంగా ఈ ప్రభుత్వం నవంబర్లో విద్యార్థులకు 40!! డైట్ చార్జీలు మాత్రం పెంచింది. దానికి అనుగు ణంగా క్యాటరింగ్ వాళ్లకు మాత్రం అదనపు చార్జీలు పెంచక పోవడంతో నానా అవస్థలకు గురవుతున్నామని అన్నారు. ఇలాగే మరి కొంత కా లం క్యాటరింగ్ వాళ్ళని ఇబ్బందులకు గురి చేస్తే ఆత్మహత్యలు తప్పవని ఆవేదన వ్యక్తం చేశారు. 20252026 విద్యా సంవత్సరంకు ప్రతి విద్యార్థికి 12 రూపాయలు మినిమం చార్జీలు క్యాటరింగ్ వాళ్లకు చెల్లించాలని మరియు పెండింగ్ లో ఉన్న ఆరు నెలల బిల్లును వెంటనే చెల్లించాలని కోరారు . లేనిపక్షంలో దసరా సెలవులు తర్వాత స్కూల్ రీఓపెనింగ్ సమయంలో రాష్ట్రవ్యాప్తంగా క్యాటరింగ్ వాళ్లంతా బంద్ చేస్తామని స్పష్టం చేశారు.




## జిల్లా వినియోగదారుల సంఘం అధ్యక్షుడు హిమగిరి మృతి



చండూరు రూరల్,22సెప్టెంబర్,(ప్రభాతవార్త):

చండూరు మున్సిపల్ పరిధిలోగల 2వ వార్డుకు చెందిన ఎరుకల హిమగిరి, నల్లగొండ జిల్లా వినియోగదారులఫోరం అధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్ట్ సోమవారం మరణించారు. చండూరు గౌడ సంఘం అధ్యక్షుడు బోడ లవకుమార్ గౌడ్ గౌడసంఘం పెద్దల ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పించారు. నివాళులర్పించినవారిలో గౌరవాధ్యక్షుడు వడ్డేపల్లి గోపాల్ గౌడ్, ప్రధాన కార్యదర్శి మోగుదాల శేఖర్ గౌడ్, కోశాధికారి బొల్లేపల్లి రాజుగౌడ్, ఉపాధ్యక్షుడు మోగుదాల దశరథగౌడ్, బోడ శ్రీనివాస్ గౌడ్, సోషల్ మీడియా కన్వీనర్ గురిజ మహేష్ గౌడ్, బోయపల్లి హనుమంత్ గౌడ్, పందుల సత్యంగౌడ్, బొమ్మగాని కృష్ణయ్యగౌడ్, నలహాదారులు పాలకూరి కిరణ్ గౌడ్, నరికొండ రమేష్ గౌడ్, నల్ల వెంకయ్యగౌడ్ చేనగాని శ్రీనివాస్ గౌడ్లు ఉన్నారు.

## ట్రిబుల్ ఆర్ బాధిత రైతుల ఆందోళన



గట్టుప్పల్,22సెప్టెంబర్,(ప్రభాతవార్త):

గట్టుప్పల్ మండల కేంద్రంలోని ట్రిబుల్ ఆర్ రైతులకు అండగా సిపిఎం నాయకులు నిలబడ్డారు. ట్రిబుల్ ఆర్ వద్దు, మా భూములు మాకు కావాలి" అనే నినాదంతో సోమవారం రైతులు మండలంలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యుడు నారి ఐలయ్య, జిల్లా కమిటీ సభ్యుడు కర్నాటి మల్లేశం, మండల కమిటీ సభ్యుడు కర్నాటి సుధాకర్, పెదగాని నరసింహ, కర్నాటి వెంకటేశం, మనుసుకు బుచ్చిరెడ్డి, తదితరులు హాజరయ్యారు. రైతుల హక్కులకోసం సిపిఎం తమ పోరాటాన్ని కొనసాగిస్తుందని నాయకులు స్పష్టం చేశారు. ట్రిబుల్ ఆర్ ప్రాజెక్టు కారణంగా భూములు కోల్పోతున్న బాధిత రైతులు మోదుగు సత్తిరెడ్డి, గోపాల్ రెడ్డి, బండారి అంజయ్య ,అల్వాల్ రెడ్డి, నాగిరెడ్డి, సుధాకర్ రెడ్డి, భీమగాని శ్రీరాములు, వర్గాల యాదగిరి, గుమ్మికొండ యాదిరెడ్డి, దుబ్బాక బజార్, బరిగల భిక్షం, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిలో చేరిన న్యాయవాది పిడమర్తి చంద్రయ్య

హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 22, (ప్రభాతవార్త):

హుజూర్ నగర్ పట్టణానికి న్యాయవాది పిడమర్తి చంద్రయ్య బీజేపీ రాష్ట్ర పా ర్టీ అధ్యక్షుడు ఎన్. రామ చంద్రరావు, ఎమ్మెల్సీ అంజి రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి సమక్షం లో హైదరాబాద్ బీజేపీ పార్టీ కార్యాలయం లో



సోమవారం బిజెపి పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్ట ణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ అధికారులపై చర్యలు తీసుకోవాలి

## కలెక్టర్ కు వినతిపత్రం



**నార్కెట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 22**
నార్కట్పల్లి మండల పరిధిలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామ పంచాయతీ ఆదాయంలో అవకతవకలు జరిగాయని అధికారులపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి నాయకుడు వాడపల్లి నవీన్ డిమాండ్ చేస్తూ నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జరిగిన గ్రీవెన్స్ డే సందర్భంగా విద్యార్థి నాయకుడు వాడపల్లి నవీన్ గారు గౌరవ కలెక్టర్ కి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన తెలిపారు: గ్రామ పంచాయతీకి వచ్చే ఆదాయాన్ని పక్కదారి పట్టిస్తూ, చేయని పనులకు చేసి నట్టుగా ఎంబీ లు తయారు చేసి ప్రజా ధనాన్ని కాజేస్తున్న అవినీతి అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని మేము కోరుతున్నాం. ప్రజల సొమ్మును మింగిపోతున్న అక్రమార్కులు ఎట్టి పరిస్థితుల్లోనూ విడిచి పెట్టరాదు" అని అన్నారు. విద్యార్థి నాయకుడి ఫిర్యాదును కలెక్టర్ గారు గమనించి, సంబంధిత డిపిఒ గారిని తక్షణ ఎంక్వయిరీ చేయాలని ఆదేశించారు.




# మృతుల కుటుంబాలను పరామర్శించిన... మాజీ జెడ్పిటిసి


**నార్కట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 22**



నార్కట్పల్లి పట్టణానికి చెందిన మట్టిపల్లి యాదగిరి. చిలుకూరు సత్తయ్య. సతీమణి. చొల్లేటి ప్రసాద్. కుమారుడు అకాల మరణం చెందిన వారికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఒక్కొక్క కుటుంబానికి 5000 రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందించిన నార్కట్పల్లి మండలం మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్. వారి కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపారు. ఆయన వెంట మేడబోయిన రాంబాబు. మాదాసు నరసింహ. బెల్లి లింగయ్య. ముక్కెర మహేష్. లింగాల రమేష్. దూదిమెట్ల వెంకటేశ్వర్లు. తెలుసూరి నరసింహ. చిలుక శీను. బద్దుల బిక్షం. బొబ్బలి లింగయ్య. మేకల గోపాల్. మట్టపల్లి నాగరాజు. పర్రెపాటి గోపాల్. మంద గోపాల్. జనగా పెద్ద బిక్షం. రేగట్టె లింగయ్య. తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన శ్రీ కనకదుర్గమ్మ నవరాత్రి ఉత్సవాలు

**చిట్యాల, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త**
మున్సిపాలిటీ పరిధిలో పదో వార్డు ముత్యాలమ్మ గూడెం కాలనీలో శ్రీ శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 15వ కనకదుర్గమ్మ నవరాత్రి ఉత్సవాలను సోమవారం ఘనంగా ప్రారంభించారు. అమ్మవారి నవరాత్రి ఉత్సవాల్లో మొదటి రోజు శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు



తీగల శివ, బెల్లం నవీన్ కుమార్, కంభంపాటి సతీష్, బోయ సురేష్, గండూరి రామకృష్ణ, ఐలాపురం నరేష్, చింతపల్లి ప్రవీణ్ కుమార్, సిలువేరు రిశ్వంత్, గండూరి భాను, బొడ్డుపల్లి ఉపేందర్, బత్తుల రమేష్, గూడ అఖిల్, తీగల శ్రీకాంత్, మావిళ్ళ యాదమ్మ, పిల్లి రవి, గూడ సాయి కిరణ్, తీర్పాల గణేష్, చింతపల్లి మహేష్, కొత్తకొండ అభిషేక్, పాల్గొన్నారు.

# అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి : ఎమ్మెల్యే వేముల వీరేశం


**చిట్యాల, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త**



అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం అన్నారు. దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్థానిక కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో ఎమ్మెల్యే దంపతులు వేముల వీరేశం పుష్ప దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ దుర్గామాత ఆశీస్సులతో మీ జీవితంలో సంతోషం, ఆనందం, శ్రేయస్సు నిండాలని కోరుకుంటూ ప్రజలందరికీ దేవి నవరాత్రుల ప్రారంభ శుభాకాంక్షలు తెలిపారు. దేవాలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, నర్రా మోహన్ రెడ్డి, పాటి మాధవరెడ్డి, బెల్లి సత్తయ్య, ఏర్పుల పరమేష్, కోనేటి కృష్ణ తదితరులు ఉన్నారు.

# ఆపదలో ఉన్న వారికి అండగా సీఎం సహాయనిధి...

**నార్కట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 22**



చెరువుగట్టు గ్రామం మరియు ఆవాస గ్రామం గుమ్మళ్ళ బాయి చెందిన వనం బిక్షం, ఆమనగంటి కౌసల్య, ఆమనగంటి శివాన్స్ రెడ్డి ఆరోగ్య సమస్యలతో హాస్పిటల్లో చికిత్స పొంది అట్టి బిల్లుల కోసం సీఎం రిలీఫ్ ఫండ్ కోసం స్థానిక ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం. సహకారంతో దరఖాస్తు చేసుకోగా అట్టి చెక్కులను సోమవారం నకిరేకల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నేతాని కృష్ణయ్య, పిఏసియస్ డైరెక్టర్ గడుసు శేఖర్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు రేగట్టే నవీన్ రెడ్డి, ఆమనగంటి జెలేందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు మిట్ట వెంకట్ రెడ్డి, ఆమనగంటి పిచ్చిరెడ్డి, ఆమనగంటి సతీష్ రెడ్డి, వనం సతీష్ తదితరులు పాల్గొన్నారు.. 1,వనం బిక్షం30,000/2,ఆమనగంటి శివాన్స్ 44,000/3,ఆమనగంటి కౌసల్య35,000/ రూపాయలు మంజూరు అయినవి. బాధిత కుటుంబాలకు అందజేశారు.


# ఆపదలో ఉన్న వారికి అండగా సిఎం సహాయనిధి...ఎమ్మెల్యే వేముల వీరేశం



**ప్రభాతవార్త నకిరేకల్ సెప్టెంబర్ 22**
సోమవారం నాడు నకిరేకల్ పట్టణంలోని పన్నాలగూడెం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలకు సంబంధించిన ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైన 246 లబ్ధిదారులకు 86 లక్షలు విలువైన చెక్కులను పంపిణీ చేసిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం. ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపాలిటీ వైచెర్మన్ చెవుగోని రజిత శ్రీనివాస్, పాస్ వైచెర్మన్ నాగులవంచ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పన్నాల రాఘవరెడ్డి, బాచుపల్లి గంగాధర్ శ్రీదేవి, లింగాల వెంకన్న, స్థానిక వార్డ్ కౌన్సిలర్లు, మండల పార్టీ అధ్యక్షులు, ఏను పాదం, కేతేపల్లి మండల పార్టీ అధ్యక్షుడు కంపసాటి శ్రీనివాస్ యాదవ్, నాయకులు, తదితరులు ఈ చెక్కుల కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జిల్లా సోలార్ పవర్ జనరేషన్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నిక

**నార్కట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 22**





సోలార్ పవర్ జనరేషన్ లో విద్యుత్ లైన్ల ఏర్పాటు విషయంలో ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపే విధంగా జిల్లా ఎస్సీ మరియు డిస్కౌంట్ దృష్టికి తీసుకువెళ్లాలని అసోసియేషన్ మహాసభలో తీర్మానం చేశారు. ఆదివారం సోలార్ పవర్ జనరేషన్ సమావేశము నిర్వహించి ఎస్పీజీ సభ్యులు ఎదురొంటున్న సమస్యలను చర్చించారు. ముఖ్యముగా విద్యుత్ లైన్ల ఏర్పాటులో సమస్యలను సభ దృష్టికి తీసుకు రావడం జనిగినది . ఇట్టి సమస్యలను డిస్కం స్థాయిలోను, ఎస్ ఈ ఆఫీసు దృష్టికి తీసుకొని రావలెనని తీర్మానించారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా అసోసియేషను అధ్యక్షులుగా రేగట్టె వెంకట గోపాల్ రెడ్డిని కార్యదర్శిగా కోమటి రెడ్డి పృధ్వీధర రెడ్డిని ఎన్నుకున్నారు. వీరిద్దరిని రాష్ట్ర స్థాయి ప్రతి నిధులుగా పంప టానికి నిర్ణయించారు. రేగట్టె వెంకట గోపాల్ రెడ్డి, కోమటి రెడ్డి పృధ్వీధర రెడ్డి

# ఘనంగా రేగట్టే శోభా మల్లికార్జున్ రెడ్డి జన్మదిన వేడుకలు....

**నార్కట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 22** బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు రేగట్టే శోభా మల్లికార్జున్ రెడ్డి. జన్మదినం సందర్భంగా కార్యకర్తలు నాయకులు అభిమానులు పాల్గొని నార్కట్పల్లి వివేరా హోటల్ లో ఆమె జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి ఆనందంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఆమెప్రజాసేవలో ఎల్లప్పుడూ ముందుండే శోభా. ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో ఉండాలని అభిమానులు కోరుకున్నారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో చెరువుగట్టు తాజా మాజీ సర్పంచ్ మల్గా బాలకృష్ణ రమణ. పొల్లెంల ముత్తయ్య. సత్తిరెడ్డి మధు రెడ్డి. బ్రహ్మాపురం రామకృష్ణ. రాపర్తి మధు. వడ్డేపల్లి నాగరాజు. సతీష్. జానీ. చిట్యాల చంద్ర. రామలింగంపాల్గొన్నారు.



# సత్తయ్యని పరామర్శించిన నాయకులు...

**నార్కట్పల్లి ప్రభాకర్ సెప్టెంబర్ 22** ప్రమాదవశాత్తు కాలుకి గాయం అయ్యి ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యి ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్న నార్కట్ పల్లి పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సట్టు సత్తయ్యని పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ జిల్లా నాయకుడు షేక్ సమద్. రహీం అలీ. కరీం ఖాన్. దాదాసాహెబ్. యూసుఫ్. జాన్ ఖాన్. షరీఫ్. రఫీ. లతీఫ్. గౌస్. మైనార్టీ నాయకులు కలవడం జరిగింది.

# జిపి వర్కర్స్ 3 నెలల పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలి

### కార్మికులను పండగ వేల పస్తులు ఉంచవద్దు: సిఐటియు



నల్గొండ రూరల్ సెప్టెంబర్ 22, ప్రభాతవార్త: గ్రామపంచాయతీ కార్మికులకు రావలసిన మూడు నెలల వేతనాలను వెంటనే విడుదల చేసి పండగ వేల కార్మికులను పస్తులు ఉండకుండా చూడాలని సిఐటియు నల్గొండ మండల కన్వీనర్ పోలే సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నల్గొండ మండలంలో అన్నేపర్తి గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద కార్మికులను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సత్య నారాయణ మాట్లాడుతూ.. కార్మికులు వివిధ రకాల పనులు నిర్వహిస్తూ గ్రామపంచాయతీని శుభ్రంగా ఉంచు తున్నారని అన్నారు. గ్రామాలలో వ్యాధులు సోకకుండా ఉంటున్నా యన్న, ఎంతో అంత ఆదాయం పంచాయతీలకు వస్తుందన్న, ప్రజలు ఆరోగ్యంగా ఉంటున్నారంటే అది గ్రామపంచాయతీ కార్మికుల శ్రమ తప్ప మరేది కాదు అని అన్నారు. ఇంత కష్టపడి పని చేస్తున్న కార్మికులకు ఇచ్చే ఆ కొద్దిపాటి వేతనం కూడా నెలల తరబడి బకాయి ఉంటున్నాయి. దీనితో కార్మికుల కుటుంబాలు అప్పులు చేసి బతకాల్సిన పరిస్థితి దాపురించిందనీ, ప్రజలకు ముఖ్యమైన పండుగలు దసరా, దీపావళి ఈ పండుగలకు కూడా వేతనాలు రాకపోతే కార్మికుల పరిస్థితి అర్ధాకలితో అవమానాలతో బతకాల్సిన పరిస్థితి ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు రెగ్యులర్ గా ఇస్తామని హామీ ఇచ్చిన అమలు కావడం లేదని అన్నారు. వేతనాలు పెంచాలి అని పోరాడే బదులు బకాయి వేతనాల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి దాపురించడం విచారకరం అని అన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు బకాయి వేతనాలు వెంటనే ఇప్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలనీ ప్రభుత్వాని కోరారు. వేతనాలు వెంటనే చెల్లించి నట్లయితే కార్మికులతో కలిసి ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండల నాయకులు ఆమనగంటి శేఖర్ రెడ్డి, బోగరి సైదులు, కట్ట నరసింహ, మామిడి నరసింహ, మామిడి నాగయ్య, స్వామి, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# ఏథర్ ఎలక్ట్రిక్ షోరూమ్ ప్రారంభం

నల్గొండ టౌన్ సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:



వీటీ ఆటోమోటివ్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నల్గొండలోని విద్యుత్ కాలనీ, మర్రిగూడ వద్ద ఏథర్ ఎలక్ట్రిక్ షోరూమ్‌ను ఏథర్ ఎనర్జీ లిమిటెడ్ జోనల్ హెడ్ మురళీ కృష్ణన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మా వెహికల్స్ ఈ ప్రాంతానికి తీసుకురావడం ఎంతో ఆనందాన్ని ఇస్తుందన్నారు. ఈ షోరూమ్‌లో కంపెనీ తాజా ఎలక్ట్రిక్ వాహన మోడల్స్ అన్నీ ఉన్నాయన్నారు. ఇందులో ఇటీవల విడుదలైన జెన్5 450 సిరీస్, ఫ్యామిలీ స్కూటర్ రిజ్టా మోడల్స్ కూడా ఉన్నాయని చెప్పారు. ఆధునిక డిజైన్‌లో టచ్ స్క్రీన్ ఫీచర్లు, కొత్త రంగులు, మెరుగైన రేంజ్ వంటి అప్‌గ్రేడ్ ఆప్షన్లు కస్టమర్లకు అందుబాటులో ఉన్నాయన్నారు. ఓపెనింగ్ సందర్భంగా రూ.18,500/ వరకూ పండుగ ఆఫర్లు, ప్రత్యేక రాయితీలు కలవన్నారు. ఈ కొత్త రిటైల్ షోరూమ్ ప్రారంభం ద్వారా ఏథర్ ఎనర్జీ తెలంగాణలోని నల్గొండ జిల్లా వరకు తన వ్యాపార విస్తరణలో ఒక కీలకమైన మైలురాయిని చేరుకుందన్నారు. ఈ సందర్భంగా వీటీ ఆటోమోటివ్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ తేజ పవన్ కుమార్ మాట్లాడుతూ.. మహబూబ్‌నగర్‌లో మాకు ఒక ఏథర్ షోరూమ్ ఉందన్నారు. మా పని తీరు నచ్చి నల్గొండలో మరో అవకాశం ఇచ్చారన్నారు. ఎలక్ట్రిక్ వాహనాలలో ఏథర్ అత్యంత ప్రాధాన్యత కలిగిన వాహనం నెంబర్ వన్ స్థానంలో ఉందన్నారు. నల్గొండ మార్కెట్లో ఎలక్ట్రిక్ వాహనాలు బాగా అమ్ముడవుతున్నాయని చెప్పారు. విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు ఎలక్ట్రిక్ వాహనాలకు ప్రాధాన్యం ఇస్తున్నారని చెప్పారు. ఈ వాహనాలు కస్టమర్లను పెట్రోల్ ఖర్చుల నుంచి విముక్తి కల్పిస్తాయన్నారు. స్టైలిష్‌గా కూడా ఉంటాయన్నారు. మహబూబ్‌నగర్‌లో మా మార్కెట్ షేర్ ప్రస్తుతం 30 శాతం ఉందని చెప్పారు. నల్గొండలో కూడా సమానమైన మార్కెట్ షేర్ సాధించడమే లక్ష్యమన్నారు. దసరా సీజన్లో కస్టమర్ల కోసం ఆకర్షణీయమైన ఆఫర్లు కలవన్నారు. మా ప్రత్యేకత ఏమిటంటే, ఏదైనా పాత వాహనాన్ని ఏథర్ వాహనంతో ఎక్స్చేంజ్ చేసుకునే సౌలభ్యం



ఉందన్నారు. ఫైనాన్స్ సౌకర్యాన్ని కూడా అందిస్తున్నామని తెలిపారు. తక్కువ డౌన్ పేమెంట్, తక్కువ వడ్డీ రేట్లు కలవన్నారు. కస్టమర్ల సౌలభ్యం కోసం నల్గొండలో కొన్ని చార్జింగ్ స్టేషన్లు కూడా ప్రారంభించబడ్డాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏథర్ ఎనర్జీ రీజినల్ మేనేజర్ కెవిన్ హెన్రీ, నెట్‌వర్క్ మేనేజర్ శామంత్, వీటీ ఆటోమోటివ్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ విద్యాధర్ తదితరులు పాల్గొన్నారు. మరింత సమాచారానికి ఈ క్రింది నంబర్లకు 9959154371/ 9963980259 సంప్రదించగలరు.

# ఎవరి ఒత్తిడి, ఎవరి లాభం?

## జీఎస్టి తగ్గింపుల తెర వెనక సత్యం

**దేవరకొండ, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:** జీఎస్టి స్లాబ్లలో మార్పు, ప్రత్యేకంగా 28 శాతం నుండి 18 శాతం వంటి తగ్గింపులు, ఎందుకు జరుగుతాయి? ఇది సాధారణ వినియోగదారుల కన్నీళ్ళ ఫలితమా లేక వ్యాపార వర్గాల ఒత్తిడా? దీన్ని ఆర్థిక శాస్త్ర దృష్టితో విశ్లేషిద్దాం. ఒక ప్రాథమిక ఆర్థిక సూత్రం ప్రకారం, ఒక సరుకుపై పన్ను పెరిగినప్పుడు, దాని అమ్మకాలు అదే శాతంతో తగ్గుతాయి. ఉదాహరణకు, ఒక సరుకుపై 28 శాతం జీఎస్టీ ఉంటే, వినియోగదారులు ఖర్చు చేసే అదే డబ్బుతో 100 యూనిట్లకు బదులు 72 యూనిట్లను మాత్రమే కొనగలరు. మిగిలిన 28 యూనిట్ల సరుకు ధరకు సమానమైన పన్ను సర్కార్ ఖజానాకు వెళ్తుంది. అంటే సరుకు గోడౌన్లలోనే కుప్పకెక్కుతుంది. ఈ పన్నును 28 శాతం నుండి 18 శాతంకి తగ్గిస్తే ఏమవుతుంది? ఇప్పుడు, వినియోగదారులు ఖర్చు చేసే అదే డబ్బుతో 72 యూనిట్లకు బదులు 82 యూనిట్లను కొనగలరు. గోడౌన్ల నుండి ఎక్కువ సరుకు మార్కెట్లోకి విడుదల అవుతుంది. ఇక్కడ ప్రధానాంశం ఏమిటంటే, వినియోగదారులు ఖర్చు చేసే మొత్తంలో మార్పు లేదు, కానీ వారు పొందే సరుకుల పరిమాణం పెరిగింది.



దీని ఫలితంగా వ్యాపారుల అమ్మకాలు 72 నుండి 82కి పెరిగి, వారి లాభాలు పెంపొం దుతాయి. ప్రభుత్వానికి వచ్చే పన్ను ఆదాయం మాత్రం తగ్గుతుంది. అయితే ప్రశ్న ఏమిటంటే: ఈ మార్పుకు కారణం ఏది?1. సాధారణ ప్రజల ఒత్తిడి మా? 72 యూనిట్లు కొనగలిగే వినియోగదారులు ఇప్పుడు 82 యూనిట్లు కొనగలిగే అవకాశం పొందారు. ఇది నిస్సందేహంగా వారికి ఒక ఉపకారమే. అయినా, ఈ మార్పుకు ప్రధాన కారణం వారి నిరసనలు లేదా కన్నీళ్లు అనడానికి ఆధారాలు ఉన్నాయా? బీహార్ ఎన్నికలు వంటి రాజకీయ కారణాలు పూర్తిగా విస్మరించలేము, కానీ అవి మాత్రమే ప్రధాన చోదకశక్తి అని నిర్ధారించడం కష్టం. 2. వ్యాపార వర్గాల ఒత్తిడి మా? ఈ సంస్కరణ యొక్క నిజమైన లాభార్థులు ఎవరు? అమ్మకాలు మరియు లాభాలు పెరిగే వర్గం వ్యాపారులు, వర్తకులు మరియు పారిశ్రామికవేత్తలు. ఉత్పత్తి, సరఫరా, పంపిణీ గొలుసులోని ఈ వర్గాలే (జనాభాలో చిన్న భాగం) తమ ఎక్కువ అమ్మకాల కోసం తెరవెనుక శక్తివంతమైన ఒత్తిడి తెచ్చి ఉండవచ్చు. ఎక్కువ అమ్మకం అంటే ఎక్కువ లాభం కాబట్టి, ఈ వర్గాల ప్రయత్నాలు ఎక్కువగా ఉంటాయి.

**ముగింపు:** జీఎస్టి తగ్గింపు వినియోగ దారులకు ప్రత్యక్షంగా లాభదాయకమే. అయితే, ఈ నిర్ణయం వెనుక ఉన్న ప్రధాన చోదకశక్తి సాధారణ ప్రజల ఆర్థిక ఒత్తిడి కంటే వ్యాపార వర్గాల ఆర్థిక హితాలు మరియు వారి ఒత్తిళ్లే అని ఆర్థిక విశ్లేషణ సూచిస్తుంది. ప్రభుత్వం యొక్క నిర్ణయం రాజకీయ మరియు ఆర్థిక కారకాల కలయిక ఫలిత మైనప్పటికీ, తెరవెనుక జరిగే ఈ ఆర్థిక డ్రామాలో వ్యాపార వర్గాల ప్రభావమే ఎక్కువగా కన్పిస్తుంది. డా. రాత్లావత్ కృష్ణ, సహా. ఆచార్యులు(అతిథి) ఆర్థిక శాస్త్రం

# నల్లగొండ వార్త

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

### రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్



**నల్గొండ. ప్రభాతవార్త. సెప్టెంబర్ 22** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం అయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా అధికారులు వారికి వచ్చిన ఫిర్యాదుల పై వెంటనే స్పందించి పరిష్కరించాలని, అదేవిధంగా ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంలో మండల, గ్రామ స్థాయిలో పనిచేసే వారి సిబ్బందికి ఇదేవిధంగా ఆదేశించాలని చెప్పారు. ఈ సోమవారం మొత్తం 72 దరఖాస్తులు రాగా, ఇందులో రెవెన్యూ శాఖకు 46, తక్కినవి వివిధ శాఖలకు సంబంధించి వచ్చాయి. ఈ సోమవారం ఎప్పటిలాగే వ్యక్తిగత అంశాలు, భూములకు సంబంధించిన విషయాలు, తదితర అంశాలపై ఎక్కువ పిర్యాదులు వచ్చాయి. గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు .

## పెట్రో డీలర్ లు బాధ్యత తో మెలగాలి

### పౌరసరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిటీ మాచన రఘునందన్





**నల్గొండ టౌన్ సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:** పెట్రోల్ బంక్ డీలర్లు బాధ్యతతో మెలగాలని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిటీ మాచన రఘునందన్ స్పష్టం చేశారు. సోమ వారం ఆయన నల్గొండలో పెట్రోల్ బంక్ లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ.. డీలర్లు కొందరు బంకు నిర్వహణను తేలిగ్గా తీసుకుంటున్నారని ఆక్షేపించారు. బంక్ లపై డీలర్ల పర్యవేక్షణ కొరవడితే చిన్న,చిన్న విషయాలకు కూడా సమాధానం చెప్పే బాధ్యులు బంకులో ఎవరూ ఉండరు అని రఘునందన్ అభిప్రాయపడ్డారు. డీలర్ లు ఎక్కడో ఉండి.. బంకు ఏదో ఒకలా నడుస్తుంది అనుకుంటే పరిస్థితులు ఎప్పుడూ ఒకేలా ఉండవని రఘునందన్ హెచ్చరించారు. చమురు సంస్థ ల అధికారులతో రఘునందన్ నేరుగా ఫోన్ లో నేరుగా మాట్లాడి, కొన్ని బంకుల్లో నెలకొన్న సమస్యలు వారికి వివరించారు. కొన్ని బంకు ల్లో మేనేజర్లు మాత్రమే ఉన్నారని, డీలర్ లు ఎక్కడో ఉండటం, బంకు నిర్వహణను ఎవరికో అప్పగించటం వల్ల డీలర్ కాని వ్యక్తులకు వినియోగదారుల పట్ల మర్యాదగా వ్యవహరించగలిగే బాధ్యత అంతగా ఉండదన్నారు.

## దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభం

*బీబీనగర్, సెప్టెంబర్ 22 (ప్రభాతవార్త)*

:భద్రపద మాసం ముగిసి అశ్వయుజ మాసం రాగానే దేవీ నవరాత్రులు ప్రారంభం అవుతాయి. వీటిని శరన్నవరాత్రులని, శారద నవరాత్రులని, దసరా నవరాత్రులని అంటారు. దసరా నవరాత్రి ఉత్సవాలు సోమవారం నుండి మొదలై అక్టోబర్ 2 గురువారం విజయదశమి వేడుకలతో ముగుస్తాయి. ఈ సమయంలో తొమ్మిది రోజులు దుర్గాదేవి అవతారాలను శక్తి, జ్ఞానానికి సంబంధించిన దేవతగా పూజిస్తారు. సెప్టెంబర్ 22 సోమవారం శ్రీ బాలా త్రిపుర సుందరి అలంకారం, 23 మంగళవారం గాయత్రి దేవి అలంకారం, సెప్టెంబర్ 24 బుధవారం శ్రీ అన్నపూర్ణాదేవి అలంకారం, సెప్టెంబర్ 25 గురువారం శ్రీ కాత్యాయని దేవి అలంకారం, సెప్టెంబర్ 26 శుక్రవారం శ్రీ మహాలక్ష్మి దేవి అలంకారం, సెప్టెంబర్ 27 శనివారం శ్రీ లలిత త్రిపుర సుందరి దేవి అలంకారం, సెప్టెంబర్ 28 ఆదివారం శ్రీ మహా చండీ దేవి అలంకారం, సెప్టెంబర్ 29 సోమవారం శ్రీ సరస్వతి దేవి అలంకారం, సెప్టెంబర్ 30 మంగళవారం దుర్గాష్టమి శ్రీ కనకదుర్గా దేవి అలంకారం, అక్టోబర్ 1 బుధవారం శ్రీ మహిషాసుర మర్దిని అలంకారం లో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. మండల వ్యాప్తంగా



దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం నుంచి ఘనంగా ప్రారంభమయ్యాయి. ఊరువాడ ప్రతి గ్రామంలో శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు భక్తులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. సోమవారం భక్తులు ఏర్పాటు చేసిన మంట పాలల్లో అమ్మవారిని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారి మాలలు వేసుకున్నారు. నిష్ఠతో మాలలు వేసుకున్న భక్తులు తొమ్మిది రోజులు అమ్మవారి సేవలో నిమగ్నం కానున్నారు. ఆయా గ్రామాల్లో ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాల్లో పెద్ద ఎత్తున ప్రజాప్రతినిధులు నాయకులు భక్తులు పాల్గొన్నారు.

## పేద ప్రజలు ఆర్థికంగా బలపడడమే బిజెపి లక్ష్యం

*భువనగిరి రూరల్ సెప్టెంబర్ 22 (ప్రభాతవార్త)*

:భారతీయ జనతా పార్టీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం కేంద్ర ప్రభుత్వం బీజీగి తగ్గింపు సోమవారంపై హర్షిస్తూ వ్యాపారస్తులు పట్టణ కేంద్రంలోని గంజిలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు హాజరై మాట్లాడుతూ మాట్లాడుతూ ఒకే దేశం ఒకే పన్నులో భాగంగా బీజీగి ని ప్రవేశ పెట్టడం జరిగిందని దేశ పేద ప్రజలకు మోడీ పండగ కానుక ఇచ్చారని బీజీగి తగ్గింపు వలన దేశ ప్రజలు ఆర్థికంగా బలపడడమే లక్ష్యంగా బిజెపి పనిచేస్తుందని బీజీగి తగ్గింపు వలన వాహన రంగాలలో, ఎలక్ట్రానిక్స్ వస్తువులతో పాటు నిత్యవసర వస్తువులు, మెడికల్, విద్యాసామగ్రిపై జిఎస్టి తగ్గించడంతో మధ్యతరగతి కుటుంబాలకు మేలు జరుగుతుందని తెలియజేశారు అదేవిధంగా దేశ ప్రజలు విదేశీ వస్తువుల వాడకం తగ్గించి స్వదేశీ వస్తువులు వాడడం వలన దేశ సంపద పెంపొందించడంలో ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా మోడీ ఫోటోకు పూలమాల వేసి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్, జిఎస్టి జిల్లా కన్వీనర్ ఏలె చంద్రశేఖర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లు, ఎమ్మెల్సీ అంజి రెడ్డి, గూడూరు నారాయణరెడ్డి, బూర




నర్సయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు కాదురి అచ్చయ్య ,చందా మహేందర్, పడమటి జగన్మోహన్ రెడ్డి, మండల అధ్యక్షులు చేరిక సురేష్ రెడ్డి, స్థానిక వ్యాపారస్తులు మంచాల ఋషికేశ్, వినోద్ ట్రేడర్స్ పసుపునూరి మనోహర్, కస్తూరి వెంకన్న, చింత రవీందర్, గడ్డం శ్రీనివాస్, స్థానిక కిరాణా అసోసియేషన్ ప్రెసిడెంట్ బుడుమ సంతోష్, పెద్ది శేఖర్, శ్యామ్ గటాని, పులిగిల్ల నాగరాజు, బచ్చు శ్రవణ్, జిల్లా కార్యదర్శులు తడిసిన మల్లారెడ్డి, వైజయంతి పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం, జిల్లా మీడియా కన్వీనర్ రామకృష్ణ , సీనియర్ నాయకులు పోతంశెట్టి రవీందర్, దాసరి మల్లేశం, విజయ భాస్కర్ రెడ్డి, ఎం డి మహమూద్ దయ్యాల కుమార్,కొల్లోజు సతీష్, యాట వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు**

*భువనగిరి రూరల్ సెప్టెంబర్ 22 (ప్రభాతవార్త):*

భువనగిరి మండలం మన్నెవారిపంపు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ గ్రామంలో మొత్తం ఎన్ని ఇండ్లు నిర్మాణం లో ఉన్నాయి, ఇండ్ల నిర్మాణం పనులు వేగంగా అవుతున్నాయ,పూర్తి అయినంత వరకు బిల్లులు వచ్చాయా అని తెలుసుకున్నారు.గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు లబ్దిదారురాలు అయిన బాలమణి ఇంటి నిర్మాణం పనులుపరిశీలించారు. ఇంటి నిర్మాణం ప్రారంభించి ఎన్ని రోజులు అవుతుందని,,స్లాబ్ ఎప్పుడు వేస్తారు అని



అడిగారు, ఇప్పటి వరకు బిల్లులు వచ్చాయా అని అడిగితే వచ్చాయి అని తెలిపారు.త్వరగా మిగిలిన పనులు అన్ని పూర్తి చేసి గృహప్రవేశం చేసుకోవాలని సూచించారు.

## సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

**జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ జి .వీరారెడ్డి**

*భువనగిరి ,సెప్టెంబర్ 22 (ప్రభాతవార్త):*

ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని రెవిన్యూ అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 75 అర్జీలను, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 50,జిల్లాపంచాయతీ 6 మున్సిపాలిటీ 4,శిశు సంక్షేమ 3,జిల్లా గ్రామీణ అభివృద్ధి 3,పోలీస్ 2, లీడ్ బ్యాంక్ 2, విద్యుత్, మదర్ డైరీ, ఇరిగేషన్, ఫుడ్ సేఫ్టీ, గ్రంథాలయం శాఖలకు ఒక్కొకటి చొప్పున



అర్జీలను స్వీకరించారు.వివిధ శాఖలకు వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జయమ్మ, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి,అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ జగన్ మోహన్ ప్రసాద్, హౌసింగ్ పి.డి విజయసింగ్ వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి చందన స్కూల్ ఆర్థిక సహాయం

*చౌటుప్పల్, సెప్టెంబర్ 22 (ప్రభాతవార్త):*

నిరుపేద చేనేత కార్మికుడు మెరుగు సత్యనారాయణ కుటుంబానికి చందన స్కూల్ ప్రిన్సిపల్ అవ్వారు రామేశ్వరి గోవర్ధన్ దంపతులు రూ 5000 ఆర్థిక సహాయాన్ని సోమవారం అందజేశారు. మగ్గంపై వస్త్రాలు నేసే సత్యనారాయణ రెండేళ్ల నుంచి పక్షవాతంతో మంచం పట్టాడు. అతని భార్య వరమ్మ ను ఇటీవల కోతి దాడి చేయడంతో కింద పడిన సంఘటనలో కాలు విరిగింది. వీరి ఐదుగురి కుమార్తెల్లో అజంత పోలియో వ్యాధితో 20 ఏళ్లుగా నడవలేని స్థితిలో ఉంది. ఈ కుటుంబం దయనీయ పరిస్థితిని గమనించి కుటుంబ పోషణ కోసం రామేశ్వరి, గోవర్ధన్ దంపతులు ఆర్థిక సహాయం అందించారు. తాము ఆసరాగా ఉంటామని భరోసా ఇచ్చారు.




## పోచం కన్నయ్యకు మదర్ తెరిసా జాతీయ పురస్కారం

*మోత్కూర్ సెప్టెంబర్ 22 (ప్రభాతవార్త)*

మోత్కూర్ పట్టణానికి చెందిన సామాజిక సేవకుడు పోచం కన్నయ్య కు మదర్ తెరిసా జాతీయ స్ఫూర్తి సేవా పురస్కారం వసుంధర వికాస మండలి, వైద్యుల గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాదులోని రవీంద్ర భారతిలో ఘనంగా జరిగిన అవార్డు ప్రధాన కార్యక్రమంలో ఈ అవార్డు ఆయన అందుకున్నారు. రామగుండం మాజీ ఎమ్మెల్యే గోరు కంటి చందర్, తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి నామోజు బాలా చారి చేతుల మీదుగా కన్నయ్యకు అవార్డు ప్రధాన ము చేశారు. పోచం కన్నయ్య అనేక సేవా కార్యక్రమాల ద్వారా విస్తృతమైన సేవలు అందించారు.

## ఈనెల 24న రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఎన్నికలు

*మోత్కూర్ సెప్టెంబర్ 22 (ప్రభాతవార్త)*

మోత్కూర్ యూనిట్ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఎన్నికలు ఈనెల 24న జరగనున్నట్లు రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు యాదిరెడ్డి భాస్కరాచారి తెలిపారు. సోమవారం పత్రిక ప్రకటన విడుదల చేస్తూ మోత్కూర్ సంఘ ఎన్నికలు సంఘ కార్యాలయంలో బుధవారం నిర్వహించనున్నట్లు రిటైర్డ్ ఉద్యోగులు అందరూ హాజరు కావలసిందిగా వారు కోరారు.

## కనకదుర్గమ్మ ఆలయంలో ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

*ఆత్మకూరు(ఎం), సెప్టెంబర్ 22 (ప్రభాతవార్త):*

శరన్నవరాత్రి ఉత్సవాలు గ్రామ గ్రామాల్లోనూ వైభవంగా జరుగుతున్నాయి. సోమవారం మండలం కేంద్రంలోనీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో వేదపండితులు అఖిల్ శర్మ ఆధ్వర్యంలో ఆలయ ధర్మకర్తలు ఏనుగు సురెందర్ రెడ్డి సుగంధిని దంపతులు శరన్నవరాత్రుల పూజలు అమ్మవారు బాల త్రిపుర సుందరి దేవి అలంకరణతో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి నైవేద్యాలను సమర్పించారు. గ్రామ ఆచారాలు సాంప్రదాయాలు అనుగుణంగా భక్తిశ్రద్ధలతో ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ప్రతికంఠం హేమలత రాజు, కోల లక్ష్మయ్య గ్రామ ప్రముఖులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షంలో సైతం...

### చెరువులో ఈదుకుంటూ విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు లేకుండా పునరుద్ధరణ.

*బీబీనగర్, సెప్టెంబర్ 22 (ప్రభాతవార్త) :*



వర్షంలో సైతం విద్యుత్ అధికారులు కష్టపడి పని చేశారు. విద్యుత్ సరఫరాలో రైతులకు ఇబ్బంది లేకుండా చెరువులో తెగిపడిన విద్యుత్ వైర్లను నీళ్లలో ఈదుకుంటూ వెళ్లి పునరుద్ధరించారు. వివరాల ప్రకారం బీబీనగర్ పట్టణ కేంద్రంలోని సబ్ స్టేషన్ నుండి మండలంలోని కొండమడుగు గ్రామానికి 11 కెవి ఏజిఎల్ విద్యుత్ లైన్ ద్వారా విద్యుత్‌ను సరఫరా చేస్తున్నారు. ఈ లైన్ స్తంభం చెరువులో ఉండగా చెరువు కట్టపై ఉన్న భారీ చెట్టు స్తంభంపై కూలడంతో వైర్లు తెగి చెరువు నీళ్లలో పడ్డాయి. దీంతో అప్రమత్తమైన విద్యుత్ అధికారులు రైతులకు ఇబ్బందులు కలగకుండా నీళ్లలో ఈదుకుంటూ వెళ్లి స్తంభంపై పడిన చెట్టును తొలగించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. వర్షం కురుస్తున్నా అధికారులు వెంటనే మరమత్తులు చేపట్టి పునరుద్ధరించడాన్ని పలువురు అధికారులు గ్రామస్తులు, రైతులు అభినందించారు. వెంటనే స్పందించిన మరమత్తులు చేపట్టిన ఏఈ మనోహర్ రెడ్డి, లైన్ మెన్ శ్రీనివాస్, ఏఎల్ఎం ఇమామ్, అంజాద్‌కు రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# రాష్ట్రానికే ఆదర్శంగా నియోజకవర్గ అభివృద్ధి

మిర్యాలగూడ.ప్రభాతవార్త.

సామాజిక సేవేస్ఫూర్తిగా ప్రజా, రైతు సంక్షేమమే ద్యే యంగా ప్రత్యేక ప్రణాళికతో రూపొందించుకున్న కార్యాచరణలో భాగంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ చేపడుతున్న పలు పథకాలు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా నిలుపుతాయని ఉస్మా నియా విశ్వవిద్యాలయం రీసెర్చ్ స్కాలర్, తెలంగాణ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు అసిస్టెంట్ ప్రొఫెసర్ దాసరి శశాంకర్, టిపిటిఎల్ఎఫ్ రాష్ట్ర నాయకులు యు వరాణి లు అన్నారు. సోమవారం స్థానిక శాసనసభ్యులు బత్తు ల లక్ష్మారెడ్డి( బిఎల్ఆర్) ను పలువురు సామాజిక కార్యకర్తలు, వృత్తినిపుణులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల కొరకు నిరంతరం శ్రమిస్తూ వారి సమస్యలు పరిష్కారం కొరకు అవిశ్రాంతం పాటు పడుతూ ప్రత్యేకంగా రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి సహాయ నిదికి రెండు కోట్ల రూపాయల విరాళం ఇవ్వడం అభినందనీయమన్నారు. దీంతో రైతన్నలకి పెద్ద ఊరట కలుగుతుందన్నారు. నియోజకవర్గంలో ప్రభుత్వ ప్రాధాన్యాలైన విద్యా, వైద్యం, ఉపాధి, మౌలిక సదుపాయాల కల్పనకు ఆయన చూపుతున్న చొరవ స్ఫూర్తిదాయకమన్నారు. ప్రజలకు




అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారంలో అను నిత్యం పోరాడే నాయకుడిగా ప్రజల మనసులు చిరస్థాయిగా ని లుస్తారన్నారు. ఆయనకు ప్రజలందరూ అండగా ఉండాలన్నారు. అనంతరంఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ దేశానికి పట్టెడన్నం పెట్టే రైతుల అభ్యున్నతి లక్ష్యంగా పనిచేస్తున్న తాను వారి కొరకు ఎలాంటి త్యాగాలకైనా సిద్ధమన్నారు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని వారి సహకారంతోనే దేశాభివృద్ధి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో చార్టెడ్ అకౌంటెంట్ రఫీ, సాఫ్ట్ వే ర్ ఉద్యోగి దయామణి, సామాజిక సంస్కర్తలు వహీద్, జ్యోతి, గుజ్జా జోష్నా. కృష్ణచంద్, గ్రేస్, దాసరి భీమేష్ తదితరున్నారు.

# విధులకు డుమ్మాకొడుతున్న వైద్య సిబ్బంది

మాడుగులపల్లి, సెప్టెంబర్ 22ప్రభాతవార్త

పాములపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనే, ఆయుష్ విభాగం లో,విధులు నిర్వహిస్తున్న ఒక డాక్టర్, ఫార్మసిస్ట్, అటెండెంట్ గత కొద్ది రోజులుగా,తరచు పై అధికారులకు ఏలాంటి సమాచారం లేకుండా, విధులకు డుమ్మా కొడుతున్నారంటు,వైద్యులు లేక పోతే కనీసం ఫార్మసిస్ట్, అటెండెంట్ ముగ్గురు విధులకుహాజరు కాక పోగా,అటెండెంట్ స్థానంలో వేరొక వ్యక్తి, విధులు నిర్వహిసున్నట్లు,ఏ ఒక్కరు సరైనా సమయానికి విధులకు రావడం లేదని,ప్రతిరోజు డాక్టర్ గదిని మాత్రం తాళం తీసి ఉంచుతూ,వచ్చి పోయే రోగులు అడిగితే,బయటకు వెళ్లారని,ఫిల్డ్ మీదకు



వెళ్లారని,డిపార్ట్ మెంట్ మీటింగ్ కు వెళ్ళారంటు సాకులు చెబుతున్నారని బి సీ సంఘం స్టేట్ సెక్రటరీ వావిళ్ల రమేష్ గౌడ్ తెలిపారు.

# తెలంగాణ ఉద్యమకారిణి నళిని ని బతికించండి

మిర్యాలగూడ. సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తన డిఎస్పీ ఉద్యోగానికి తృణప్రాయంగా రాజీనామా చేసి తెలంగాణా ఉద్యమంలో భాగస్వాములైన ఉమ్మడి నల్గొండ జిల్లా ముద్దుబిడ్డ,భవనగిరి వాసి నళినిని బతికించుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకోవాలని బీసీ జేఏసీ నాయకులు మారం శ్రీనివాస్, బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్ లు కోరారు.సోమవారం స్థానిక బీసీ భవన్ లో జరిగిన సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. నాడు తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు కోసం రాజీనామా చేసిన నళినీని పాలక పక్షాలు తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని. అయినా భయపడకుండా రాష్ట ఏర్పాటు ఉద్యమానికి మద్దతు పలికి ఉద్యమ ఉదృతికి పాటు పడ్డారని గుర్తు చేశారు.అనంతరం ప్రత్యేక రాష్టం ఏర్పడ్డాక కూడా నళిని ఇబ్బందులను




ఎవరు గుర్తించలేదని.అలాంటి ఉద్యమకారులకు ఇబ్బందులు వుంటే అందరూ స్పందించాలని కోరారు.ప్రస్తుతం ఆమె ఆరోగ్యం విషమంగా ఉందని,నిద్రలేని రాత్రులు,నొప్పులతో అవస్థలు పడుతున్నారని తక్షణమే చికిత్స కోసం ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకొని బతికించుకోవాల్సి న అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో దాసరాజు జయరాజు, చేగొండి మురళీ యాదవ్.గిరి,వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆరోగ్య సంరక్షణకు చొరవ చూపాలి

మిర్యాలగూడ. సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

మహిళల ఆరోగ్య సంరక్షణకు వైద్య ఆరోగ్య సిబ్బంది చొరవ చూపాలని మిర్యాలగూడ డిప్యూటీ డీ ఎం హెచ్ వో డాక్టర్ కేసా రవి అన్నారు. సోమవారం స్వస్థ్ నారీ శక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ మండలం అలగడప పీ హెచ్ సీ లో గైనకాలజిస్ట్ డాక్టర్ వహీదా ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించి ఆరోగ్య సంరక్షణ కు మహిళలు పాటించాల్సి న జాగ్రత్త లతో పాటు పౌష్టిక ఆహర ప్రాముఖ్యత ను వివరించారు. అనంతరం రికార్డులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో అలగడప మెడికల్ ఆఫీసర్ డా.మొయిూద్. పీహెచ్ సీ సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటి సభ్యులుగా అప్పం సురేందర్

రామన్నపేట, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

రోడ్ ట్రాన్స్ పోర్ట్ డ్రైవర్స్!! వర్కర్స్ యూనియన్ (సీఐటీయు) రాష్ట్ర కమిటీ సభ్యులుగా రామన్నపేట మండలంలోని మునిపంపుల(తుమ్మబావిగూడెం) గ్రామంకు చెందిన అప్పం సురేందర్ ఎన్నికయ్యారు. ఈనెల 21వ తేదీన హైదరాబాద్లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన రోడ్ ట్రాన్స్ పోర్ట్ డ్రైవర్స్!! వర్కర్స్ యూనియన్ నాలుగవ రాష్ట్ర మహాసభలో ఎన్నికైనట్లు సోమవారం సురేందర్ విలేకరులతో తెలిపారు. తనపై నమ్మకంతో రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఎన్నుకున్నందుకు ప్రతినిధి బృందానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ రోడ్డు ట్రాన్స్ పోర్ట్ డ్రైవర్!! వర్కర్స్ సంక్షేమం కోసం కృషి చేస్తానని, రవాణా రంగాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టే ఎం.వి యాక్ట్ బిల్లును ఉపసంహరించుకోవాలని, ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర కమిటి సభ్యులుగా ఎన్నికైన సురేందర్ కు సీఐటీయు మండల నాయకులు గొరిగే సోములు, బొడ్డుపల్లి వెంకటేశం అభినందనలు తెలిపారు.

# ఘనంగా దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలు ప్రారంభం

భువనగిరి రూరల్ సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:



పట్టణ కేంద్రంలోని హైదరాబాద్ చౌరస్తాలో సవర్కా దుర్గామాత యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం అమ్మవారి ప్రతిష్టాపన పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మొదటి రోజు అమ్మవారి అవతారం బాలా త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనమిస్తూ బ్రాహ్మణులచే సాంప్రదాయబద్ధంగా వేదమంతాలతో బాలా త్రిపుర సుందర దేవి అష్టోత్తరలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ కనకదుర్గ శరన్నవరాత్రి ఉత్సవ సమితి అధ్యక్షులు రత్నాపురం శ్రీశైలం మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా పట్టణ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో తులతూగాలని కోరుకుంటూ నవరాత్రులు అత్యంత వైభవంగా అమ్మవారి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భువనగిరి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ హాజరై అఖండ దీప స్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కామెడీ భరద్వాజ్, నరసింహ, బెండ శ్రీకాంత్, నాగరాజు, సునీల్ కుమార్, నమిలి నందు, రాకేష్, కాలేరు లక్ష్మణ్, గౌతమ్, సోను,కళ్యాణ్, సన్నీ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ వార్త



# దారి ఇలా.. పోయేదెలా

..మాడుగులపల్లి, సెప్టెంబర్ 22ప్రభాతవార్త



అడుగు, అడుగుకో గుంత గా మారిన దారి, మండలంలోని కుక్కడం గ్రామం నుండి లైట్ వెయిట్ బ్రిక్స్ కంపెనీ నుంచి పూసలపాడు కు పోయే దారి పూర్తిగా గుంతల మయంగా మారిందని, అధిక లోడుతో వెళ్లే వాహనాలు, భారీ వాహనాల కారణంగా దారి గుంతల మయంగా మారి పూసలపాడు గ్రామస్థులకు, పరిసర రైతులకు ఇబ్బంది గా మారిందని,దారిని పునరిర్దించాలి గ్రామస్థులు, వాహన దారులు వాపోతున్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

మిర్యాలగూడ. సెప్టెంబర్ 22 ప్రభాతవార్త



సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం అని ఎమ్మెల్సీ శంకర్ నాయక్ అన్నారు. సోమవారం తన ఇంటి వద్ద సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు అయిన ఏడు లక్షల విలువ చేసే చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ కింద ఆర్థిక సహాయం చేస్తున్నట్టు తెలిపారు. వైద్య సేవలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేదలకు ఈ రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ వేములపల్లి మండల అధ్యక్షులు మాలి కాంతా రెడ్డి రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కిసాన్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, కిసాన్ మండల అధ్యక్షులు సత్తిరెడ్డి, బొంత పుల్లయ్య, సల్ల వెంకటరెడ్డి , దొంతి రెడ్డి వెంకట్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ బాలు, వినోద్, సైదులు, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నెహ్రు నాయక్, హరీష్. హనుమయ్య తదితరులు పాల్గొన్నారు.

# కన్నెకంటి రంగయ్య ఆశయాలను సాధించాలి

సంస్మరణ సభలో రంగారెడ్డి

మిర్యాలగూడ. సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

పోరాటాలతోనే సమాజం మార్పు జరుగుతుందని, ఆ పోరాటాలు సాగించే కమ్యూనిస్టు పార్టీలకే భవిష్యత్తు ఉందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. సోమవారం మిర్యాలగూడ మండలం యాదిగిరి పల్లి గ్రామంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు కన్నెకంటి రంగయ్య సంస్మరణ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. రంగయ్య చిత్రపటానికి పూలమాలు చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగయ్య చేసిన పోరాటాలు త్యాగాలను నేటి కార్యకర్తలు గుర్తుచేసుకొని భవిష్యత్తు ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. గ్రామ పంచాయతీ తొలి సర్పంచిగా, మండల తొలి ఎంపీపీ గా అనేక సేవలు అందించారన్నారు ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, సీనియర్ నాయకులు నూకల జగదీష్ చంద్ర, మండల కార్యదర్శి రవి నాయక్, కాంగ్రెస్ పట్టణాధ్యక్షులు గాయం ఉపేందర్ రెడ్డి. జిల్లా నాయకులు చౌగాని సీతారాములు, రాగిరెడ్డి మంగారెడ్డి, పరుశురాములు,వినోద్ నాయక్, వాడపల్లి రమేష్.నాయకులు గోవర్ధనా, అరుణ, కన్నెగంటి రామకృష్ణ,శాఖ కార్యదర్శి వస్కుల సూర్యం తదితరులు పాల్గొన్నారు.

# శ్రీదేవి శరన్నవరాత్రుల మహోత్సవాలకు అంకురార్పణ

నేరేడుచర్ల సెప్టెంబర్ 22 ప్రభాత వార్త

నేరేడుచర్ల లోని శ్రీ విజయ దుర్గ ఆలయంలో విజయవాడలోని ఇంద్రకీలాద్రిలో జరిగే శ్రీదేవి శరన్నవరాత్రుల మహోత్సవాల ను పోలి ఉండే విధంగా నేరేడుచర్లలో నిర్వహించే ఉత్సవాలను సోమవారం ఎస్ఐ రవీందర్ సోమవారం ధ్వజారోహణ చేసి అంకురార్పణ చేశారు, నవరాత్రి మహోత్సవాలను స్థానిక శ్రీ విజయదుర్గాలయంలో, అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయంలో ఆటోనగర్ ల లో ఆయ కమిటీఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేసి నేడు ప్రారంభించారు, శ్రీ విజయ దుర్గ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ప్రధాన కూడలి వద్ద సాయి సప్తగిరి కూరగాయల మార్కెట్ నుండి అమ్మవారికి ఆలయ పూజారి మెలుగు శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రత్యేక రథంపై సన్నాయి మేళం బాణసంచా కోలాటాల ప్రదర్శనతో మహిళా భక్తులు భక్తుల జై భవాని నినాదాలతో ఊరేగింపుగా ఆలయానికి తీసుకొచ్చి ధ్వజారోహణ చేసి ఉత్సవాలను ప్రారంభించి ఆలయ ఆవరణలో ప్రత్యేక మండపంలో ఏర్పాటు చేసిన వేదికపై అమ్మవారిని కొలవుదీర్చి వేదమంత్రాలతో పూజ కార్యక్రమాలు



నిర్వహించారు, ప్రారంభం రోజు నేడు అమ్మవారిని శ్రీ బాలా త్రిపుర సుందరి దేవిగా అలంకరించారు, స్థానిక అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయంలో ఆలయ పూజారి ఆధ్వర్యంలో అమ్మవారిని బాల త్రిపుర సుందరి దేవిగా అలంకరించి ఆలయ పూజారి ఉగ్రగండి శివప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేశారు, ఉత్సవాల ప్రారంభం రోజు నేరేడుచర్ల పట్టణము మండలం నుండే కాకుండా పరిసర ప్రాంత గ్రామాల నుండి భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు, ఆయా కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ లు కొణతం ఆదిరెడ్డి, రాచకొండ రామకోటేశ్వరరావు, శ్రీ విజయ దుర్గ ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కొణతం చిన్న వెంకటరెడ్డి, నాగండ్ల శ్రీధర్, కే సూరిబాబు, కట్ట గణేష్ రెడ్డి, కొణతం సత్యనారాయణరెడ్డి, రాచకొండ నాగ మాధవరావు, పులిజాల వెంకటరమణారావు, ఎంబీఏ సీతారాంరెడ్డి, కొనతం రాంరెడ్డి, జనార్దన్ రెడ్డి, పెరబోయిన వీరయ్య, దొంతి రెడ్డి వెంకటరమణారెడ్డి, తాళ్ల సురేష్ రెడ్డి, సరికొప్పుల నాగేశ్వరరావు, భువనగిరి అంజయ్య, బెల్లంకొండ నరసింహారావు, చిత్తలూరు పెద్ద సైదులు, పొనుగోటి జంగారావు, నిమ్మగడ్డ సుబ్బారావు, ఆకారపు వెంకటేశ్వర్లు, ఇనపాల పిచ్చిరెడ్డి, యాదవ్ అనిల్, మల్లేశం, పాండు నాయక్, బాల వెంకటేశ్వర్లు, పొలా విశ్వనాథం, చింతమల సైదులు, కొత్త వెంకటరెడ్డి, కొణతంనాగిరెడ్డి, సంకల మధ్య సత్యనారాయణ రెడ్డి, భరత్, మా శెట్టి సైదయ్య, చిత్తనూరు సత్యనారాయణ, ఇంజమూరి రాములు, కట్టా వెంకటరెడ్డి, తాటికొండ శ్రీరామ్ రెడ్డి, తాటికొండ సత్యనారాయణ రెడ్డి, ఏమి రెడ్డి శంకర రెడ్డి, మచ్చ శీను, రాము, గుంటూరు శీను, గెల్ల లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు




## అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

నేరేడుచర్ల సెప్టెంబర్ 22 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మండలంలో ఒక్క గ్రామానికి కాకుండా అన్ని గ్రామాలలోని అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని నేరేడుచర్ల మండలం బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడుఅరి బండి సురేష్ బాబు సోమవారం డిమాండ్ చేశారు, నిరుపేదలుఇండ్లు వస్తాయని వున్న పాత ఇల్లుని కూలకొట్టుకొని దయనీయ పరిస్థితి లో వున్నారని స్థానిక ఎన్నికల్లు ఉన్నాయని, జాబితా బయట పెడితే ఓట్లు రావని ,అందరికి వస్తాయని భ్రమ పెడుతున్నారని ఆరోపించారు గతంలో కెసిఆర్ ఇచ్చిన రైతుబంధు, కల్యాణ లక్ష్మి, షాదీముబారక్, పెన్షన్ల మాదిరిగా అందరికి ఇవ్వాలని కోరారు,ఇప్పటికే యూరియా దొరకక రైతులు ఇబ్బంది పడుతున్నారని అధికారం లో రావటానికి ఇచ్చిన హామీలు తులం బంగారం, స్కూటీలు, రైతు రుణమాఫీ, కెసిఆర్ కిట్, రైతులకు బోనస్, గ్యాస్ సబ్సిడీ, 2లక్షల ప్రభుత్వఉద్యోగాలు, ఫీజు రిఎంబర్స్మెంట్ తదితరాలు అమలు చేయాలని లేని పక్షంలో బిఆర్ఎస్ పార్టీ నుండి ఉద్యమిస్తామని హెచ్చరించారు

## సీఎం సహాయనిధి రూ 40 వేల చెక్కు పంపిణీ



హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త :

రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి కృషితో సీఎం ఆర్ఎఫ్ పథకం కింద మంజూరైన రూ 40 వేల రూపాయల చెక్కు ను పట్టణము లోని 24 వ వార్డుకు చెందిన లబ్దిదారురాలు కుంట ఉపేంద్ర భర్త రాముకి ఐ ఎన్ టి యూ సి రాష్ట్ర ప్రధాన కార్య దర్శి యరగాని నాగన్న గౌడ్ సోమవారం అందించారు. ఈ సందర్భం గా ఎరగాని నాగ న్న గౌడ్ మాట్లాడుతూ సీఎం సహాయ నిధి పథకం పేదవారికి ఎంతో ఆసరాగా మారిందని తెలిపారు. నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎంతోమంది పేదలకు సీఎం సహాయనిధి పథకం ద్వారా ఆర్థి క సహాయం అందజేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి ఉపాధ్యక్షులు కందుల వెంకన్న, గుంజ వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## మున్సిపాలిటీ ఆధ్వర్యంలో స్వచ్ఛత హీ సేవా

హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త :



హుజూర్ నగర్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవ పరిశుభ్రత కార్యక్రమంలో భాగం గా సోమవారం పట్టణం లోని 4 వ వార్డ్ పరిధిలో శ్రీనివాస సిని మా థియేటర్ నుండి ప్రియదర్శిని జూనియర్ కాలేజ్ వరకు ఉన్న వీధిలో రోడ్డు పక్కన డంప్ చేయబడి ఉన్న చెత్త తో పాటు పిచ్చి మొక్కలు, కంప చెట్లు ఇత ర వ్యర్థాలు తొలగించి సిబ్బంది శుభ్రం చేసారు. ఇలా తొలగించిన చెత్తను ట్రాక్టర్ల ద్వారా డంపింగ్ యార్డ్ కు తరలించారు. మున్సి పాలిటీ శానిటరీ ఇన్స్పెక్టర్ మేరీ గ అశోక్ మాట్లాడుతూ గత వారం రోజులుగా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో చేస్తున్న స్వచ్ఛతా హి సేవా కార్యక్రమానికి స్థానికు ల్లో మంచి స్పందన వస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ పరిస రాలను పరి శుభ్రంగా ఉంచుకో వాలని అంటు వ్యాధులు ప్రబల కుండా చూసుకోవాలని ఈ సంద ర్భంగా సూచించారు. ఈ కార్యక్ర మంలో పర్యావరణ ఇంజనీర్ రాజశేఖర్, సానిటరీ జవాన్లు శ్రీనివాస్ వెంక టేశ్వర్లు, ఇతర మున్సిపల్ సి బ్బంది స్థానికులు పాల్గొన్నారు

## ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచకుండా ప్రభుత్వం రాజీలేని పోరాటం చేయాలి

నేరేడుచర్ల సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

కర్ణాటక ప్రభుత్వంఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచకుండా రాష్ట్ర ప్రభుత్వం రాజీలేని పోరాటం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ్ల ధనుంజయ నాయుడు సోమవారం కోరారు, ఆల్మట్టి డ్యాం పెంచితే తెలంగాణకు ఆల్ మట్టే మిగులుతుందని, గతంలో దేవగడ ప్రధాన మంత్రిగా ఉన్న సందర్భంలో కర్ణాటక ప్రభుత్వం ఆల్మట్టి డ్యాం నిర్మాణం చేసిందని అప్పటినుంచి తెలంగాణకు తరచూ కరువు సంభవిస్తున్నది ఇప్పుడు దాని ఎత్తు మరింత పెంచితే తెలంగాణ రైతాంగానికి అలాగే ఆంధ్రప్రదేశ్ రైతాంగానికి కూడా తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని, ఈ ప్రాంత ప్రజల భవిష్యత్తులో దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే విధంగా ఉభయ తెలుగు రాష్ట్రాలు సంయుక్తంగా కృషి చేయాలని ఇవాళ కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వంలో తెలుగుదేశం పార్టీ ప్రధాన పాత్ర పోషిస్తుందని తమ కున్న రాజకీయ పలుకుబడి ఉపయోగించుకొని ఏపీ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచకుండా కృషి చేయాలని అన్నారు

## వైభవంగా దసరా నవరాత్రుల ఉత్సవాలు

మేళ్లచెరువు సెప్టెంబర్ 22 ప్రభాతవార్త



మేళ్లచెరువులోని శ్రీ దుర్గా దేవి ఆలయంలో శ్రీ ఇష్ట కామేశ్వరి సమేత శ్రీ స్వయంభు శంభు లింగేశ్వర స్వామి వారి ఆలయంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీ కోదండ రామాలయంలో సోమవారం దసరా నవరాత్రుల ఉత్సవ కార్యక్రమాలు అంగరంగంగా వైభవంగా జరిగాయి అభిషేకాలు సామూహిక కుంకుమార్చనలు హోమములు యాగాలు అన్నప్రసాద వితరణ అనేక పూజా కార్యక్రమాలు కన్నుల పండుగ జరిగాయి, ఈ కార్యక్రమంలో చండీ ఉపాసకులు కొంకపాక రాధాకృష్ణమూర్తి లలిత ఉపాసకులు భాను కిరణ్ శర్మ, విద్యా ఉపాసకులు వీణ స్వామి, శ్రీనివాస వెంకట్రామ్ రామశర్మ, శివ విష్ణువర్ధన శర్మ శివ ధనుంజయ శర్మ ప్రసాదాచార్యులు మోహన కృష్ణమాచార్యులు వెంకటప్రసాదాచార్యులు వాసుదేవాచార్యులు బట్టర్ శేషు వెంకటనారాయణ పవన కుమారాచార్యులు లతోపాటు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

## 24న దిర్శించర్లలో ఉచిత వైద్య శిబిరం

నేరేడుచర్ల సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలం దిర్శించర్ల గ్రామంలో ఉప్పలలేవి సెంటినరీ బాప్టిస్ట్ మెడికల్ మిషన్ ఆధ్వర్యంలో ఈనెల 24న ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆ బాప్టిస్ట్ చర్చి అధ్యక్షులు ఆర్ నతానియల్ కార్యదర్శి పి రమేష్ లు సోమవారం తెలిపారు, జూబ్లీహిల్స్ అపోలో ప్రముఖ గుండె వైద్య నిపుణులు సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ రాపోలు కరుణాకర్, చిన్నపిల్లల వైద్యనిపుణులు సీనియర్ పీడియాట్రీషియన్ డాక్టర్ కాటూరి హెప్సి బా లు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఉచిత పరీక్షలు చేస్తారని ఈ శిబిరంలో ఈసీజీ ,టు డి ఈకో, బిపి, బ్లడ్ షుగర్ పరీక్షములు ఉచితంగా చేస్తారని ఈ వైద్య శిబిరానికి తహసిల్దార్ సురభి సైదులు, ఎస్ ఐ రవీందర్ ముఖ్య అతిథులుగా హాజరవుతారని పరిసర ప్రాంత ప్రజలు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు

## నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడి




నేరేడుచర్ల సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడి సాధించవచ్చని కంప సాగర్ వ్యవసాయ పరిశోధన సంస్థ సీనియర్ శాస్త్రవేత్త వి. శ్రీధర్ అన్నారు, సోమవారం నేరేడుచర్ల మండలం, దిర్శించర్లలోవరిపొలాలనుపరిశీలించిన సందర్భంగా మాట్లాడుతూపరిశోధన కేంద్రం లో అభివృద్ధి చేసిన నాణ్యమైన వరి, పెసర విత్తనాలను సరఫరా చేసి విత్తనోత్పత్తి ప్రోత్సహించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు,వరిలో చీడ పీడల నివారణ చర్యలు తీసుకోవాలని బెరుకులని తీసి విత్తన అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.వరిలో ఆకు మచ్చ తెగులుకు సాఫచ 2.5 గ్రాములు ఒక లీటర్ నీటికి, సుడిదోమ ప్రారంభ దశలో నివారణకు పైమెట్రో జాయిన్ 0.6 గ్రాములు ఒక లీటర్ నీటికి, అధికయూరియాయావాడకాన్నితగ్గించాలని కోరారు. బ్యాక్టీరియా ఎండాకు తెగులు నివారణకు కాపర్ హైడ్రాక్సైడ్ 2.0 గ్రాములు+ స్ట్రెప్టోమైసిన్ సల్ఫేట్ 0.4 గ్రాములు ఒక లీటర్ నీటికి కలిపి వరి దుబ్బు చేసే దశలో మాత్రమే పిచికారి చేయాలన్నారు,పోషకాల లోపం లేకుండా న్యూట్రియన్స్ ని పిచికారి చేయాలని తెలిపారు ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి షేక్ జావేద్, ఏఈఓ అన్వేష్, రైతులు పాల్గొన్నారు.

# స్వస్తి వాచనంతో ప్రారంభమైన శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

- భక్తులకు అందుబాటులో కియోస్క్ సేవలు
- యాదగిరి మాసపత్రిక కార్యాలయం ప్రారంభం

**యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:**



శ్రీ లక్ష్మీనృసింహస్వామి దేవస్థానం, యాదగిరి గుట్టలో సోమవారం భక్తుల సమక్షంలో, ఆలయ అర్చకులు, అధికారుల ఆధ్వర్యంలో పలువిశేష కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. దేవస్థాన అనుబంధ ఆలయమైన శ్రీశ్రీశ్రీ పర్వతవర్ధిని సమేత రామలింగేశ్వరస్వామి వారి ఆలయములో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఉదయం స్వస్తి వాచకంతో ప్రారంభం అయ్యాయి. ఉదయం 11:45 గంటల నుండి విఘ్నేశ్వరపూజ, స్వస్తి గంటల వాచనము ఋత్విగ్వరణము అఖండ దీపారాధన, అంకురారోపణము, మండపారాధన, కలశ స్థాపన శ్రీదేవీపూజ, బాలాత్రిపుర సుందరీదేవి, మూల మంత్రజప, సప్తశతీ, లలితాపారాయణములు నిర్వహించారు. ఈ కార్యక్రమములో కార్యనిర్వహణాధికారి వెంకట్రావు, అనువంశిక ధర్మకర్త నరసింహా మూర్తి, అర్చకులు, అధికారులు, అనేక మంది భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. సాయంత్రం నవావరణ పూజ చతుష్షష్ట్యుపచారయుక్త సహస్రనామార్చన, నీరాజన మంత్ర



పుష్పములు, తీర్థ ప్రసాద వినియోగము దేవీ త్రికాల పూజలు చేశారు.

**భక్తుల కోసం స్వీయ సేవా యంత్రాల ప్రారంభం**

యాత్రికులకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో స్వీయ సేవా కియోస్క్ యంత్రాలు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి, అనువంశిక ధర్మకర్తలచే ప్రారంభించారు. ఈ యంత్రాల ద్వారా భక్తులు దర్శన టిక్కెట్లు బుక్ చేసుకోవడం, సేవా టిక్కెట్లు పొందడం, ప్రసాదం కూపన్లు పొందడం, విరాళాలు/హుండీ చెల్లింపులు చేయడం, ఆలయ సమాచారాన్ని తెలుసుకోవడం, మొదలగు సౌకర్యాలను పొందవచ్చునని ఈవో చైర్మన్ చెప్పారు. ఈ కియోస్క్‌లను భక్తుల సౌకర్యార్థము



ఆలయ అఖండదీపం ప్రాంగణములో 3, డోనార్ విభాగంలో 1 , వ్రత మండపంలో 1, చౌల్ట్రీస్ లో 1 ఏర్పాటు చేసామన్నారు. భక్తులు టచ్ స్క్రీన్ ద్వారా సులభంగా ఉపయోగించవచ్చునని, దీంతో క్యూలలో నిలబడే సమయం తగ్గి, పారదర్శకంగా, వేగంగా సేవలు అందించబడతాయన్నారు. అదేవిధంగా, భక్తులు క్యాష్‌లెస్ పేమెంట్ యూపీఐ/డెబిట్/క్రెడిట్‌కార్డు ద్వారా ఇట్టి సౌకర్యం వినియోగిచ్చుకోవచ్చునన్నారు.

**యాదగిరి మాసపత్రిక కార్యాలయం ప్రారంభం**

యాదగిరి మాసపత్రిక నూతన కార్యాలయంను దేవస్థానం కార్యనిర్వాహణాధికారి, అనువంశిక ధర్మకర్తలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మంత్రోచ్ఛారణల మధ్య పూజలు నిర్వహించారు. ఈ కార్యాలయం ప్రారంభంతో, పత్రికా ప్రచురణ పనులు, సబ్‌స్క్రిప్షన్ నమోదు, పంపిణీ, ఇతర క్రమబద్ధంగా నిర్వహించబడతాయని తెలిపారు. భక్తులు నేరుగా ఈ కార్యాలయాన్ని సంప్రదించి పత్రికను కొనుగోలు, సబ్‌స్క్రైబ్ చేసుకోవచ్చుని, ఈ కార్యక్రమం ద్వారా ఆలయం, భక్తుల మధ్య మరింత అనుబంధం ఏర్పడి, ఆలయ ఆధ్యాత్మిక, సాంస్కృతిక విశేషాలు విస్తృతంగా వ్యాపించేలా చేస్తుందని ఈవో వెంకట్రావు చైర్మన్ నరసింహ మూర్తిలు వివరించారు.




## శ్రీ స్వామివారి 34 రోజుల హుండీ ఆదాయం రూ.2కోట్లు

**యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:**



యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనృసింహస్వామి వారి హుండీ ఆదాయాన్ని సోమవారం లెక్కించగా ఆలయ ఈవో వెంకట్రావు తెలిపారు. 34 రోజుల హుండీ మొత్తం నగదు 2,00,83,82500 రాగా, మిశ్రమ బంగారం 65500 గ్రాములు, మిశ్రమ వెండి 2 కిలోలు 800 గ్రాములు వచ్చినట్లు వివరించారు. విదేశీ కరెన్సీ విరాళం అమెరికా 540 డాలర్లు, ఇంగ్లాండ్ 95 పౌండ్లు, నేపాల్ 10 రూపాయలు, సౌదీ అరేబియా 6 రియాల్, ఒమన్ 401 రియాల్, మలేసియా40 రింగ్గిట్స్, యూరో 5 యూరోలు, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ 155, కెనడా 70 డాలర్, ఇరాక్ 250 దినార్ లు మొక్కు భక్తుల ద్వారా వచ్చినట్లు వివరించారు.

## పివైఎల్ రాష్ట్ర శిక్షణ తరగతులు విజయవంతం చేయాలి

**ఆలేరు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:**




కోదాడ పట్టణంలో ఈనెల 25,26 తేదీలలో జరగనున్న ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు మారుజోడు సిద్దేశ్వర పిలుపునిచ్చారు. సోమవారం ఆలేరు మండలం టంగుటూరు లో సిపిఐ(ఎంఎల్) న్యూడెమక్రసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు నిరుద్యోగ యువతకు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయడంలో విఫలమైందని తీవ్రంగా విమర్శించారు. వైద్యరంగంలో సమస్యలు అధికమై, పరిష్కారంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆవేదన వ్యక్తం చేశారు. యువతకు ఉపాధి అవకాశాలు లేకపోవడంతో గంజాయి, డ్రగ్స్, మత్తు పదార్థాలకు బానిసలవుతున్న దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. యువత భవిష్యత్తు రక్షించే బాధ్యత ప్రభుత్వానిదేనని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమర్, పివైఎల్ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీకాంత్, ఉపాధ్యక్షులు ఎలగందుల సిద్దులు, శికిలం వెంకటేష్, సహాయ కార్యదర్శి వడ్లకొండ నాగరాజు, జిల్లా నాయకులు చీర బోయిన బాలకృష్ణ, కుండే బీరయ్య దడిగే కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు లో వర్షం వస్తే చాలు నరకయాతన

**ఆలేరు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:**



వర్షం వస్తే చాలు ఆలేరులో నరకయాతన కనపడుతుంది, ఆలేరు మున్సిపల్ పరిధిలోని 8,9,10,11,12 వార్డుల ప్రజలకు వర్షం పడితే రాకపోకలు నరకయాతనగా మారుతున్నాయి, ఆలేరు ఫ్లై ఓవర్ కింద కేజేఎన్ గార్డెన్ పక్కన ఉన్న ఆర్ యు బి నుండి వచ్చే వర్షపు నీరు దాటికి తాత్కాలిక రోడ్డు కొట్టకపోవడంతో సమస్య తీవ్ర రూపం దాల్చింది. వర్షం కురిచినప్పుడు మెయిన్ రోడ్డుకు చేరుకోవాలంటే ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వెళ్లాల్సి వస్తుంది అని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం మోటార్ సైకిల్ కూడా సురక్షితంగా వెళ్లే పరిస్థితి లేకుండా పోవడంతో ఇబ్బందులు అధికమయ్యాయి. ఈ సమస్యపై ప్రజలు స్పందిస్తూ మున్సిపల్ కమిషనర్ ఇకనైనా చర్యలు తీసుకొని తాత్కాలిక రోడ్డు మరమ్మతులు చేసి మోటార్ సైకిల్ సహవాహనాలు రాకపోకలు అందుబాటులో తేవాలని ప్రజలు కోరుతున్నారు.

## కొలువుదీరిన నవరాత్రి ఉత్సవాల దుర్గామాతలు

**బాల త్రిపుర సుందరి అలంకారంలో భక్తులకు దర్శనం**

**రాజాపేట, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:**



శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక మంటపాల్లో అమ్మవారు కొలువదీరారు. ఈ సందర్భంగా అమ్మవారిని బాల త్రిపుర సుందరి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ప్రత్యేక పూజలు నిర్వహించగా భక్తుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు బాల త్రిపుర సుందరి అలంకార విశిష్టతను అర్చకులు తెలిపారు. రాజాపేట లోని జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహం సమీపంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నవరాత్రి ఉత్సవాల సందర్భంగా విగ్రహదాత కుమావత్ మనోహర్ నీతు దంపతులు పూజల్లో పాల్గొన్నారు. అమ్మవారికి ఇష్టమైన ప్రసాదం పంపిణీ చేశారు.

## సీసీ రోడ్డు వేసిన ప్రభుత్వ విప్ కు కృతజ్ఞతలు చెప్పిన సభ్యులు

**12వ, వార్షికోత్సవ చండీ హోమంలో పాల్గొనాలని బీర్లకు ఆహ్వానం**

**యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనృసింహస్వామి వారి చెంతన ఉన్నశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి నిత్యాన్న సత్ర సంఘం ఆధీనంలో ఉన్న లోటస్ టెంపుల్ కు సిసి రోడ్డు వేయించినందుకు సోమవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు సభ్యులు చేనేత శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు చెప్పారు. ఆలయ 12వ, వార్షికోత్సవానికి హాజరుకావాలని చండీ హోమంలో పాల్గొనాలని ఈ సందర్భంగా బీర్ల ఐలయ్యను కోరగా, పూజల్లో



పాల్గొంటానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బెజగం వెంకట నరసయ్య, కోశాధికారి బచ్చు చందేశ్వర్, ఉపాధ్యక్షులు బెజుగం శివకుమార్, యాదగిరి కొండపైన వర్తక సంఘం అధ్యక్షులు గడ్డమీది మాధవులు గౌడ్ తదితరులున్నారు.

## రోడ్డుపైన కూలిన చెట్టును తొలగించిన యువత

**రాజపేట, సెప్టెంబర్ 22, ప్రభాతవార:**

రాజపేట మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో సోమవారం సాయంత్రం ఈదురుగాలుల వర్షం వల్ల రోడ్డుపైన కూలిన చెట్టును యువత తొలగించి ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకున్నారు. వానరాశి సతీష్, బస్తం శివలింగం, కుమారులు, సతీష్, పవన్, మహేందర్, మహేష్, రాజులు కూలిన చెట్టును తొలగించి సేవ చేసిన వారిలో ఉన్నారు. వీరిని టిఆర్ఎస్ ఎస్సీ సెల్ జిల్లా నాయకులు ఎర్రగోకుల జస్వంత్ పలువురు గ్రామస్తులు అభినందించారు.

# మాదకద్రవ్యాల వల్ల యువత భవిష్యత్తు అంధకారం అవుతుంది

*సూర్యాపేట, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:*

ప్రభుత్వ టీచర్, గంజాయి నిర్మూలన అవగాహన సామాజిక కార్యకర్త ప్రభాకర్ డ్రగ్స్ నిర్మూలన పై అవగాహన కల్పించడానికి నిర్వహిస్తున్న బైక్ ర్యాలీ కార్యక్రమానికి జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఎస్పీ నర్సింహా జెండా ఊపి ప్రారంభించారు. జాగ్రత్తగా వాహనం నడుపుతూ గంజాయి నిర్మూలన పై ప్రజల్లో చైతన్యం కల్పించాలని ప్రమాదాలకు దూరంగాఉంటూ,ప్రయాణించాలని ఆకాంక్షి ంచారు. సెలవులను సద్వినియోగం చేసుకుని రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కల్పించడానికి ముందుకు వచ్చిన టీచర్ ప్రభాకర్ ను ఎస్పీ అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో గంజాయి డ్రగ్స్ అనేవి అత్యంత ప్రమాదకరంగా మారాయని యువత దీని బారిన పడి బంగారు భవిష్యత్తుని నాశనం చేసుకుంటున్నారని దేశయువశక్తి నిర్వీర్యం అవుతుందని అన్నారు. ఇలాంటి గాంజాయి డ్రగ్స్ లాంటివి మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండి బంగారు భవిష్యత్తుకి బాటలు వేసుకోవాలని ఉజ్వలమైన దృఢమైన భవిష్యత్తును నిర్మించుకోవాలని అన్నారు. ప్రతి పౌరుడు గంజాయి నిర్మూలన కోసం సామాజిక బాధ్యతగా ఉండాలని గంజాయి డ్రగ్స్ లాంటి పదార్థాల రవాణా వినియోగం సరఫరా మొదలగు వాటి గురించి పోలీసు వారికి డయల్ 100,ద్వారా సమాచారం అందించాలని లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. యువత విద్యార్థులు ఈ డ్రగ్స్ నిర్మూలనలో అంబాసిడర్స్ గా పని చేయాలని ఎవరైనా వీటికి



ప్రభావానికి లోనైన వారు ఉంటే వారి సమాచారాన్ని కూడా పోలీసులకు అందించాలని సూచించారు. యువకుల ప్రవర్తన నడవకడికపై తల్లిదండ్రులు పెద్దలు నిఘా ఉంచాలని వారు కొత్త అలవాట్లకు, కొత్త స్నేహితులకు అలవాటు అవుతున్నట్లే వారిలో మార్పుని గమనించి వారి ప్రవర్తనను మార్చడానికి కృషి చేయాలని అన్నారు. సామాజిక కార్యకర్త ప్రభుత్వ టీచర్ ప్రభాకర్ మాట్లాడుతూ గంజాయి నిర్మూలన కోసం తన వంతుబాధ్యతగా,పనిచేస్తున్నానని,రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కల్పించడానికి సద్వినియోగం చేసుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమం నందు అదనపు ఎస్పీలు రవీందర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, సూర్యాపేట డివిజన్ డిఎస్పి ప్రసన్నకుమార్, ర్ ఐ నారాయణ రాజు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, పోలీస్ సంఘం అధ్యక్షులు రామచందర్ గౌడ్, లు ఎం.అశోక్, సాయిరాం, కె.అశోక్, సిబ్బంది ఉన్నారు

## హోమ్ గార్డ్స్ సిబ్బంది సంక్షేమానికి చర్యలు

*సూర్యాపేట, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:*

జిల్లాలో పని చేస్తున్న హోమ్ గార్డుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని డి.జి.పి. కార్యాలయం నుండి వచ్చిన ఉలెన్ జాకెట్స్, రెయిన్ కోట్స్ ను జిల్లా ఎస్పీ కె.నరసింహ సోమవారం తనకార్యాలయంలో హోంగార్డ్ సిబ్బందికి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.జిల్లాలో విధులు నిర్వహిస్తున్న హోమ్ గార్డ్స్ పోలీసు శాఖలో అంతర్గత భాగమని, పోలీసులతో పాటే నిరంతరం తమ సేవలను అందిస్తున్నారని అన్నారు. వర్షాకాలంలో,చలికాలంలో హోమ్ గార్డ్స్ కి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సక్రమంగా విధులు నిర్వర్తించేందుకు ఉలెన్ జాకెట్స్ రెయిన్ కోట్స్,అందజేస్తున్నామని తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్లో పోలీసు సిబ్బందితో పాటు విధులు నిర్వహిస్తున్నారని, క్లిష్ట పరిస్థితులలో కూడా వివిధ బందోబస్తు విధుల్లో చాలా సమర్థవంతంగా విధులు



నిర్వహిస్తున్నారన్నారు. హోమ్ గార్డ్స్ అధికారులు, సిబ్బంది ఎవరికైన సమస్యలు ఉంటే నేరుగాతనని,సంప్రదించవచ్చుని, పోలీస్ శాఖ సిబ్బంది కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో హోంగార్డు రాష్ట్ర కమాండెంట్ వెంకటేశ్వర్లు, జిల్లా అదనపు ఎస్పీ లురవీందర్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, ఆర్ ఐ నారాయణ రాజు, ఆర్ స్ ఐ అశోక్ ,హోమ్ గార్డు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరోగ్య మహిళ శక్తివంతమైన కుటుంబ అభియాన్ కార్యక్రమం నిర్వహణ.

*నూతనకల్.. సెప్టెంబర్ 22 ప్రభాత వార్త..*

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళ శక్తివంతమైన కుటుంబం అభియాన్ కార్యక్రమం ను మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ లిఖిత్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా భాగస్వామ్యంతో మహిళలకు వైద్య ఆరోగ్య సేవలు అందించడం,ఆరోగ్య సేవలు సులభంగా అందేలా చేయడం, ఆరోగ్యకరమైన జీవనశైలి నిర్వహణ ముఖ్య ఉద్దేశం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యతో బాధపడుతున్న వారిని,ఈఎన్టి,నేత్ర,రక్తపోటు,మధుమేహం,దంత,నోటి, రొమ్ము,గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ పరీక్షలు,గర్భిణీ స్త్రీలకు, రక్త హీనత,టీబీ, ప్రత్యేక నిపుణులతో పరీక్షలు, మాతా శిశు సంరక్షణ,స్థానికంగా లభించే పౌష్టికాహార విషయాలను తెలియపరచడం కొరకే ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని,ఈ సేవలు ఆరోగ్య శాఖ,మాతా శిశు సంక్షేమ శాఖ ద్వారా లబ్ధిదారులకు అందే విధంగా చూడడం జరుగుతుందని తెలిపారు. తదుపరి స్పెషలిస్ట్ డాక్టర్ మానసవీణ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించినట్లు వారు తెలిపారు.జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారిణి పరిశీలన..మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారిని డాక్టర్ కోటిరత్నం ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న ఆరోగ్య మహిళ శక్తివంతమైన కుటుంబ అభియాన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న జనరల్ వార్డ్ రూమ్ లో స్లాబ్ క్రింది భాగం కూలిపోయిన ప్రదేశమును పరిశీలించారు.ఏ ఆర్ వి వ్యాక్సిన్ స్టాక్ గురించి ఫార్మసిస్టును అడిగి తెలుసుకున్నారు.వైద్య సిబ్బంది కచ్చితంగా సమయపాలన పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సామాజిక అరోగ్య అధికారి చరణ్ నాయక్,సూపర్ వైజర్ చిన్ని, శైలజ,ఉషారాణి,పుష్ప, సీతారామ్ రెడ్డి,ఆనంద్ గౌడ్, నాగేష్,సిబ్బంది,ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముల సురేష్ రావు

*పెన్ పహాడ్, సెప్టెంబర్ 22( ప్రభాతవార్త )*

కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులపై, నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తూముల సురేష్ రావు అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణ రెడ్డిని ఏకవచనంతో సంబోధిస్తూ అమర్యాదగా మాట్లాడటం సమంజసం కాదని. మా నాయకుడు రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి రెండుసార్ల మంత్రి మూడుసార్లు ఎమ్మెల్యేగా ప్రజల ఆశీర్వాదంతో గెలిచిన వ్యక్తి అని. మీ నాయకుడు ఎలా గెలిచాడు అందరికి తెలుసని నైతికంగా మా నాయకుడిదే గెలుపు అని వారన్నారు. రెండుసార్లు మంత్రిగా చేసిన, మూడుసార్లు ఎమ్మెల్యేగా చేసిన మా నాయకుడి ఆస్తులు తరిగిపోతే , మీ నాయకుడి ఆస్తులు పెరిగిపోయాయని వారన్నారు. దోస పహాడ్ లోని జంగం బడిగా కాలనీకి మీ నాయకుని పేరు తో నామకరణం చేసి బోర్డు పెట్టారు కదా అక్కడ ఎన్ని ఇల్లులు ఇచ్చారో చెప్పాలని వారు ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అదే జంగం బడిగా కాలనీకి 30 ఇందిరమ్మ ఇల్లులు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ దే అని ఆయన అన్నారు. అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ అక్రమ కేసులు పెట్టింది మీరు అని దోస పహాడ్ గ్రామానికి చెందిన శ్రీనివాస్ రెడ్డి, సిద్దు, వెంకట్ రెడ్డి లపై మీరు కదా అక్రమ కేసులు పెట్టింది. సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు చేశారని కదా మీరు కదా అక్రమ కేసులు పెట్టింది అని వారన్నారు. ఇప్పటివరకు మండలంలో 670 ఇందిరమ్మ ఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చింది. రెండో విడతలో 1600 ఇల్లులు రాబోతున్నాయి. ఈ పది సంవత్సరాల కాలంలో ఎన్ని ఇల్లులు ఇచ్చారు చెప్పాలని వారు అన్నారు. రాబోయే స్థానిక సంస్థలలో కాంగ్రెస్ పార్టీ అన్ని స్థానాలను కైవసం చేసుకుంటుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ ఆర్తి కేశయ్య, దామోదర్ రెడ్డి, పిన్నమనేని కోటేశ్వరరావు, శివ నాయక్,ప్రవీణ్ రెడ్డి, శ్రావణ్ రెడ్డి, కొండేటి బిక్షం రెడ్డి, సద్దాల నగేష్, సందీప్ రాథోడ్, సయ్యద్, కొములయ్య, సైదులు, జమానాయక్, కే వెంకన్న, జానీ మియా, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# సూర్యాపేట వార్త



## ఫ్లైఓవర్ నిర్మాణం చేయవద్దని ఇంటి యజమానులు ఎక్స్ రోడ్లో రాస్తారోకో ధర్నా.

*తిరుమలగిరి సెప్టెంబర్ 22 ప్రభాతవార్త.*

తిరుమలగిరి ఎక్స్ రోడ్ సమీపంలో ఫైవ్ ఓవర్ నిర్మాణం చేయవద్దని తిరుమలగిరి ఎక్స్ రోడ్లో గృహాలు ఉన్న యజమానులు తెలంగాణ చౌరస్తా వద్ద రాష్ట్ర రోడ్డు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా ఇంటి యజమానులు మాట్లాడుతూ ఇప్పుడిప్పుడే దిన దిన అభివృద్ధి చెందుతున్న తిరుమలగిరికి ఫ్లైఓవర్ నిర్మాణం చేయవద్దని వారన్నారు ఫ్లైఓవర్ నిర్మాణం చేయడం వల్ల ఇక్కడ అభివృద్ధి అవుతుందన్నారు దీనికి మాకు సహకరించి ర్మానాన్ని ఆపాలని వారు కోరారు ఫ్లైఓవర్ వద్దు రోడే ముద్దు అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు ఇప్పటికీ చాలాసార్లు రాస్తారోకులు చేస్తున్నప్పటికీ అధికారులు కాంట్రాక్టర్ వాళ్ళు పట్టించుకోకపోవడం బాధాకరమని ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ఫ్లై ఓవర్ నిర్మాణాన్ని ఆపు చేయాలని వారు కోరారు ఈ ధర్నా రాస్తారో పాల్గొన్న వారు కొమినేని సతీష్ కుమార్ గిలగత్తుల కృష్ణ గౌడ్ రచ్చ రమేష్ శ్రీహరి అక్కల నరేష్ వై నాని శీను కందుకూరి ప్రవీణ్ కృష్ణ వై భాస్కర్ దిలీప్ సుధాకర్ తిరుమలగిరి ఎక్స్ రోడ్ యజమానులు తదితరులు పాల్గొన్నారు

## ప్రారంభమైన దేవి శరన్నవరాత్రోత్సవాలు

*.నూతనకల్.. సెప్టెంబర్ 22 ప్రభాతవార్త.*

.మండల కేంద్రంలోని శ్రీమాతా ఫ్రెండ్స్ యూత్ తో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో శ్రీ శ్రీ దేవి శరన్నవరాత్రోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు అమ్మవారిని మండపం వద్ద ప్రతిష్టించేందుకు ఊరేగింపుగా భజనలు చేస్తూ, ఉయ్యాలలు ఊగుతూ, కోలాటాలు,నృత్యాలు చేస్తూ తీసుకువచ్చి భక్తిశ్రద్ధలతో అమ్మవారిని ప్రతిష్టించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు.అమ్మవారు నవరాత్రులలో మొదటిరోజు బాల త్రిపుర సుందరి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ఉత్సవ కమిటీ సభ్యులు, యువజన సంఘాల నాయకులు, గ్రామ పెద్దలు, భక్తప్రజలు తదితరులు పాల్గొన్నారు

## జయ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

*సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త*



:జిల్లా కేంద్రంలోని జయ పాఠశాలలో సోమవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు వివిధ రకాల పువ్వులతో బతుకమ్మలను అలంకరి ంచారు. సంప్రదాయ దుస్తులను ధరించిన చిన్నారులు తమ తోటి మిత్రులతో కలిసి బతుకమ్మ పాటలను పాడుతూ నృత్యం చేశారు.వేడుకల అనంతరం బతుకమ్మలను పాఠశాల సమీపంలోని సద్దుల చెరువులో వదిలారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ మాట్లాడుతూతెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని అన్నారు.బతుకమ్మ పండుగ గొప్పతనం, ప్రాధాన్యత విద్యార్థులకు తెలిసేలా బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు బింగి జ్యోతి, జెల్లా పద్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా కొలిపాక సాయి కుమార్

*నాగారం సెప్టెంబర్ 22 ప్రభాత వార్త.*



నాగారం మండల కేంద్రానికి చెందిన కొలిపాక సాయికుమార్ ని మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామిల్ నియమిస్తూ నియామక పత్రాన్ని సాయి కుమార్ కు సోమవారం అందజేశారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ సాయికుమార్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన నియోజకవర్గ శాసనసభ్యులు మందులు సామెల్ గారికి కృతజ్ఞతలు తెలిపారు పార్టీ కోసం తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు

# వైన్స్ షాపులలో గౌడ గీత కార్మికులకు 25 శాతం కేటాయించి సొసైటీలకు అప్పగించాలి

**రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఎక్స్ గ్రేషియా లకు నిధులు విడుదల చేసి బాధిత కుటుంబాలకు అందించాలి**

**కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోలగాని జయరాములు**

**రాజాపేట,సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రంలో శాసనసభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో గౌడ గీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోలగాని జయ రాములు అన్నారు.సోమవారం రాజపేట పట్టణంలోని ఎన్.కే ఫంక్షన్ హాల్ లో కె.జి.కే.ఎస్ సంఘం మండల అధ్యక్షులు పాండవుల లక్ష్మణ్ గౌడ్ అధ్యక్షతన కల్లుగీత కార్మిక సంఘం మండల ఆరవ మహాసభ జరుగగా ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా హాజరైన జయరాములు మాట్లాడారు.ఈ మహాసభకు హాజరైన జిల్లా అధ్యక్షులు రాగీర్ కృష్ణయ్య, మాట్లాడారు. ఈ మహాసభలో రాజపేట మాజీ ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్.. కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు నేమిలె మహేందర్ గౌడ్. జిల్లా ఉపాధ్యక్షులు దూపటి వెంకటేష్. మండల గౌరవ అధ్యక్షులు గోపగాని యాదగిరి గౌడ్. మండల అధ్యక్షులు పాండవుల లక్ష్మణ్ గౌడ్. మండల



ప్రధాన కార్యదర్శి బత్తిని సత్యనారాయణ గౌడ్. మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిల్వర్ బాల్ రాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**రాజపేట మండల కమిటీ ఎన్నిక:** రాజపేట మండల కల్లుగీత కార్మిక సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా గోపగాని యాదగిరి, మండల అధ్యక్షులు పాండవుల లక్ష్మణ్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి బత్తిని సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా భీమ గాని గోపాల్, గుండగోని శీను, దొంకేన పాండు, జెల్ల రమేష్, సహాయ కార్యదర్శిలు రంగ నరేష్, బొమ్మగాని నర్సింహులు, నీళ నగేష్ నంగునూరు వెంకటేష్, కోశాధికారి తండి రాజు,బూరుగు శ్రీను, కొక్కొండ సిద్దులు, సోషల్ మీడియా ఇన్చార్జ్ గడ్డం కపిల్ లను ఎన్నుకున్నారు.

## అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం

**తుర్కపల్లి ,సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:**

ముందస్తు అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఖండిస్తున్నట్లు ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర నాయకుడు భూక్య మోహన్ నాయక్ అన్నారు. సోమవారం లంబాడి హక్కుల పోరాట సమితి నాయకుల ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి ఇంటి ముందు నిరసన కార్యక్రమం తెలపడానికి వెళ్లకుండా ముందస్తు అరెస్టు చేసి తుర్కపల్లి పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి ఇంటి ముందు నిరసన తెలిపి వినతి పత్రం సమర్పించేందుకు వెళ్లకుండా ముందస్తు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. గిరిజన తెగల మధ్య చిచ్చు పెడుతూ ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగించాలని మోసపూరిత కుట్ర పన్నుతున్న కాంగ్రెస్ నాయకులు సోయం బాబురావు ,తెల్ల వెంకటరావు లను కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని కోరారు.



అరెస్ట్ అయిన వారిలో జిల్లా యూత్ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ రమేష్ నాయక్, గుగులోతు నరేందర్ నాయక్, మండల అధ్యక్షుడు మాలోతు రమేష్ నాయక్ ,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లావూరి తిరుపతి నాయక్, ప్రధాన కార్యదర్శి లావూరి చిన్న నాయక్ ,బానోతు శ్రీకాంత్, నవీన్, రావూరి సుమన్, భూక్య శ్రీకాంత్ ,మాలోతు రాజేష్, భూక్య కృష్ణ ,మహేందర్ ఉన్నారు.

## కోయ,గోండు జాతులను ఎస్టీ జాబితా నుండి వెంటనే తొలగించాలి

**గిరిజన హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు నగేష్ రాథోడ్**

**హుజూర్‌నగర్ క్రైమ్ ,సెప్టెంబర్ 22 ,ప్రభాతవార్త :**

గిరిజనుల హక్కుల కోసం పోరాడుతున్న వారిని అక్రమంగా అదుపులోకి తీసుకోవటం అప్రజాస్వామిక విధానం అని గిరిజన హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు నగేష్‌రాథోడ్ అన్నారు . తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన హక్కుల పోరాట సమితి ఇచ్చిన పిలుపు మేరకు కోయ గోండు నాయకులైన సోయం బాపురావు,తెల్లం వెంకట్రావు ల ఇండ్ల ముట్టడికి వెలుతున్న స్థానిక గిరిజనులను సోమవారం ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లలలో నిర్బంధించడం ప్రజా స్వామ్యంలో గొడ్డలి పెట్టు అని అన్నారు .ఈ నెల 26 న రాష్ట్ర స్థాయి లో చలో హుజూర్ నగర్ లంబాడి ల ఆత్మ గౌరవ ర్యాలీని 20 వేల మందితో చేపట్టాబోతున్నామని జాతుల మధ్య



విద్వేషాలు రెచ్చగొడుతున్న వారిని ఏ పార్టీ లో ఉన్న ఆ పార్టీ లు వెంటనే సస్పెండ్ చేయాలని ఈ రోజు గిరిజన హక్కుల పోరాట సమితి నాయకులు డిమాండ్ చేశారు .పోలీసులు అరెస్తు చేసిన వారిలో ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు నాయక్, గిరిజన హక్కుల పోరాట సమితి సూర్యాపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్యా నాగు నాయక్, రాజు నాయక్, తదితరులు ఉన్నారు.

## రోడ్డుపైన కూలిన చెట్టును తొలగించిన యువత

**రాజపేట, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:**



రాజపేట మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో సోమవారం సాయంత్రం ఈదురుగాలుల వర్షం వల్ల రోడ్డుపైన కూలిన చెట్టును యువత తొలగించి ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకున్నారు. వానరాశి సతీష్, బస్టం శివలింగం, కుమారులు, సతీష్, పవన్, మహేంద ర్, మహేష్, రాజులు కూలిన చెట్టును తొలగించి సేవ చేసిన వారిలో ఉన్నారు. వీరిని టిఆర్ఎస్ ఎస్సీ సెల్ జిల్లా నాయకులు ఎర్రగోకుల జస్వంత్ పలువురు గ్రామస్తులు అభినందించారు.

## ఇళ్లలోకి చేరిన వర్షపు నీరు

**రాజాపేట, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:**



రాజపేట మండల కేంద్రంలో వర్షపునీరు ఇళ్లలోకి చేరి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. గత కొంతకాలం నుండి ప్రత్యేక అధికారి ఆవుల కిషన్,పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నప్పటికీ పట్టించుకోకపోవడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. సోమవారం కురిసిన వర్షానికి వరద నీరు ఇళ్లలోకి చేరడంతో ప్రజలు బిక్కుబిక్కుమంటూ కాలం గడిపారు.ఇంట్లోనే పలు వస్తువులు తడిసి పోవడంతో నష్టపోయినట్లు బాధితులు చెప్పారు. డ్రైనేజీ వ్యవస్థ వర్షపు నీరు సాఫీగా వెళ్లేందుకు చేసిన విన్నపాల పట్ల నిర్లక్ష్యం వహించడంతో ప్రమాదం జరిగిందని ప్రజలు చెబుతున్నారు. వర్షపు నీటి నిల్వతో తడిసిన గోడల వల్ల ఏం ప్రమాదం జరుగుతుందో నేమోనని ప్రజలు భయపడుతున్నారు.

## రోడ్డుపక్క నీటి గుంటలో బతుకమ్మల నిమజ్జనం

**రాజాపేట, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:**



రాజపేట మండలం చల్లూరు గ్రామంలోని ఓ కాలనీవాసులు బతుకమ్మలను రోడ్డుపక్క నీటి గుంటలో నిమజ్జనం చేసిన సంఘటనపై సోషల్ మీడియాలో మండలంలో చర్చ జరుగుతుంది. మొదటిరోజు ఎంగిలిపూల బతుకమ్మ ఆడిన తర్వాత కాలనీవాసులు సమీపంలోని కుంటలో నిమజ్జనం చేయాల్సి ఉండగా వర్షం కారణంగానో, పట్టా భూమిలో కుంట ఉందంటూ ఫెన్సింగ్ వేసిన కారణం వల్లనో, చెరువుల్లో నీరు లేని కారణంగానో, సమీప ట్యాంకు కింద సంపులో ప్రత్యేక అధికారి పంచాయతీ కార్యదర్శి ఎం పి ఓ ఎంపీడీవోలు బాధ్యతగా నీరు నింపకపోవడం వల్లనో ఈ పరిస్థితి నెలకొందని గ్రామస్తులు పలు రకాలుగా చర్చిస్తున్నారు. ఈ విషయంపై మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు స్పందించారు. సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోలేదు.

## స్మశాన వాటిక స్థలం కాపాడాలి

***హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త :***



మున్సిపాలిటీ పరిధిలో 8 9 వార్డుల పరిధిలో ఉన్న గోవిందపురం లోని స్మశాన వాటిక స్థలం కాపాడాలని పలువురు సోమవారం ఆర్డీ ఓ వి శ్రీనివాసులకు, కమి షనర్ కే శ్రీనివాస్ రెడ్డిల కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ 40 సంవత్స రాలుగా గోవిందపురం కు చెందిన వివిధ సామాజిక వర్గాలకు చెందిన ఈ స్మశా న వాటికను కొంతమంది కబ్జా చేసి స్మశాన వాటికను లేకుండా చేసేందుకు ప్రయ త్నిస్తున్నారని ఆరోపించా రు. ఈ విషయం లో అధికా రులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి సర్వే నిర్వ హించి స్మశాన వాటికకు హద్దులు ఏర్పాటు చేయా లని కోరారు.ఈ కార్యక్రమం లో హుజూర్నగర్ పిఏసిఎస్ డైరెక్టర్ రాయల వెంకటేశ్వ ర్లు, ఉండేటి రాజా, బొల్లేదు ధనమ్మ, పాశం కోటమ్మ దేవిశెట్టి వేణు, పాలపాటి నరసింహారావు, ధనుంజ య, దాసరి రాములు పాలపాటి నరేష్, కంకనాల పుల్లయ్య, గొట్టిముక్కుల రాములు, ఊదరి పార్ధు గొర్రె వీరబాబు ఇట్టి మల్ల రవి, నాగయ్య, శిరంశెట్టి గోపి, భూక్య వెంకట్ తుమ్మ కొమ్మ అరుణ్, బండి క్రాంతి, సదాశివ దగ్గుపాటి మహర్ష, కలమ్మ రెంటాల కోటి తదితరులు పాల్గొన్నారు

## మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలి

***మేళ్లచెరువు సెప్టెంబర్ 22 ప్రభాతవార్త***



సిమెంట్ పరిశ్రమల్లో మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని జిల్లా పరిశ్రమల జనరల్ మేనేజర్ సీతారాం అన్నారు, ఆయన సోమవారం స్థానిక మై హోమ్ ఇండస్ట్రీస్ ,మహా సిమెంట్ పరిశ్రమలలో ఆయన మొక్కలు నాటిన సందర్భంగా మాట్లాడుతూ సిమెంటు పరిశ్రమల ప్రాంతాల్లో భారీ సంఖ్యలో మొక్కలు నాటి వాటిని సంరక్షించి కాలుష్యాన్ని నివారించాలని సూచించారు, ఈ కార్యక్రమంలో అధికారులు నందన్ శ్రీనివాసరావు ఉత్తం సింగ్ శ్రీరాం అన్ని విభాగాల అధికారులు ఉద్యోగులు కార్మికులు పాల్గొన్నారు

## ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను జిల్లా అధికారులు వేగవంతంగా పరిష్కరించాలి

*సూర్యాపేట, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:*

ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను జిల్లా అధికారులు వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. సోమవారం ఆయన కలెక్టరెట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ కే. సీతారామారావు తో కలిసి ప్రజవాణి లో పాల్గొని ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు ప్రజావాణి ఫిర్యాదులు పెండింగ్లో ఉన్నా వాటిపై దృష్టి సారించి తక్షణం పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. నేడు నిర్వహించిన ప్రజవాణి లో భూములకు సంబంధించి 23 ఫిర్యాదులు, డి పి ఓ కి 7, మున్సిపల్ కమిషనర్ లకి 5, ఎంప్లాయిమెంట్ అధికారికి 5, ఎంపీడీవోలకు 4 , ఇతర అధికారులకు17ఫిర్యాదులు ,మొత్తం 61 ఫిర్యాదులు వచ్చాయని వీటన్నింటిని సంబంధిత శాఖల అధికారులకు పంపడం జరిగిందని, జాగ్రత్తగా అన్నిటిని పరిశీలించి ఆలస్యం చేయకుండా వేగంగా పరిష్కరించెందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆర్డీఓ వేణుమాధవ్, డి ఎం హెచ్ ఓ చంద్రశేఖర్, డి సి ఓ పద్మ, సంక్షేమ అధికారులు దయానంద రాణి, శంకర్, శ్రీనివాస్, నరసింహారావు , పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, సూపర్టీడెంట్లు, అధికారులు, సిబ్బంది తదితరులు ప్రజావాణి కార్యక్రమానికి హాజరుయ్యారు.

## గంజాయి, డ్రగ్స్ ప్రమాదాలపై అవగాహన కల్పించిన ఉపాధ్యాయుడు

*, మోతె.. సెప్టెంబర్ 22 ప్రభాతవార్త.*



.రాష్ట్రవ్యాప్త జనచైతన్య బైక్ యాత్రలో భాగంగా సోమవారం మండల కేంద్రంలో గోరంట్ల గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాచకొండ ప్రభాకర్ ప్రజలకు గంజాయి, డ్రగ్స్ వలన కలిగే దుష్పరిణామాలను వివరించారు. డ్రగ్స్ వాడకంతో వ్యక్తిగత జీవితం, కుటుంబం, సమాజం నష్టపోతుందని గుర్తుచేస్తూ, యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. గంజాయి, డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని కోరారు. ఈ అవగాహన కార్యక్రమంలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పంట మార్పిడితో అధిక దిగుబడులు

*ఆత్మకూరు ఎస్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త*

పంట మార్పిడితో అధిక దిగుబడులు సాధించవచ్చునని కెవికె గడ్డిపల్లి శాస్త్రవేత్తలు డి నరేష్ ఏ కిరణ్ లు అన్నారు. సోమవారం మండల పరిధిలోని తుమ్మల పెన్ పహాడ్ గ్రామంలో పంట మార్పిడి జిగురు అట్టలు వేప నూనె సోలార్ దీపం ఎరల ఆవశ్యకతపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు ఒకే రకమైన పంట వేయడం వల్ల దిగుబడులు తగ్గడంతో పాటు చీడపీడలు ఎక్కువ అవుతాయని, పంట మార్పిడితో దిగుబడులు పెరిగి పెట్టుబడులు తగ్గుతాయి అన్నారు. చిన్నపాటి యాజమాన్య పద్ధతులతో చీడపీడలను నివారించుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు వెంకట్ రెడ్డి చంద్రయ్య , వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మలిదశ ఉద్యమ కెరటం దిర్శనపు కృష్ణమూర్తి గారికి ఉద్యమ విప్లవ జోహార్లు.

*జాజిరెడ్డిగూడెం సెప్టెంబర్ 22(ప్రభాతవార్త)*

జాజిరెడ్డిగూడెం అర్వపల్లి గ్రామంలో కష్టాన్ని నమ్ముకొని చికెన్ షాప్ వ్యాప్నార చేసుకొంటు గత కొంత కాలంగా ప్రజలకునోట్లో నాలుకగా ఉంటూ తెలంగాణ మలి దశ ఉద్యమ నిప్పు రవ్వ కోళ్ల కృష్ణమూర్తి అలియస్ దిరశనపు క్రిష్ణమూర్తి బాల్యంలోకాసర్ల పహాడ్ గ్రామంలో నిరుపేద కమ్యూనిస్టు కుటుంబంలో జన్మించినారు. వీరి కుటుంబ నేపథ్యమంతా కమ్యూనిస్టు భావజాలమే. వీరి చిన్నప్పుడే తల్లిదండ్రులను కోల్పోయారు... అయినప్పటికీ మొక్కవోని ధైర్యంతో ఆనాటి పటేల్ పట్వారి వ్యవస్థను అంతమొందించాలని ఉద్యమాలు జరిగేటప్పుడు అట్టి ఉద్యమానికి బాసటగా నిలిచి ఉద్యమంలో పాల్గొన్నాడు. కాసర్లపాడు గ్రామంలో దిశి (లీలి) న్యూ డెమోక్రసీ పార్టీలో చురుకైన పాత్ర పోషించి జన్ను సార్ గారికి అంజయ్య సార్ గారికి తోడుగా నిలిచాడు. 2009 లో తెలంగాణ మలిదశ ఉద్యమం జరిగేటప్పుడు అర్వపల్లి లో తెలుగుదేశం ప్రాబల్యం ఉన్నప్పుడు మొట్టమొదట ధైర్యంగా గిళిళీ తెలంగాణ జెండా నెత్తిన మొదటి వ్యక్తి. మలిదశ ఉద్యమంలో మిలియన్ మార్చ్ సాగర హారంలో పాల్గొని పోలీసులచే లాఠీ దెబ్బలు తిన్నాడు. తదనంతర పరిణామాల్లో గౌరవ తుంగతుర్తి ఎమ్మెల్యే గారు మందుల సామెల్ గారికి ముఖ్య అనుచరుడుగా కొనసాగుతున్నాడు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించడం ఎంతో బాధాకరం. నీవు లేని లోటు పూడ్చ లేనిది. నీ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ మీ కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రగాఢ సానుభూతిని తెలియజేయుచున్నాము. అంతిమ యాత్రలో బి ఆర్ యస్ జిల్లా నాయకులు ధావుల వీరప్రసాద్ యాదవ్ మండల పార్టీ అధ్యక్షులు గుండాగోని సోమేశ్ గౌడ్ కాంగ్రెస్ యువజన పార్టీ ఉపాధ్యక్షులు వేల్పుల రమేష్ ముదిరాజ్ మాజీ ఎంపీటీసీ కనుకు శ్రీను మాజీ సర్పంచ్ బి రామలింగయ్య యూత్ కాంగ్రెస్ నాయకులు సాయిని మనోహర్ ముదిరాజ్ కోటిప్రసాద్ రవీందర్ నాయక్ పూల మాలలతో నివాళులు అర్పించారు.

## తిరుమలగిరి శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

*తిరుమలగిరి సెప్టెంబర్ 22 ప్రభాతవార్త.*

తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలో పాత గ్రామం మరియు తెలంగాణ చౌరస్తాలో దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలను నిర్వహిస్తున్నారు ఇందులో భాగంగా అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న శ్రీ దుర్గా నవరాత్రి సోమవారం అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మరియు కలశ స్థాపన కార్యక్రమం నిర్వహించారు అత్యంత వైభవంగా విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు అమ్మవారు మొదటి రోజు శ్రీ బాల త్రిపుర సుందరి దేవిగా ప్రజలకు దర్శనము ఇయ్యనున్నారు. ఈ కార్యక్రమంలో సంకపల్లి రఘునందన్ రెడ్డి నరత్తమ రెడ్డి సామాంజనేయులు రవీందర్ వై నరేష్ రాపాక సోమేష్ తిరుమలగిరి పుర ప్రముఖులు పెద్దలు వ్యాపారవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

## టి ఆర్ పి ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్ కు ఘన స్వాగతం

*సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:*



రాజ్యాధికార పార్టీ ప్రధాన కార్యదర్శిగా వట్టే జానయ్య యాదవ్ ను ప్రకటించిన తర్వాత మొదటిసారిగా తన సొంత నియోజకవర్గమైన సూర్యాపేట జిల్లా కేంద్రానికి వస్తున్న సందర్భంగా బీసీ, ఎస్టీ, మైనార్టీ కులాల బహుజనులు పెద్ద ఎత్తున సోమవారం ఘన స్వాగతం పలికారు. హైదరాబాదు నుంచి నేరుగా గాంధీనగర్ లో ఉన్నటువంటి పెద్దమ్మ తల్లి గుడికి వెళ్లి అక్కడ పూజలు నిర్వహించుకుని ఎన్టీఆర్ పార్కు నుండి కొత్త బస్టాండ్ వద్దకు పెద్ద ఎత్తున బోనాలు డబ్బులతో ర్యాలీ నిర్వహించి కొత్త బస్టాండ్ వద్ద ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సగానికి పైగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు గత 70 సంవత్సరాలుగా వెనకబడితే ప్రత్యేక తెలంగాణలో బతుకులు బాగుపడతాయనీ ఎంతోమంది ఆత్మబలి దానాలు చేసుకొని ప్రత్యేక తెలంగాణ సాధించి దొర చేతికి అప్పగిస్తే ధనిక రాష్ట్రాన్ని దరిద్ర రాష్ట్రంగా మార్చిండు బీసీలకు ప్రత్యేక పార్టీ వస్తేనే బతుకులు బాగుపడతాయని ప్రశ్నించే తీన్మార్ మల్లన్న పై వందల కేసులు పెట్టినా భయపడకుండా నేడు తెలంగాణ రాజ్యాధికార పార్టీని స్థాపించాని అన్నారు. మనమంతా ఆలోచన చేయాలని కోరారు. 95!! ఉన్న బీసీలు వేస్తున్నది మన ఓట్లు అనేది ఆలోచించాలి.. ఈ కార్యక్రమంలో టి ఆర్ పి నాయకులు మాజీ కౌన్సిలర్ అన్నెపర్తి రాజేష్, కుంభం నాగరాజు, పిల్లలమర్రి మాజీ సర్పంచ్ లింగస్వామి గౌడ్, కుంభ వెంకన్న, వల్లాల సైదులు, సుంకరబోయిన రాజు, బై కాని శ్రీశైలం, చాంద్ పాషా, వట్టే రేణుక, ఆవుల అంజయ్య యాదవ్, మీర్ అక్బర్, తదితరులు పాల్గొన్నారు

## మహిళలకు అవగాహన కల్పిస్తున్న సీడీపీఓ చంద్రకళ

*మాడుగులపల్లి, సెప్టెంబర్ 22ప్రభాత వార్త*

పోషణ మాసంలో భాగంగా, మండల కేంద్రంలోమండల మహిళా సమాఖ్య కార్యాయంలో, సీడీపీఓ చంద్రకఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మహిళలు, భాలింతలు, గర్భిణీలు, కిషోర బాలికలు, వయసును బట్టి, ఎత్తును బట్టి వారు తీసుకోవలసిన ఆహారం, పాటించాల్సిన ఆరోగ్య నియమాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమం లో ఏపీఎం మధుసూదన్, అంగన్వాడీ సూపర్వైజర్ లక్ష్మి ్మ నాగమణి, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పరీక్షలు

*తిరుమలగిరి సెప్టెంబర్ 22 ప్రభాతవార్త.*



తిరుమలగిరి లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం నాడు ఉచిత కంటి వైద్య క్యాంప్ నిర్వహించారు లయన్స్ క్లబ్ తిరుమలగిరి వారు జానకిపురం గ్రామం లో సుమారుగా 150 మంది కి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి కళ్ల అద్దాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ డా. గుండాల మురళీధర్, క్లబ్ సెక్రటరీ లయన్ డా. డి. రమేష్ నాయక్, లయన్ ఇమ్మడి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## వెలిశాల ముత్యాలమ్మ చెరువులో చాప పిల్లలు పంపిణీ

*తిరుమలగిరి సెప్టెంబర్ 22 ప్రభాతవార్త*



తిరుమలగిరి మండలంలోని వెలిశాల గ్రామం లో ముత్యాలమ్మ చెరువులో మొగిలి రాజు ఆధ్వర్యంలోచాప పిల్లలను పోస్తున్న సందర్భంగా మత్స్య సొసైటీ సభ్యులు ఐలబోయిన కృష్ణ మొగిలి సోమయ్య, మొగిలి ప్రసాద్, మొగిలి ప్రవీణ్ గ్రామ పెద్దలు సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పేరటి సోమిరెడ్డి మరి వీరారెడ్డి విజయ గోపాల్ రెడ్డి సంకపల్లి వెంకటరెడ్డి పొన్నం వెంకన్న దుప్పటి వెంకన్న సట్టు శంకర్ తిరుమలగిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు కుంభం సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులుగా సంకేపల్లి విఠల్ రెడ్డి. కార్యదర్శిగా బన్వరి నర్సయ్య ఎన్నిక.

*తిరుమలగిరి సెప్టెంబర్ 22 ప్రభాతవార్త.*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం తిరుమలగిరి మండల శాఖ అధ్యక్షులుగా సంకేపల్లి విఠల్ రెడ్డి, కార్యదర్శిగా బన్వరి నర్సయ్య, కోశాధికారిగా చిత్తలూరి పుల్లయ్య, అసోషియేట్ అధ్యక్షులుగా చెట్టిపల్లి మల్లయ్య, ఉపాధ్యక్షులుగా సంకేపల్లి సత్తిరెడ్డి, మహిళా ఉపాధ్యక్షురాలుగా ఉప్పల పద్మమ్మ, జాయింట్ సెక్రెటరీగా కూటికంటి కొమిరెల్లి , ఆర్గనైజింగ్ సెక్రెటరీగా కున్సోతు రాములు, పబ్లిసిటీ సెక్రెటరీగా కేసిడి రామిరెడ్డి , జిల్లా కౌన్సిలర్లుగా కందుకూరి కృష్ణమాచారి, విశాఖ విద్యాసాగర్ రెడ్డి, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం తిరుమలగిరి పట్టణ కేంద్రంలోని పెన్షనర్స్ భవన్ లో జరిగిన సర్వసభ్య సమావేశంలో 202528 కాలానికి కార్యవర్గం ఎన్నిక రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య, జిల్లా ఎన్నికల అధికారి నాగిరెడ్డి సుదర్శన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీ ్మకాంతరెడ్డి సమక్షంలో జరిగినది. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు విఠల్ రెడ్డి, నర్సయ్య మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన రాష్ట్ర, జిల్లా నాయకులు మరియు మండల శాఖ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. వారు మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని, సామాజిక సేవా కార్యక్రమాలు, హెల్త్ క్యాంపులు, చిన్న చిన్న టూర్లు వనభోజనాలు, సామూహిక జన్మదినాలు నిర్వహిస్తామని వారు తెలిపారు.

## కాంగ్రెస్ నేత వీరారెడ్డి బీజేపీలో చేరిక

*మోతె.. సెప్టెంబర్ 22 ప్రభాతవార్త*

..మండలంలోని మామిల్లగూడెం గ్రామానికి చెందిన మాజీ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ గడ్డికొప్పుల వీరారెడ్డి బీజేపీలో చేరారు. హైదరాబాద్‌లోని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు, జిల్లా



అధ్యక్షురాలు చెల్లా శ్రీలత రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఆయన కాషాయ కండువా కప్పుకున్నారు. ఈ చేరిక స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

## ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ

**రెండు జనరల్ స్థానాలకు ఐదుగురు**

*..భువనగిరి, సెప్టెంబర్ 22 ప్రభాత వార్త:*

నార్ముల్ మదర్ డెయిరీ లో మూడు పాలకవర్గ స్థానాల ఎన్నికలకు సంబంధించి సోమవారం నామినేషన్ల ఉప సంహరణ ప్రక్రియ ముగిసింది. రెండు జనరల్ స్థానాలకు సంబంధించి పరిశీలన అనంతరం మిగిలిన 11 మందిలో ఆరుగురు తమ నామినేషన్లను ఉపసంహరించుకోగా ఐదుగురు బరిలో మిగిలారు. ఒక జనరల్ మహిళా స్థానానికి సంబంధించి పరిశీలన అనంతరం మిగిలిన ఐదుగురిలో ఒకరు తన నామినేషన్ ను ఉప సంహరించుకొగా నలుగురు బరిలో మిగిలినట్లు ఎన్నికల అధికారి వెంకట్ రెడ్డి తెలిపారు. ఈనెల 27న, హయత్ నగర్ లోని ఎస్.వి కన్వెన్షన్ లో ఉదయం 8 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఎన్నికలు నిర్వహించబడుతాయని, భోజన విరామ అనంతరం లెక్కింపు ఫలితాల విడుదల ఉంటాయని ఆయన ఉంటాయనితెలిపారు. అభ్యర్థులకు ఎన్నికల గుర్తులను కూడా కేటాయించారు.ఫలించని ఏకగ్రీవ యత్నం......ఎన్నికను ఏకగ్రీవం చేసేందుకు అధికార, విపక్ష నాయకులు చేసిన యత్నాలు విఫలమయ్యాయి. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నామినేషన్ల ఉపసంహరణ రోజున స్వయంగా మదర్ డెయిరీ కార్యాలయానికి చేరుకొని చర్చలు జరిపారు. మూడు స్థానాలకు కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీలు 21 చొప్పున పంచుకుని ఎన్నికను ఏకగ్రీవం చేయాలనుకున్నా... అభ్యర్థుల మధ్య అవగాహన కుదరలేదని తెలుస్తోంది. దీంతో ఎన్నికలు అనివార్యమైపోయి రెండు ప్యానెల్ గా కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీలు పోటీలో ఉన్నారు. క్యాంపు రాజకీయాలు కూడా ఉండే పరిస్థితులు కనిపిస్తున్నాయి.

## లిఫ్ట్ ఏర్పాటుకు స్థల పరిశీలన

*మోతె సెప్టెంబర్ 22 ప్రభాత వార్త..*



స్థానిక మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి పాలేరు రిజర్వాయర్ నుండి మోతె మండలానికి లిఫ్ట్ మంజూరు చేయగా సోమవారం ఇరిగేషన్ అధికారులు, మాజీ ఎమ్మెల్యే చందర్ రావు మండల కాంగ్రెస్ నాయకులు మండల పరిధిలోని బల్లు తండ వద్ద స్థలాన్ని పరిశీలించారు. మోతె ,మునగాల, నడిగూడెం మండలాలలో ఆయుకట్టుకు సాగునీరు అందించేందుకు పాలేరు రిజర్వాయర్ నుంచి లిఫ్ట్ ఏర్పాటుకు మంత్రి ఉత్తమ్ 244 కోట్లు మంజూరు చేశారని, పాలేరు రిజర్వాయర్ నుంచి నీరు పంపింగ్ చేసి బల్లు తండా వద్ద ఎస్ ఆర్ ఎస్ పి కాలువలో నీరు వదలడం జరుగుతుందని అధికారులు తెలిపారు. 45 వేల ఎకరాలకు సాగునీరు ఇవ్వడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. త్వరలో పనులు ప్రారంభించడం జరుగుతుందన్నారు. అధికారులు అక్కడికి వచ్చిన నాయకులకు మ్యాప్ ద్వారా ప్రాజెక్టును వివరించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు ఎస్ఈ శివధర్మ తేజ, ఈ ఈ యాదగిరి, డి ఈ లు రమేష్, సుస్మిత,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి , మాజీ జడ్పీటీసీ పందిళ్లపల్లి పుల్లారావు,సింగిల్ విండో మాజీ చైర్మన్ మైనంపాటి గురువారెడ్డి, కిసాన్ కాంగ్రెస్ కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి , గ్రామల నాయకులు, కార్యకర్తలు రైతులు, పాల్గొన్నారు

## భూసేకరణ పనులను సత్వరమే పూర్తి చేయాలి

**రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి**

*భువనగిరి సెప్టెంబర్ 22 ప్రభాతవార్త*

: జాతీయ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రక్రియను తక్షణం పూర్తి చేయాలని అన్ని జిల్లాల కలెక్టర్లకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ .రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. సోమవారం డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి అధికారులకు కీలక సూచనలు చేశారు .ముఖ్యమంత్రి మాట్లాడుతూ, దసరా పండుగకు ముందే భూ సేకరణకు సంబంధించిన అన్ని పనులు పూర్తికావాలని స్పష్టం చేశారు. కోర్టు వివాదాలున్న భూముల వివరాలను వెంటనే ప్రభుత్వానికి పంపాలని, టైటిల్ సమస్యలున్న భూముల విషయంలో పరిహారం మొత్తాన్ని డిపాజిట్ చేసి భూములను సేకరించేలా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు.జాతీయ రహదారుల



నిర్మాణం ,రాష్ట్ర అభివృద్ధి, రవాణా సౌకర్యాల మెరుగుదలకు దృష్టి సారించాలన్నారు .ఆలస్యం లేకుండా ప్రతి కేసును అత్యంత ప్రాధాన్యంగా పరిగణించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ హనుమంతరావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, జిల్లా అటవీ అధికారి పద్మజ, భువనగిరి ,చౌటుప్పల్ రెవెన్యూ డివిజనల్ అధికారులు కృష్ణా రెడ్డి, శేఖర్ రెడ్డి తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మాజీ డిఎస్పి నళిని ని కలిసిన జిల్లా కలెక్టర్

*భువనగిరి, సెప్టెంబర్ 22 ( ప్రభాతవార్త*

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ హనుమంతరావు, సోమవారం మాజీ డీఎస్పీ నళిని ని స్వయంగా కలిసి ప్రభుత్వ వైఖరిని వివరించారు. నళిని సర్వీసు సంబంధిత అంశాలు, విధుల సమయంలో ఎదురైన సమస్యలు, ఆమె వ్యక్తిగత సంక్షోభం గురించి సమగ్రంగా తెలుసుకున్న కలెక్టర్, ముఖ్యమంత్రి సందేశాన్ని ఆమెకు అందజేశారు.కలెక్టర్ మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం తమ అధికారుల కష్టాలు, సమస్యల పట్ల సున్నితంగా స్పందిస్తుందని,మీ సర్వీసు ఇష్యూలు నిబంధనలకు లోబడి త్వరలోనే పరిష్కరిస్తామ ని,ముఖ్యమంత్రి నుంచి మీకు పూర్తి భరోసా ఉందని నళిని కి భరోసా కల్పించారు. నళిని గత కొన్ని రోజులుగా ఉన్నతాధికారుల దృష్టికి కొన్ని సర్వీస్ సంబంధిత సమస్యలను



తీసుకెళ్లారు. ముఖ్యమంత్రి ఆ విషయాన్ని గమనించి, వెంటనే కలెక్టర్ హనుమంతరావును ఆమెను కలవమని ఆదేశించినట్లు తెలిసింది. ఈ చర్యతో స్థానిక అధికారుల్లోనూ ,ఉద్యోగుల్లోనూ ప్రభుత్వం పట్ల నమ్మకం మరింత బలపడినట్లయింది

## ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు

*మేళ్లచెరువు ప్రభాతవార్త*



స్థానిక శ్రీ దుర్గా దేవి ఆలయంలో వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ప్రియా నగర్ కాలనీలో సోమవారం రోజున అటుకుల బతుకమ్మ ఉత్సవాలు అత్యధికంగా జరిగాయి బతుకమ్మకు భక్తిశ్రద్ధలతో నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు

## విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**చౌటుప్పల్ సిఐ మన్మథ కుమార్**

*చౌటుప్పల్, సెప్టెంబర్ 22 ప్రభాతవాసైబర్*

నేరాల పట్ల విద్యార్థుల అప్రమత్తంగా ఉండాలని చౌటుప్పల్ ఇన్స్పెక్టర్ జి.మన్మథ కుమార్ పిలుపునిచ్చారు. చౌటుప్పల్ పురపాలక కేంద్రం గాంధీ పార్క్ పరిధిలోని ప్రతిభ ఒకేషనల్, శ్రీ మేధా జూనియర్ కళాశాలలో సోమవారం విద్యార్థులకు పలు విషయాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మన్మథ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు పెరుగుతున్న సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. సైబర్ మోసాలకు గురికాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో చుట్టూ సమాజాన్ని విద్యార్థులు జాగృతం చేయాలన్నారు. మొబైల్ ఫోన్ ద్వారానే 90 శాతం పైగా సైబర్ నేరాలు జరుగుతున్నాయన్నారు. వ్యక్తిగత సమాచారాన్ని లక్ష ్యంగా చేసుకొని నేరగాళ్లు సైబర్ మోసాలకు పాల్పడుతున్నారన్నారు. వాటి కట్టడికి అప్రమత్తత ఒకటే మార్గమన్నారు. మాదకద్రవ్యాల వినియోగం వైపు వెళ్తే జీవితాలు నాశనం అవుతాయని విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులు క్షణికావేశలకు దూరంగా ఉండాలని




సూచించారు. మాదకద్రవ్యాల వినియోగం పెరిగిన తర్వాత మహిళలు, చిన్నపిల్లలపై నేరాలు ఎక్కువ అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. మాదక ద్రవ్యాల వినియోగంతో ఆలోచన విధానాలలో మార్పు చేసుకుని దురగాథలు చోటు చేసుకుంటున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు అజయ్ భార్గవ్, నర్సి రెడ్డి, కళాశాల కరస్పాండెంట్ సిల్వేరు ధనలక్ష్మి ్మ, ప్రిన్సిపాల్ సిలివేరు శ్రీనివాస్, కళాశాల అధ్యాపకులు రాజేష్, లింగస్వామి, నవ్య, రజిత, పి జ్యోతి,భాగ్యలక్ష్మి ్మ, ఎల్ జ్యోతి, ప్రత్యూష, రాజు, బాలకృష్ణ, రాజశేఖర్ రెడ్డి, జంగారెడ్డి, రాణి, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నీశ్వరమ్మగుట్టమీద జినబ్రహ్మాజోగి శాసనం

*నల్లగొండ ప్రభాతవార్త సెప్టెంబరు 22*



:నల్లగొండ జిల్లా కేంద్రం సమీపంలోని తాళ్ళబాయిగూడెం, ఆర్జాలబాయి దగ్గరవున్న అన్నేశ్వరమ్మగుట్టమీద చెక్కివున్న 'జినపాదాల'కు మూడువైపుల చుట్టు తెలుగన్నడం లిపిలో, కన్నడ భాషలో 'జినబ్రహ్మాయోగి పాద చారుకీర్తి' అనే లఘు శాసనం చెక్కివుంది. గతంలో లభించిన ఇటువంటి శాసనాలలో కేవలం 'జినబ్రహ్మాజోగి' అని మాత్రమే వుంది. చరిత్రబృందం 'జినబ్రహ్మాయోగి పాద చారుకీర్తి' అని ఉన్న శాసనాన్ని తొలిసారి గుర్తించింది.జైనమతం ప్రకారం ప్రస్తుత అవసర్పిణి యుగంలో ధర్మనాథుడు జైనతీర్థంకరులలో 15వవాడు. అన్ని కర్మలనుంచి విముక్తుడైన సిద్ధుడు ధర్మనాథుడు. శిఖర్జీలో మోక్షం పొందాడు. హేమచంద్రుడు సంస్కృతంలో రాసిన జైనమత గ్రంథం 'త్రిషష్టి శలాక పురుష చరిత్ర'లో ధర్మనాథుడు పేర్కొనబడ్డాడు. జైనసన్యాసి జినసేనాచార్యుడు 'మహాపురాణం'లో ధర్మనాథ తీర్థంకరుని 'జినబ్రహ్మాజోగి' (జైనబ్రహ్మాయోగి)గా పేర్కొన్నాడు. జగిత్యాల జిల్లా వెల్గటూరు మండలం పాతగూడూరు బయట ఒక రాతిగుండుమీద అరుదుగా అగుపించే జైనతీర్థంకరుడు ధర్మనాథుని శిల్పం చెక్కివుంది. తలపై త్రిస్తరఛత్రం వుంది. అతనికి కుడిపక్కన తీర్థంకరుని లాంఛనం వజ్రం చెక్కివుంది. రాతి గుండుమీద పాదాలు వున్నాయి. పాదాల ముందు 12వ శతాబ్దపు తెలుగన్నడలిపిలో జినబ్రహ్మ అని చెక్కిన లేబుల్(నామ) శాసనముంది. హన్మకొండ జిల్లా కాజీపేటలోని మడికొండ, మెట్టుగుట్ట మీద జైనమతబసది ఆనవాళ్ళు కనిపిస్తున్నాయి. మెట్టుగుట్ట మీద 'జినబ్రహ్మాజోగి' లఘుశాసనం, ధర్మనాథుని ప్రతిమ, పాదాలు వెలుగు చూసాయి. అన్నీశ్వరమ్మగుట్ట శాసనం తెలంగాణాలో మూడవది.క్షేత్ర పరిశోధన: రాగి మురళి, సి. యాదగిరి, పరిశోధక సభ్యులు, కొత్త తెలంగాణచరిత్రబృందంచారిత్రక వివరణ: శ్రీరామోజు హరగోపాల్, కన్వీనర్, కొత్త తెలంగాణచరిత్రబృందం

## రామలింగేశ్వరునికి లక్ష పుష్పార్చన ఘనంగా అమావాస్య పూజలు

*నార్కట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 22*

తెలంగాణ శ్రీశైలం గా విరాజిల్లుతున్న ప్రసిద్ధ శైవక్షేత్రం చెరువుగట్టు శ్రీశ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి క్షేత్రంలో అత్యంత మహిమాన్వితమైనది అమావాస్య పూజ. ఆదివారం మహాలయ అమావాస్య కలిసి రావడంతో ఇది మరింత మహిమాన్వితంగా మారింది. ప్రతి అమావాస్యకి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం కొనసాగుతూ వస్తుంది. అమావాస్య రోజు జరిగే పూజా కార్యక్రమాలను వీక్షి ంచడానికి స్వామి వారి క్షేత్రంలో నిద్ర చేసి మొక్కులు తీర్చుకోవడానికి జిల్లా నలుమూలల నుండే గాక ఇతర రాష్ట్రాల నుండి కూడా వేలాదిగా భక్తులు తరలివచ్చి స్వామి అమ్మవార్ల పూజలను వీక్షి ంచి మొక్కులు తీర్చుకుంటుంటారు. ఆదివారం అమావాస్య అయినప్పటికీ అనేక ప్రాంతాలలో కుంభవృష్టిగా వర్షం పడుతున్న వర్షాన్ని లెక్క చేయక వేలాదిగా భక్తులు ఈ క్షేత్రానికి తరలివచ్చి పూజలలో పాల్గొని తమ మొక్కులను తీర్చుకున్నారు..సాయంకాలం స్వామివారి మహా మండపంలో ప్రధాన అర్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ మరియు అర్చక బృందం ఆధ్వర్యంలో వేదమంత్రోచ్చరణల మధ్య శాస్త్రోక్తంగా లక్ష పుష్పార్చన నిర్వహించారు.కార్యక్రమంలో ఆలయ అధికారులు, వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులు, గ్రామస్తులు తదితరులు